PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

ANDHRA PATRIKA — Regd. No H/HD 221—Licenced to Post without Prepayment— హైదరాబాదు - శోమవారం -- 19-7-82 — సంపుటం: 69 — సంచిక: 108 — పుటలు: 8 — వెల: 50 పైసలు — ★ HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

IS-4964 EMERALD
CHAMPION
చాంపియన్

మెడక్ అభివృద్ధి సమీక్షకు 20న శ్రీమతి గాంధీ పర్యటన



(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)
న్యూఢిల్లీ, జూలై 18:

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి తమ నియోజకవర్గమైన మెదక్ జిల్లాలో ఒక రోజు పర్యటించటానికి ఈ నెల 20వ తేదీ మంగళవారం నాడు వెడుతున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది. ఆమె తిరిగి అదే రోజు సాయంకాలం ఢిల్లీకి వస్తారు.

మెదక్ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గురించి తెలిసికోవడమేగాక, తమ నియోజకవర్గంలోని ప్రజలతో సన్నిహిత సంబంధము పెట్టుకోవడం కూడ ఈ పర్యటన ఉద్దేశంగా భావించబడుతోంది. మెదక్ జిల్లాలో సాగుతున్న కార్యక్రమాలను గూర్చి శ్రీమతి గాంధి తరచు తెలుసుకుంటున్నప్పటికీ అక్కడి కార్యక్రమాలు సాగుతున్న తీరును స్వయంగా పరిశీలించదలచినట్లు తెలుస్తోంది.

శ్రీమతి గాంధి, మంగళవారం ఉదయం ఢిల్లీనుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి 10 గంటలకు హైదరాబాదు చేరగలరని తెలుస్తోంది. విమానాశ్రయంలో కొద్దిసేపు గడిపి హెలికాప్టర్‌లో మెదక్ జిల్లా పర్యటన ప్రారంభిస్తారు. మొదట నర్సాపూర్ వెళ్ళి అక్కడినుంచి ఎల్లారెడ్డి, మెదక్, సంగారెడ్డి, కంది గ్రామాలు వెడతారు. ఆ జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సంగారెడ్డిలో ప్రధాని సమీక్ష జరుపుతారు. సంగారెడ్డిలోనే మధ్యాహ్నం భోజనం చేస్తారు. శ్రీమతి గాంధి సంగారెడ్డినుండి సాయంకాలం హైదరాబాదువచ్చి అక్కడినుండి ఢిల్లీకి బయలుదేరుతారు.

నిరాడంబరంగా ముఖ్యమంత్రి జన్మదినోత్సవం

హైదరాబాదు, జూలై 18:

ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రామ్ నేడు తమ 51వ జన్మదినోత్సవాన్ని నిరాడంబరంగా జరుపుకున్నారు. కొద్దిమంది మిత్రులు, పార్టీ కార్యకర్తలు, ముఖ్యమంత్రి అంతరంగిక సిబ్బంది శ్రీ వెంకట్రామ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

ఆయన ఉదయం నుంచి ఇంట్లో ఫైల్స్ చూసుకొంటూ గడిపి, వచ్చిన అభినందనలు చూచి, విద్యార్థి కార్యక్రమాలలో పాల్గొనడానికి ఉదయం 10—10 గంటలకు ఇంటి నుండి బయలు దేరి వెళ్ళారు.

ముఖ్యమంత్రి తన 51వ జన్మదినానికి ఒక రోజు ముందు శనివారం తాండూరులో హెలికాప్టర్ ఎక్కబోతూ గాయపడ్డారు. హెలికాప్టర్ కిడ్డీ తగిలి ఆయన కాలికి స్వల్పంగా గాయమైంది.

అధాచకశక్తులపై చర్య: చెన్నారెడ్డి హెచ్చరిక

అమృతసర్, జూలై 18:

పంజాబులో అరాచకశక్తులను కఠినంగా ప్రభుత్వం అణచివేస్తుందని గవర్నరు డా. ఎం. చెన్నారెడ్డి ఇక్కడ రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో హెచ్చరించారు.

ప్రత్యేకవాదులు, వేర్పాటు కోరేవారు, శాంతి విధ్వంసకులకు పంజాబులో తావులేదని ఆయన అన్నారు. అటువంటివారి సంఖ్య స్వల్పమైనా ప్రజలు పట్టుదలతో ఎదుర్కోవాలని ఆయన కోరారు.

హిందువులు వేరు, సిక్కులు వేరు అని తనకు అనిపించడంలేదని, అయినా కొద్దిమంది స్వలాభంకోసం అల్లర్లు రేపుతున్నారని రాష్ట్రంలో వర్గ వైషమ్యత కాపాడుతూ ప్రజాక్షేమం కోరకు అందరూ పాటుపడాలని విజ్ఞప్తిచేశారు.

ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి అదిలోసినిమావాళ్లే

హైదరాబాద్, జూలై 18:

సినిమా పరిశ్రమలోనివారు రాజకీయాల్లోకి దిగకపోవడం ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) అధ్యక్షుడు శ్రీ సి. దామోదర్ రెడ్డి చేశారు. ఎమ్మార్వో స్టూడియో శంకుస్థాపన సభలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలు అపాయకరమైనవి. వాటిలోకి దిగి చెడిపోకుండా, మంచి సినిమాలు తీసి, కొందరికైనా తిండి పెట్టండని శ్రీదాసు ఉద్బోధించాడు.

"మేమెలాగూ తెలియక రాజకీయాలలోకి దిగాం. ఇకనయినా రాలేకపోదా" అని ఆయన అన్నారు.

"మేం రాజకీయాలలోకి రాలేం. కాని రాజకీయాలలోవారు మంచికు మాలోచనే తీసి సినీపరిశ్రమకు బలం చేకూరుతుంది" అని జాతీయ చలన చిత్రాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ డి. ఎస్. రాజు అన్నారు.

సినిమాలు తీసిన శ్రీ వెంకటరాం ముఖ్యమంత్రి అయారు. సినిమాపరిశ్రమకు చెందిన శ్రీ కోన ప్రభాకరరావు ఆర్థికమంత్రి అయారు. రాష్ట్రాభివృద్ధికి ఇవ్వవలసిన సినీపరిశ్రమ చేయాలనే పని ఇదని నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.

నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, తన పక్కనున్న వైద్యశాఖ మంత్రి శ్రీ మదన్ మోహన్ పైన చెప్పగా, ఆయన "మా కాగ్రెస్‌లో ఉన్నారు" అని శ్రీ నాగేశ్వరరావు చమత్కరించారు.

"శ్రీ మదన్ మోహన్ ఇర్మాలపై ప్రీదిర్ అయాడు. ఇరితరి ఇర్మాలకు రాజకీయ వాయకుడియాడు సకాలికి సినిమా చేశాలు చేయవలసినవాడు" అని నర సినీప్రముఖుల మధ్య మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు అన్నారు.

"ఇది రాజకీయ సభకాదు. దీనికి నటుడు శ్రీ యన్.టి. రామారావును ఎందుకు ఆహ్వానించలేదో అర్థం కావడం లేదు" అని ప్రభాకరరావు అనగా, ఆహ్వానించామని నిర్వాహకులు చెప్పారు.

"ఆహ్వానించినా ఆయన ఎందుకు రాలేదో అర్థం కావడంలేదు" మంత్రి అన్నాడు. సినయాకి శ్రీ రామారావు లేరని ఎవరో చెప్పగా "సినయాకి ఆయన ఎందుకు లేరో అర్థంకావడం లేదు" అని అన్న మంత్రి మాటలలోని వ్యంగ్యాన్ని గ్రహించిన శ్రోతలు హర్షధ్వానాలు చేశారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీపతి మిశ్రా

లక్నో, జూలై 18

ఉత్తరప్రదేశ్ ఇందిరా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టి నాయకుడుగా ప్రస్తుత శాసనసభ సభాపతి శ్రీ శ్రీపతి మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. కొత్త ముఖ్యమంత్రిగా శ్రీ మిశ్రా సోమవారం నాడు పదవీబాధ్యతలను చేపట్టగలరు.

కొత్తనాయకుని ఎన్నికకు నిమిత్తం యిక్కడ జరిగిన లెజిస్లేచర్ పార్టి సమావేశంలో శ్రీ మిశ్రా పేరును ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ విశ్వనాథ్ ప్రతాప్‌సింగు ప్రతిపాదించారు. వందమంది పక్షులు ఒక్కముక్కడిగా ఆయనపేరును బలపరచారు. మరో నేత ఏదీ ప్రతిపాదించబడలేదు. శ్రీ మిశ్రా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

శ్రీ మిశ్రా సోమవారం ఉదయం 11 గంటకు రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం చేస్తారు. ఆయనతోపాటు మరికొద్దిమంది మంత్రులుకూడ ప్రమాణస్వీకారం చేయగలరు.

తమ ప్రభుత్వం అన్నిసమస్యలకూ మూలమైన దారిద్ర్యాన్ని తొలగించటానికి ప్రథమ ప్రాధాన్యత యివ్వగలదనీ, మిగిలిన సమస్యలకు సంబంధించి రాదు పరిస్థితిని పరిశీలించగలమనీ శ్రీ మిశ్రా అన్నారు.

ఇంతకుముందున్న ప్రభుత్వం అనుసరించిన విధానాలనే తమ ప్రభుత్వం అనుసరించగలదనీ, అవసరమైనపుడు మార్పులు చేయగలదనీ ఆయన అన్నారు. క్రిందటి మంత్రివర్గంలోని మంత్రుల శక్తిసామర్థ్యాలను మదింపు చేసి తమ మంత్రివర్గంలోకి తీసుకుంటామన్నారు. మంత్రివర్గ నిర్మాణానికి తగు వ్యవధి తీసుకుంటామన్నారు. ఏమైనా తమ పదవీకాలం త్వరలోనే పూర్తి కానున్నదన్నారు.

ప్రధాన్య అవసరాలనుబట్టి మంత్రుల సంఖ్య నిర్ణయం కాగలదని ఆయన ఒక ప్రశ్నకు జవాబిచ్చారు. ఉద్య ముఖ్యమంత్రి పదవిని గురించి పత్రికలలో మాత్రమే చూస్తున్నామన్నారు.

రాష్ట్రంలో ఎందిపోటు దొంగల కార్యకలాపాలను అదుపు చేయలేకపోయినందుకు బాధ్యత వహించి ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసిన శ్రీ వి. పి. సింగ్ ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ మిశ్రాకు అభినందించారు.

వార్షిక నాయకుడుగా ఎన్నికైన శ్రీ మిశ్రా సభాపతి పదవికి రాజీనామా చేశారు.

శ్రీ మిశ్రా 1924 జనవరి 20న శేషపూర్‌లో జన్మించారు. ఏం. ఎ. డిగ్రీ, లా డిగ్రీ పుచ్చుకొని సుల్తాన్‌పూర్‌లో కొంతకాలం ప్రాక్టీసు చేశారు.

1954లో జనరేషియర్ మేజస్ట్రేటుగా పదవిచేశారు. సుప్రసిద్ధ సోషలిస్టు నాయకుడు ఆచార్య నరేంద్రదేవ్‌తో పరిచయమయి రాజకీయాలలో ప్రవేశించారు. కొంతకాలం జిల్లాబోర్డు సభ్యులుగా వుండి 62లో అసెంబ్లీమెంబరయ్యారు. 67లో ఉపసభాపతి అయ్యారు. చరణ్ సింగ్, ఆ తరువాత టి. ఎన్. సింగ్ మంత్రివర్గాల్లో పదవిచేశారు. రాష్ట్ర ప్లానింగ్ కమీషన్ ఉపాధ్యక్షుడుగా కూడ పనిచేశారు. గత రెండేళ్ళుగా సభాపతిగా వున్నారు.

వంతపాడితేఇంకెక్కడిగౌరవం: ఎన్.టి.ఆర్.

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
గుంటూరు, జూలై 18:

"కేంద్రప్రభుత్వానికి రాష్ట్రప్రభుత్వం ఎప్పుడు వంతపాడటం మొదలు పెట్టిందో అప్పుడే మన గౌరవం నశించింది. ప్రజాస్వామ్యం బజారునపడింది. ఈనాడు మన రాష్ట్రం ఎంతో అధోగతి స్థితిలోవుంది. డాలరు 35 సంవత్సరాలుగా కాంగ్రెసుకు అనుబంధంగా వున్న రాష్ట్రప్రభుత్వం తంటూ వచ్చినా మనం సాధించినది ఏమి వున్నది? మన తెలుగువాళ్ళ కూక్కలను కాపాడుకోవాలి, కేంద్రం మనకు ఎంతో చిన్నచూపుచూస్తూవున్నది" అని తెలుగుదేశం పార్టి అధ్యక్షుడు శ్రీ ఎన్.టి. రామారావు నేడిక్కడ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగిన సభలో ఉద్ఘాటించారు.

స్వాతంత్ర్యం వచ్చి ఇంతకాలమైనా పరిఢవించిన క్రమశిక్షణ మనకు అలవడలేదు. ఇటువంటి పరిస్థితి ఎలా ఏర్పడిందో? అని ఆయన ప్రశ్నించారు.

బడుగు, బీద వర్గాలను అధోగతి నుండి ప్రభుత్వం ఉద్ధరించలేకపోయిందని, తిండి, బట్ట, వసతి సౌకర్యాలు కల్పించలేక పోయిందని, ప్రభుత్వం దారి తప్పిందని, రాజకీయాలు ఒక వ్యాపారంగా మారిపోయాయని శ్రీ రామారావు నిశితంగా విమర్శించారు.

జత ఎద్దులు, పొలాలను పోషించలేని పరిస్థితి ఈనాటి రైతుది. రైతుల ఉత్పత్తులకు తగిన ధర లేకుండా పోతున్నదని శ్రీ రామారావు అన్నారు.

పెట్టుబడిదారుల చేతులలో ప్రభుత్వం వదునున్నది, ప్రజలను పీడించుకు తినేవారు తయారైనారని ఆయన అన్నారు.

శ్రీ నీలం సంజీవరెడ్డిని రాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా నామినేటచేసిన శ్రీ వి. వి. గిరిని గెలవనిచినాడే ప్రజాస్వామ్యం దారితప్పిందని శ్రీ రామారావు అన్నారు.

తరువాత వచ్చిన నాయకులు కూడా ఆ దారినే నడుస్తూ వున్నారన్నారు.

విద్యా సంస్థలలో విద్యార్థులకు సీట్లు లభించక, డొనేషన్‌లు కట్టలేని పరిస్థితి ఎదుర్కొంటున్నారు. ఈ కళాశాలలు ఎవరి అప్పు సొమ్ము? అని ఆయన ఉద్వేగంతో ప్రశ్నించారు.

తెలుగు జాతికి ఈ దుర్గతి ఎందుకు పట్టిందో? అడగనంతవరకూ అమ్మైనా అన్నం పెట్టదు అని ఆయన అన్నారు.

తెలుగు రాష్ట్రంలో తెలుగు భాషకు ఆదరణ లేకుండా పోయిందని, మన ఆత్మ గౌరవాన్ని కించపరచే విధంగా పరిస్థితి వున్నదని శ్రీ రామారావు అన్నారు. ఇంతకుముందు దేశ సేవలో బంగారం రాయలసీమ ప్రజా సహాయనిధి నగలు, బంగారు, రజతవిరాళాలు వంటి కార్యక్రమాలు జరిపినట్లు మన పాత్రాన్నామని ఆయన ఏవరించారు.

రామారావువాగ్దానాలుబడ్జెట్ 1400కోట్లు

హైదరాబాద్, జూలై 18:

"తెలుగుదేశం" పార్టి నాయకులు వివిధ సందర్భాల్లో చేసిన వాగ్దానాలు నెరవేర్చాలంటే 1400 కోట్ల రూపాయలు అవసరమని రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు విలేకరులకు అందజేసిన ఒకపత్రంలో పేర్కొన్నారు. తెలుగుదేశం నాయకులు చేస్తున్న అనేక వాగ్దానాలు అస్పష్టమైన "లక్ష్యాలు", "ఆశయాలు" మాత్రమేనని అయితే కొన్ని వాగ్దానాలు నెరవేర్చడానికి ప్రభుత్వానికి అయే ఖర్చుమాత్రమే తాను లెక్కకట్టానని ఆయన చెప్పారు.

ప్రస్తుతం వున్న అప్పులలో సౌకర్యాలు పెంచగలమని వాగ్దానానికి అర్థంచెప్పడం కష్టమని, గ్రామాలన్నిటికి పైప్రజలకు పాయం కల్పించడం అంటే, ఇందుకోసం ఉద్దేశించిన పథకం అంచనాలే రు. 152 కోటు ఖర్చవుతుందని ఆయన లెక్కగట్టారు.

ఇక స్త్రీలకు ప్రత్యేక విశ్వవిద్యాలయం స్థాపిస్తామనే వాగ్దానం నెరవేర్చడానికి సుమారు కోట్లు ఖర్చవుతుంది. రాష్ట్రంలో అన్నిగ్రామాలకు విద్యుత్తు సరఫరా చేయడానికి రు. 120 కోట్లు ఖర్చవుతుంది. ఇదిగాక పట్టణాలకు విద్యుత్ సరఫరాకు రు. 262 కోట్లు, సబ్‌స్టేషన్ల నిర్మాణానికి రు. 50 కోట్లు కావాలి.

అన్ని గ్రామాలకు రవాణా సౌకర్యం కల్పించాలంటే ఆర్థోట్ రోడ్ల నిర్మాణానికి రు. 50 కోట్లు, రవాణా సర్వీసులకు రు. 35 కోట్లు అవసరం.

బలహీన వర్గాల వారికి అందరికీ ఇళ్ళ స్థలాలు ఇవ్వాలంటే 70 వేల ఎకరాల భూమి సేకరించవలసి వుంటుంది. ఎకరానికి సరాసరి చొప్పున నష్టపరిహారం చెల్లించినా, కేవలం భూమిసేకరణకే రు. 70 కోట్లు ఖర్చవుతుంది.

ఒక జాతీయ సమాచార సర్వే ప్రకారం 15 ఏళ్ళకు పైబడిన వయసు గలవారిలో 1977 — 78 సం॥ లో 24 లక్షల 86 వేల మంది నిరుద్యోగులున్నారు. ఒక్కొక్కరికి రు. 100 చొప్పున నిరుద్యోగ భృతి ఇచ్చినా ఏడాదికి రు. 29 కోట్లు కావాలి.

ఇక ఉచిత మధ్యాహ్న భోజనం గురించినా వాగ్దానం పదేళ్ళలో వున్న విద్యార్థులు రాష్ట్రంలో 54 లక్షల మంది ఉన్నారు. వీరిలో 25 లక్షలమంది పేద విద్యార్థులని భావించినా, ఒక్కొక్కరికు రోజుకు రూపాయి ఖర్చు చొప్పున 180 రోజులకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేస్తే ఏడాదికి రు. 45 కోట్లు ఖర్చవుతుంది.

రాష్ట్రంలో 2923 గ్రామాలు ఇప్పటికి నీటి సమస్య ఎదుర్కొంటున్నాయి. వీటికి నీటి సరఫరా ఏర్పరచాలంటే రు. 40 కోటు ఖర్చవుతుంది. ఇంతేగాక మరో ఎనిమిది వేల కొండ గ్రామాలకు నీరు సరఫరా చేయవలసి వున్నది. ఇందుకు రు. 120 కోటు కావాలి.

1981 సం॥ లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్ జనాభాకు ఏడాదికి 59,42 టన్నుల బియ్యం కావాలి. స్వంతభూములు వండించుకునేవారుతనే 18 లక్షల టన్నులు మినహాయిస్తే 41,42 లక్షల టన్నుల బియ్యం అమ్మవలసివుంటుంది. ప్రస్తుతం రేషన్‌షాపుల్లో కే. జి. రు 2.32 కి అమ్ముతున్నాయి. తెలుగుదేశం నాయకుడు రెండు రూపాయలకే కే. జి. బియ్యం అమ్మాలంటే ఏడాదికి రు 133 కోట్లమేరకు ప్రభుత్వం స్వయంగా భరించి భరతగ్గించి అమ్మవలసి వుంటుంది.

ఈ పేర్కొన్నపార్టీ వాగ్దానాల అమలుకే రు 1400 కోట్లు ఖర్చు అవుతుందని ఆర్థికమంత్రి వివరించారు.

"నేను 1948 లో 'ద్రోహి' చిత్రంలో నటించేప్పుడు శ్రీ ఎన్.టి. రామారావు చలనచిత్రరంగంలో అడుగుపెట్టాడు. అందరిలా పుండేవాడు నాలుక తిరగబడేది. ఇలా టిరావు ఎలాసరికొస్తాడని అనుకున్నాను కానీ ఆయన 10—15 సంవత్సరాలు కృషిచేసి పైకి వచ్చాడు

ఇప్పుడు ఆయన రాజకీయరంగంలో అడుగుపెట్టారు. సినీరంగంలో అవసరం వున్నప్పుడే నటన చేయాలి. రాజకీయరంగంలో అలారాదు. 24 గంటలూ నటన వుంటుంది. రాజకీయరంగంలో రాణించాలంటే ఆయన చాలా కృషి చేయాలి. ఆయనకు కొందరు తప్పుడు సలహా యిచ్చారు" అని మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు అన్నారు.

ముక్కుమూసుకొని ఉత్తరకోస్తాకు తుఫాన్ ప్రమాదం

భువనేశ్వర్, జూలై 18:

బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గామారి ఆదివారం సా. 5-30 గం.కు పూరీకి 200 కి.మీ. ఆగ్నేయంగా కేంద్రీకృతమై వుంది. ఇది మరింత తీవ్రమై వాయవ్య దిశగా పయనించి సోమవారం మధ్యాహ్నం గోపాల్‌పూర్ — వరదీప్‌ల మధ్య ఒరిస్సా తీరాన్ని దాటవచ్చని ఇక్కడి వాతావరణ కార్యాలయం ప్రకటించింది.

ఈ తుఫాను ప్రభావంవల్ల విశాఖపట్నంలో ఆదివారం అంతా ఎడతెరిపి లేకుండా వానలు కురిశాయి. కాకినాడలో అడపా తడపా వానలు పడ్డాయి. వచ్చే 48 గంటలలో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి జిల్లాలలో పెనుగాలులతోపాటు భారీ వర్షాలు కురియవచ్చని విశాఖపట్నంలోని వాతావరణ కార్యాలయం హెచ్చరించింది.

దక్షిణాన్ధ్రలోని గంజాం పూరీ, కిలక్, బాలసోర్ జిల్లాలలోకూడా భారీ వర్షాలు పడగలవనీ, పెనుగాలులు వీచగలవని

ముక్కుమూసుకొని ముంచికినాడల్లో మంత్రుల పర్యటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జూలై 18:

కేంద్ర పెట్రోలియం మంత్రి శ్రీ వి. శివశంకర్ తన నియోజకవర్గంలోని రాంపనగర్ జెమిసీకాల్వనీ, హరినగర్, శాస్త్రినగర్ న్యూఅప్పయ్యనగర్‌లనూ రాష్ట్ర పురపాలక మంత్రి శ్రీమతి సరోజినీ పుల్లారెడ్డితో కలిసి ఆదివారం ఉదయం పాదయాత్ర జరిపారు.

పాదయాత్రలో మంత్రి శ్రీ వి. రాంచేవ్. స్థానిక కాంగ్రెస్ నాయకుడు శ్రీ నాయని నర్సింహారెడ్డి, మాజీ అధ్యక్షుడు శ్రీ పి. బాలయ్యకూడా పాల్గొన్నారు.

"వానపడితే బస్తీఅంతా బురదగుంటలవుతుంది. పందంది ఇళ్లకు ఒక సల్లా కూడా లేదు" అని జెమిసీకాల్వనీ ప్రజలు ఫిర్యాదు చేశారు. డ్రైనేజి పగిలి మురుగంతా రోడ్డుమీదికి పారుతూ, దుర్గంధం కొడుతుంటగా, మంత్రులు ముక్కుకు అడ్డంగా గుడ్డ పెట్టుకొని, ఈ పరిస్థితి పరిశీలించారు. ఆదికారులను మంత్రులు ఆదేశించారు.

మురికి కాలువలు బాగుచేయిస్తామని, గుడిసెవాసులకు పట్టాలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.

(6-వ- పేజీ చూడుడు)

కలైడోస్కోప్

మీ రప్పుడూ శంకుస్థాపనలే గానీ దేనికైనా ప్రారంభోత్సవం చేసారా?

భారతీయ చిత్రనిర్మాణ కేంద్రంగా హైదరాబాద్ అభివృద్ధి: భవనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాదు జూలై 18:

తెలుగు చిత్రపరిశ్రమను హైదరాబాద్‌కు తరలి వస్తుందనే సూచనలు, ఆశల మధ్య ఇక్కడి జూబిలీహిల్స్‌పై 50 ఎకరాల స్థలంలో చిత్రపరిశ్రమ మరోమారు సదుపాయాలకు, నటుడు శ్రీ కృష్ణ నిర్మించే పద్మాలయా స్టూడియోస్‌కు ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకటరాం ఆదివారం ఉదయం శంకుస్థాపన చేశారు.

సినిమాల చిత్రీకరణకు అవసరమైన అన్ని ప్రాథమిక సౌకర్యాల సముదాయం నిర్మిస్తే, నిర్మాతలు, నటులు సంతోషించి తరలివచ్చేటట్లు చేయగలరని, పలువురు సాంకేతిక నిపుణులు, కార్మికులకు ఇక్కడే ఉపాధి అవకాశాలు లభించగలవని ముఖ్యమంత్రి శంకుస్థాపన వేళలో అన్నారు.

నిర్మాతలు, నటులకు బస కల్పించడానికి భారత పర్యాటకాభివృద్ధి సంస్థ జూబిలీహిల్స్‌లో ఒకటి అధునాతన హోటల్ నిర్మించేటట్లు చూస్తామని ఆయన చెప్పారు. కన్నడ చిత్రరంగం అనతికాలంలోనే మద్రాసు నుంచి కర్నాటకకు తరలివెళ్ళి చాలా కాలమైనా, తెలుగు సినిమా హైదరాబాద్‌కు రాకపోవడం ప్రజల కోరిక ఇంకా కోరికగానే మిగిలిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు.

నటుడు శ్రీ కృష్ణ నిర్మించే పద్మాలయా స్టూడియో పనే సంక్రాంతికి ప్రారంభం జరుగుతుందని ఆశాభావం ప్రకటించాడు. హైదరాబాద్‌లో చిత్ర నిర్మాణానికి సౌకర్యాలు సమకూర్చితే దాదాపు మంచి హిందీ చిత్ర పరిశ్రమ కూడా కొంతఇక్కడికిమారగలదనిఅన్నాడు. నిర్మాతల నష్టాలదృష్ట్యా, తక్కువ ఖర్చుతో ప్రయోగ చిత్రాలు నిర్మించాలని ఆయన నిర్మాతలను కోరాడు.

జూబిలీ హిల్స్‌లో 50 ఎకరాల విస్తీర్ణంలో రాష్ట్ర చలన చిత్రాభివృద్ధి సంస్థ కొన్ని స్టూడియోలను, లాబొరేటరీలను, ఎడిటింగ్ పరికరాలను, సౌకర్యాలను ఏర్పాటు చేయనున్నది. సారథీ స్టూడియోలో కెమిసీ కలర్ లాబ్ ప్రసాద్ కలర్ లాబ్ పూర్తయితే, ఏడాదిలోగా ప్రాంతీయ సెన్సార్ కార్యాలయం హైదరాబాద్‌లో ఏర్పాటయేట్లు చూడవచ్చు. ఆశిస్తున్నాడు.

ఇప్పుడు ఆయన రాజకీయరంగంలో అడుగుపెట్టారు. సినీరంగంలో ఆవసరం వున్నప్పుడే నటన చేయాలి. రాజకీయరంగంలో అలారాదు. 24 గంటలూ నటన వుంటుంది. రాజకీయరంగంలో రాణించాలంటే ఆయన చాలా కృషి చేయాలి. ఆయనకు కొందరు తప్పుడు సలహా యిచ్చారు" అని మంత్రి శ్రీ కోన ప్రభాకరరావు అన్నారు.

నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు అన్నారు. పొట్టకోసంగానే కాక సాంస్కృతికంగా కూడా బొంబాయికి దగ్గరగా వున్నందువల్ల హైదరాబాద్‌లో హిందీ చిత్రపరిశ్రమ వికసించ గలదని చెప్పారు.

మద్రాసులో కాంతిశీలంగా ప్రభుత్వ తెలుగుచిత్ర పరిశ్రమవారిని స్వగృహానికి ఏతిపించి, తెలుగు వారందరినీ ఏకం చేయడానికి ప్రయత్నిస్తున్నామని ఆర్థికమంత్రి శ్రీ కోన ప్రభాకరరావు చెప్పారు.

హైదరాబాద్‌కు బొంబాయి హిందీ చిత్ర పరిశ్రమ ముఖ్యులు తరలిరావడానికి సిద్ధంగా వున్నారని నటి శ్రీమతి జమున. ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ మదన్ మోహన్ అన్నారు. హైదరాబాద్‌లో 1984 ప్రపంచ చలన చిత్రోత్సవాలు ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వాన్ని అనుమతి కోరామని జాతీయ చలనచిత్రాభివృద్ధి కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ డి. వి. యస్. రాజు అన్నారు. దేశంలో ఏటా 750 చిత్రాలు తీస్తుండగా, వాటిలో వగటున 150 తెలుగులో వస్తున్నాయని దేశంలో 11 వేల థియేటరుండగా, 2000 మన రాష్ట్రంలోనే వున్నాయని చెప్పారు.

సభకు రాష్ట్ర చలన చిత్రాభివృద్ధి సంస్థ అధ్యక్షుడు శ్రీ జి. సమరసింహారెడ్డి అధ్యక్షత వహిస్తూ, చిత్రపరిశ్రమ సముదాయంలో మొత్తం 22 యూనిట్లు వస్తాయని, మొదట 19 నిర్మిస్తామని, సాంకేతిక నిపుణులకు ఇళ్ళు కూడా కడతామనిచెప్పారు. నిర్మాత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు స్వాగతం చెప్పారు. రాష్ట్ర సమాచారశాఖ సలహాదారు డాక్టర్ ఎ. ఆర్. బాబీ కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్లోరా
అత్యుత్తమమైన వంటపరికరముల చిహ్నం
ఫ్లోరాయ్ ఉపతి ప్రెస్
ఫ్లోరాయ్ పెరీ వ్యాటి స్ట్రాబెరీల లేమన్ స్క్వీజర్
ఫ్లోరాయ్ అబోరేటింగ్ పిన్
ఫ్లోరాయ్ డిలక్స్ కటాయి
ఫ్లోరాయ్ సుపర్ఫైన్ కాఫీప్రెస్
ఫ్లోరాయ్ గుర్తైన రలింగ్ స్టేటు
ఫ్లోరాయ్ సూపర్ పెంటు
పెద్ద షాపులన్నింటిలో లభించును
ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు
మహావీర్ ఎంటర్‌ప్రైజెస్
జిలకరోడ్, హైదరాబాద్ - 1. PH: 22 1198, 34819

★ అనుభవానికి రాని అదృష్టం

ఆట్టావా, జూలై 18:

అతడొక నిరుద్యోగి. పేరుమెర్సన్. టొరంటోలో నివాసం. చెత్తకుండీలో పారేసిన లాటరీ టిక్కట్లు వెతికి తీసుకోవడం అతని అలవాటు.

మూడు నెలల క్రితం అతడలానే ఒక చెత్తకుండీని వెదకగా 5 వేల డాలర్ల (రు. 35000) గెలిచిన లాటరీ టిక్కట్టు దొరికిందతనికి. దానినితడు పోలీసులకు అప్పగించాడు, తన నిజాయితీ తనకు లభిస్తుందా లేదా అని అప్పటినుంచీ ఎదురు చూస్తున్నాడు.

ఆ బహుమతి మొత్తాన్ని 90 రోజులలో తీసుకోవాల్సి ఉంటుంది. ఆ 90 రోజులలో ఎవరూ ఆ డబ్బుకోసం రాలేదు. పోనీ మెర్సన్‌కూ అది ఇంకా దక్కలేదు. 1975 నుంచి మెర్సన్ నిరుద్యోగభృతిపై జీవిస్తున్నాడు. తానే టొరాంటో లాటరీ ఆఫీసుకు వెళ్లాడు ఆ టిక్కట్టు సొమ్ము పికచ్చే విషయమై 21వ తేదీన టొరంటో డైరెక్టరబోర్డు ఒక నిర్ణయం తీసుకున్నదనీ, అప్పుడుగాని ఆ సొమ్ము చెల్లించలేమని అక్కడివారు అన్నారు. టిక్కట్టు దొరికినవాడే వదిలిపెట్టకుండా టొరాంటోవెళ్లి బహుమతి విషయం తెలుసుకునే వాడే కాని వాడు అలాచేయక దానిని పోలీసులకు అప్పగించాడు. 21వ తేదీదాకా తప్పదని తిరిగి వచ్చేసరికి తన యజమాని ఇల్లు తాళంమార్చి సామాన్యంతా బయటపారేశాడు.

★ అమెరికాయువకుల తిరుగుబాటు

18 ఏండ్ల వయస్సు వచ్చిన ప్రతి పౌరుడు మిలటరీ సర్వీసులో చేరడంకు అమోదాన్ని తెలుపుతూ పేరు నమోదు చేసుకోవాలన్న నిర్బంధ శాసనాన్ని అమెరికాలో 8 లక్షల మంది యువకులు ఎదిరిస్తున్నారు. వెంబడే సాన్స్వే అనే న్యూయార్క విద్యార్థిని జూన్ 30 న కోర్టు విడుదలచేసింది. కొద్ది మాసాలలో మరో 160 మంది యువకులను అమెరికా కోర్టులు శిక్షించనున్నాయి. మిలటరీలో చేరేందుకు అమోదాన్ని తెలుపుతూ పేరు నమోదు చేసుకోవాలన్న నిర్బంధ శాసనాన్ని అమెరికాలో 8 లక్షల మంది యువకులు ఎదిరిస్తున్నారు. వెంబడే సాన్స్వే అనే న్యూయార్క విద్యార్థిని జూన్ 30 న కోర్టు విడుదలచేసింది. కొద్ది మాసాలలో మరో 160 మంది యువకులను అమెరికా కోర్టులు శిక్షించనున్నాయి. మిలటరీలో చేరేందుకు అమ

భారత్‌లో కీలక ప్రాంతాలకు పాకిస్తాన్ విమానాల దాడి ముప్పు

న్యూఢిల్లీ, జూలై 18:

సుదూర ప్రాంతాలకు వెళ్ళగల ఎఫ్-16 వంటి యుద్ధ విమానాలను పాకిస్తాన్ సేకరించడంవల్ల ఇప్పటికంటే లో పాకిస్తాన్ విమాన దాడులకు గురి అయ్యే ప్రాంతాల క్రిందికి రాగలవు. రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కె. వి. సింగ్‌దేవ్ ఈ విషయాన్ని లోక్‌సభలో వెల్లడించాడు.

ప్రభుత్వానికి ఈ విషయం తెలుసునని, పరిస్థితిని ఎదుర్కొనటానికి తగు చర్యలు తీసుకుంటున్నదని ఆయన అన్నారు.

మన సరిహద్దుల వద్ద పాక్ దళాలు అసాధారణ సంఖ్యలో కేంద్రీకరించ బడుతున్నట్లు వార్తలు లేవి అంటలేదని ఆయన అన్నారు. అయితే పాక్ దళాలు ప్రతి ఏడూ మే, జూన్ మాసాలలో మన సరిహద్దుల చేరువన విన్యాసాలు జరుపుకోవటం పరిపాటి అయిపోయిందని ఆయన అన్నారు.

దేశ భద్రతకు సంబంధించి గల అన్ని పరిణామాలనూ ప్రభుత్వం ఎప్పటి కప్పుడు గమనిస్తూ రక్షణ సన్నద్ధతకు తగుచర్యలు తీసుకుంటూనే వుంటుంది ఆయన అన్నారు.

★ ★ ★

ఆర్థిక క్రమశిక్షణ ఉల్లంఘించిన రాష్ట్రాలకు గ్రాంటుల రూపంలో ఐదు మతులు ముడుతున్నాయన్న విమర్శను ఆర్థిక మంత్రి శ్రీ ప్రణబ్ ముఖర్జీ తిరస్కరించారు.

కొన్ని రాష్ట్రాల ఓవర్ డ్రాఫ్ట్‌లు దీర్ఘకాలిక ఋణాలుగా మార్చటం జరుగుతున్నవని, ఇలాంటి ఏర్పాటు చేయవలసిందిగా అస్సాం, గుజరాత్, పశ్చిమబెంగాల్, కేరళ మున్నగు రాష్ట్రాలు కేంద్రాన్ని అభ్యర్థించాయని ఆయన లోక్‌సభకు తెలియజేశారు.

★ ★ ★

దేశంలోకి దొంగతనంగా బంగారం రవాణా చేయటం యిటీవల ఎక్కువైందని శ్రీ ముఖర్జీ వెల్లడించాడు. 1981 లో 151 కే. జి. ల బంగారం పట్టుబడగా 82 మొదటి అయిదునెలలలో 558 కె జి. ల బంగారం పట్టుబడిందని ఆయన అన్నారు.

అంతర్జాతీయ మార్కెట్‌లో 10 గ్రాముల బంగారం ధర దాదాపు రు. 960 కాగా మన దేశంలో ధర రు. 1600 అవి, బంగారం స్మగ్లింగ్ అధికం కావటానికి యిదే కారణమని ఆయన అన్నారు.

కుమారి అలేఖ్య నరసింగరావు

అలేఖ్య నర్సింగరావు నూరవ నృత్య ప్రదర్శన

ఇండియన్ నేషనల్ థియేటర్స్ ఆధ్వర్యాన రవీంద్ర భారతిలో జూలై 15 న కుమారి అలేఖ్య నరసింగరావు తన 100 వ నృత్య ప్రదర్శన చేశాడు.

"మహాగణపతే" అనే ప్రార్థన కృతికి నృత్యం సమకూర్చారు.

"కనకన రుచిరా" అనే వరాళి రాగ త్యాగయ్య పంచరత్న కృతిని అతి వివరంగా, జతులకు పరిపాకాన్ని నృత్యములో ప్రదర్శించారు. "మహేశ్వరి మహంకాళి" (మిశ్ర) శివరంజని రాగం కృతిలో, దేవి వివిధ రూపాలను అభినయించి, దానవులను సంహరించిన తీరును అభినయించారు.

"యారు ఆడినార్, యారు ఆడువార్" అనే తమిళ పదములో శ్రీ పదరాజ స్వామి తాండవ మహిమ వివరాలకు స్పష్టముగా అభినయించి. ఆ నృత్య మహిమను మన ముందు నిలిపారు. అన్నమయ్య "లాలి లాలి" (మధ్యమావతి రాగం): బృందావని రాగ తిల్లానా (బాల మురళి) లో ముగించారు.

గురువు పట్టనాగం చెయగా, శారదా కృష్ణాడి, గాత్ర సహకారం, వేణువుపై శ్రీ దేవర, మృదంగంపై శ్రీ ఎస్. వి. రమణ, వయలిన్‌పై శ్రీ కమల సుబ్బారావు, సహకరించి ప్రదర్శనను మెరుగులు దిద్దారు.

నర్తకి తమ గురువు శ్రీమతి ఉమా రామారావును, పెట్టుచీరతోను, నాట్య కళాకారులను దుశ్శాల్వతో సత్కరించారు.

సాంస్కృతిక శాఖ మంత్రి శ్రీ ఐ. రామకృష్ణంరాజు, నృత్య అకాడమీ కార్యదర్శి శ్రీ పి. పార్థసారథి, సంగీత అకాడమీ ఉపాధ్యక్షుడు శ్రీ కే. వి. సుబ్బారావు తదితరులు నర్తకి ఆశీస్సులను అంద చేశారు.

ఈ సమావేశంలో నర్తకి అలేఖ్య ప్రసంగిస్తూ "ఈరోజు నా జీవితంలో మరపురాని రోజు ఆనటం నేను నూరు నృత్య ప్రదర్శన లిస్తానని అనుకోలేదు. నా మొదటి నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసిన వారు ఇండియన్ నేషనల్ థియేటర్‌వారు ఇప్పుడు నూరవ నృత్య ప్రదర్శన ఏర్పాటు చేసింది వీళ్ళథియేటరి వారె, వారికి నా కృతజ్ఞతలు. భవిష్యత్తులో నేను మంచి నృత్యకారిణిగా రూపొందాలనుకుంటున్నాను" అని అన్నారు.

వాట్యాచారిణి శ్రీమతి ఉమారామారావు ప్రసంగిస్తూ "అలేఖ్య అంతర్జాతీయ స్థాయిలో మంచి నర్తకి అని పేరు సంపాదించినప్పుడే నాకు ఆనందం కలుగుతుంది. ఆమెను ఆ స్థాయికి తీసుకువెళ్ళాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తున్నాను అని అన్నారు.

అలేఖ్య నృత్య ప్రదర్శనం కనులకు విందుగా సాగింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ వి. శ్రీరామ శర్మ క్రమబద్ధీకరించారు.

-వా.సు.

హాస్టళ్ళ తనిఖీకి బృందాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 18: సాంఘిక సంక్షేమ హాస్టళ్లను తణిఖీ చేసేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేస్తున్నామని, డిప్యూటీ డైరెక్టరు నాయకత్వాన ఉండే ఈ కమిటీలు ప్రతి జిల్లాలోను ఏర్పడగలవని సాంఘిక సంక్షేమశాఖామంత్రి శ్రీ కోనేరు రంగారావు వెల్లడించారు.

ఉయ్యూరులో విలేకరులతో మాట్లాడుతూ నెలకు కనీసం ఆయా జిల్లాలో 10 హాస్టళ్లనైన ఈ బృందాలు తణిఖీచేస్తాయని ఆయన చెప్పారు.

ఇళ్ళస్థలాల పంపిణీకి డబ్బుకొరతఅంటూ లేదని, 80—81 లో రు. 6కోట్లు, 81—82 లో రు. 7 కోట్లుఖర్చుపెట్టబడిందని ఆయన తెలిపారు.

ఇంతవరకు 16 లక్షల మందికి ఇళ్ళస్థలాలు ఇవ్వగా 1978 నాటికి 3 లక్షల మంది మాత్రమే ఇండ్లు చేసుకొనగలిగారని, ఈ నాలుగేళ్లలో మరో ఐదులక్షల మందికి గృహవసతి ఏర్పడిందని మంత్రి చెప్పారు.

సెకరణ విధానంలో ఆలస్యాలు, కోర్టులకు పోవడం వల్ల ఇళ్ళ స్థలాల పంపిణీ జాప్యం అవుతున్నదని ఆయన అన్నారు.

ఇళ్ళ స్థలాలు మెరక చేసుకునేందుకు పంచాయతీ రు. 100 లు, నమితి రు. 100 లు, ప్రభుత్వం రు. 300లు అంద చేస్తాయని, ఆర్థికంగా పంచాయితీలుభరించ లేని సందర్భాల్లో వాటి మొత్తాన్నికూడా ప్రభుత్వమేభరిస్తుందనిఆయన వివరించారు.

పరిషత్ చెయిర్మన్లు శ్రీ విస్సమనేని మాట్లాడుతూ, గ్రామాల్లో మహిళలకు మరుగుదొడ్ల సమస్య పరిష్కారానికి ఒక పథకం రూపొందింపబడుతున్నదనిచెప్పారు.

బలహీన వర్గాల అభివృద్ధి క్రింద ప్రతి సమితికి రు 50 వేలు లోగడ మంజూరు కాగా ఇప్పుడు అదనంగా మరో రు 25 వేలు కేటాయింపబడిందని ఆయన తెలియ జేశారు.

సర్పంచ్‌ల గోడు

సిమెంటు, ఇనుము కంట్రోలు ధరకు లభించడంలేదని, దానితో కాంట్రాక్టర్లు రేట్లుకుదరక అనేక పథకాలు నిలిచిపోతున్నాయి. ఉయ్యూరు సమితిలోని సర్పంచులు మొరపెట్టుకొన్నారు.

"గ్రామ వికాస గోష్ఠి" కార్యక్రమం క్రింద గురువారంనాడు పామర్రులోను, శుక్రవారంనాడు ఉయ్యూరులోను సమితి స్థాయిలో సమావేశాలు జరిగాయి.

ఇండ్ల స్థలాలు, రహదార్లు, డ్రయిన్లేజి పనులు, హరిజనవాడలో విద్యుద్దీకరణ మున్నగు అనేక సమస్యలను సర్పంచులు ప్రధానంగా మంత్రి, తదితర జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి శ్రీ కె. రంగారావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ దిరిసం ప్రభాకర రావు స్వాగతం పలికారు.

శాసనసభ్యుడు శ్రీ శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ, ఉయ్యూరు బైపాస్‌మార్గం నిర్మాణానికి నగం డబ్బు కె. సి. పి. సంస్థ భరించడానికి సిద్ధంగా ఉన్నదని, దానిని వెంటనే చేపట్టాలని కోరారు.

మామిళ్ళపల్లి వద్ద కల్వర్టు నిర్మాణానికి ఎప్పుడో గ్రామస్థులు ఏడువుష్టపేం రూపాయలు విరాళం ఇచ్చారని, ఆ డబ్బు ఏమైందో తెలియదని, పథకం మాత్రం అమలు జరగలేదని రైతు నాయకుడు శ్రీ పి. శివరామకృష్ణారావు పేర్కొన్నారు.

పార్లమెంటు సభ్యులకు అవసర వస్తువులు: స్వామినాథన్

న్యూఢిల్లీ, జూలై 18: దేశంలో అర్హతవంతమైన పార్లమెంటు సభ్యులకు మొదటి చర్యగా అవసరవస్తువుల గుర్తించ వలసిన అవసరాన్ని గమనించి శాఖ మాజీ కార్యదర్శి శ్రీ పి. ఎస్. స్వామినాథన్ చెప్పారు.

పార్లమెంటు సభ్యుల అభివృద్ధి క్రింద ప్రతి సమితికి రు 50 వేలు లోగడ మంజూరు కాగా ఇప్పుడు అదనంగా మరో రు 25 వేలు కేటాయింపబడిందని ఆయన తెలియ జేశారు.

సర్పంచ్‌ల గోడు

సిమెంటు, ఇనుము కంట్రోలు ధరకు లభించడంలేదని, దానితో కాంట్రాక్టర్లు రేట్లుకుదరక అనేక పథకాలు నిలిచిపోతున్నాయి. ఉయ్యూరు సమితిలోని సర్పంచులు మొరపెట్టుకొన్నారు.

"గ్రామ వికాస గోష్ఠి" కార్యక్రమం క్రింద గురువారంనాడు పామర్రులోను, శుక్రవారంనాడు ఉయ్యూరులోను సమితి స్థాయిలో సమావేశాలు జరిగాయి.

ఇండ్ల స్థలాలు, రహదార్లు, డ్రయిన్లేజి పనులు, హరిజనవాడలో విద్యుద్దీకరణ మున్నగు అనేక సమస్యలను సర్పంచులు ప్రధానంగా మంత్రి, తదితర జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. మంత్రి శ్రీ కె. రంగారావు అధ్యక్షత వహించారు. సమితి అధ్యక్షుడు శ్రీ దిరిసం ప్రభాకర రావు స్వాగతం పలికారు.

శాసనసభ్యుడు శ్రీ శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ, ఉయ్యూరు బైపాస్‌మార్గం నిర్మాణానికి నగం డబ్బు కె. సి. పి. సంస్థ భరించడానికి సిద్ధంగా ఉన్నదని, దానిని వెంటనే చేపట్టాలని కోరారు.

మామిళ్ళపల్లి వద్ద కల్వర్టు నిర్మాణానికి ఎప్పుడో గ్రామస్థులు ఏడువుష్టపేం రూపాయలు విరాళం ఇచ్చారని, ఆ డబ్బు ఏమైందో తెలియదని, పథకం మాత్రం అమలు జరగలేదని రైతు నాయకుడు శ్రీ పి. శివరామకృష్ణారావు పేర్కొన్నారు.

దేశంలో ఒకే పర్సనల్ లా అవసరం

న్యూఢిల్లీ, జూలై 18: దేశంలో ప్రజలందరికీ ఒకే విధమయిన వివాహ శాసనం (పర్సనల్ లా) రూపొందించాలని నిన్న లోక్‌సభలో జనతా సభ్యుడు శ్రీ బాపు సాహెబ్ పరులేకర్ గట్టిగా కోరారు.

కులాంతర, మతాంతర వివాహాలు జరగాలని కోరుతూ ఒక ప్రైవేటుసభ్యులు ప్రతిపాదించినతీర్మానంపై చర్చలో పాల్గొంటూ దేశ సమైక్యం, సమగ్రత సాధించాలంటే ఆ విధమయిన శాసనం అవసరమని శ్రీ పరులేకర్ చెప్పారు.

హిందువుల వివాహ శాసనం తీవ్రంగా మార్చబడిందని, అది సరిగానే జరిగిందని, అయితే యితర వర్గాల వివాహ శాసనంయథాతథంగా ఉంచివేయబడిందని ఆయన అన్నారు.

కాంగ్రెసు (ఐ) సభ్యురాలు శ్రీమతి చెన్నుపాటి విద్య ఈ తీర్మానాన్ని లోక్‌సభ గత సమావేశంలో ప్రతిపాదించారు. రాజ్యాంగంలో పొందుపరచబడిన ప్రాథమిక విధులకు ప్రాధాన్యమిస్తూ మతాతీత ఉద్దేశాలను ప్రచారం చేయడానికి తగిన పాటుపడుతూ కాలము తరుగూరు చేయాలని కూడా ఆ తీర్మానంలో సూచించబడింది.

హిందువులు, ముస్లింలు, క్రైస్తవుల వివాహ శాసనాల్లో ఉన్న వెక్కుసంగతులను ఆయన ఉదహరించారు. ఒక విధమయిన శాసనం తీసుకు రావడానికి ప్రభుత్వం తక్షణం చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

క్రైస్తవులకు సంబంధించిన శాసనం ప్రకారం భర్తతన భార్య వ్యభిచరించిందనే కారణంపై విడాకులు పొందవచ్చునని, భార్యకా హక్కు లేదని, అలాగే హిందువుల శాసనం ప్రకారం ఒక భర్త తాను విడాకులిచ్చిన తన భార్య కూడా మరొకర్ని చేసుకుని విడాకులిస్తేతప్ప ఆ భార్యను మళ్లీ వివాహం చేసుకోవడానికి వీలులేదని ఆయన వివరించారు.

శ్రీమతి కృష్ణసాహి (కాంగ్రెసు —ఐ) మాట్లాడుతూ, కేవలం శాసనం చేసినంత మాత్రాన కులాంతర, మతాంతర వివాహాలు పెరగవని, సాంఘికమయిన జాగృతి కలగాలని అన్నారు.

శ్రీ జి. ఎం. బనత్‌వాలా (ముస్లింలీగ్) మాట్లాడుతూ, దేశాన్ని శక్తిమంతం చేయడానికి ప్రజలలో అన్ని వర్గాలకు తగు న్యాయం చేకూర్చాలని కోరారు.

ముస్లింల ఆర్థిక పరిస్థితి నిలకడగా దిగనాసిల్లి పోతున్నదని, ప్రభుత్వోద్యోగాలలో వారి శాతం స్వల్పాతి స్వల్పమని ఆయన అన్నారు.

జంటి నగరాలలో సినిమాలు

తెలుగు:

ఇది పెళ్ళంటారా — దీపక్. శామ్. రాజేశ్వర్. సత్యం 70, కోటార్క్ 70. శ్రీదేవి.
సర్కస్ ప్రపంచం — మీరా. శ్రీనివాస 35.
డార్లింగ్ మాలతి - సంగం.పారదైజ్. విజయలక్ష్మి.
వేటగాడు - అల్కా
లవకుశ — పైలాన్.
బట్టావికి కళ్ళులేవు — చిత్రాజ 70, శ్రీరమణ.
జగన్మోహిని — శోభన
ప్రేమాభిషేకం - క్యామ్ యశోధరా
మురానాడొంగ — శేష్‌మహల్
టిక్ టిక్ టిక్ — స్వామీ టాకీస్
బొబ్బిలిపులి - సుదర్శన 35, అలంకార్.
గోపాలకృష్ణుడు - సంధ్య 70, అంజలి టాకీస్.
ప్రతిజ్ఞ — ప్రభాత్ 70.
మహాప్రస్థానం — వెంకటేశ. నర్తకి.
నిప్పురుగప్పిన నిప్పు - మదర్యస్ 70.
కోయకున్న మొగుడు — జనంత్.
జస్టిస్ చౌదరి - తాటకరామ.
బాలుగు స్తంభాలాట — దేవి 70.
ఇంట్లో రామయ్య-వీధిలో కృష్ణయ్య - శాంతి
ఇంటిలేఖ — సంధ్య35,
విప్లవ శంఖం - నోబుల్, అప్సర
అంతఃకాదిదిఆరంభం- శ్రీలక్ష్మీటాకీస్
ప్రేమమూర్తులు — రాధిక,
మహాపురుషుడు - జగతి
బెబ్బులి - బాలాజీ

హిందీ:

సంగ్రామ్ - మినర్వా
మేరా రక్షక్ — అశోక్
ఎవ్వానీ - విశ్రాంతి
శోలేసేక్కే - గోకులి
ఎక్ కిలాడీ బాబన్ పాస్టే-పర్‌హీన్ 70
ఖూన్ పసీనా — రామ్‌థియేటర్
మోర్చా - మిషీపాలెస్
ఇయానక్ - లత
మై ఆథుర్ మేరీ హాథీ - మనోహర్
అయ్యాస్ - పరమేశ్వరి
మెహందిరంగ్‌లాయెగి - ప్రభాత్ 35 ప్రశాంత్.
కేరీ కసమ్ — జమ్మూడ్
పసుక్ హలాల్ — మహేశ్వరి. మంజు
దేశ్‌ప్రేమీ — వెంకటరమణ 70
పసమ్‌లేరి కసమ్ — రాయల్.
ఉమ్రావ్‌జాన్ - దిల్‌షాద్
అశాంతి — రామకృష్ణ 70,
డ్రగేట్ సేంథర్ — మధాదీల్స్
ప్యాహీప్యార్ — సుధ 35.

ఇంగ్లీషు:

తండర్‌బాలి - సూరజ్
బ్లాక్ యాం - క్రీంలాండ్
డామ్ కాక్ — లిబర్టి
ది బుల్లెట్ ట్రయిన్ - అశ్వ
ఫైవ్ ఫర్ హెలి — మధాష్
మూన్ రాకెర్ — వరంగ్, అంబా.
ఎటాక్ ఆఫ్ ది బరన్ కోస్ట్ - లైట్‌హవుస్
ఎయిర్ పోర్ట్ 80 - ఏబరాజ్
మూ:బిన్ ది అన్‌టోల్డ్‌స్టోరీ-సన్న35
ఫియర్ ఓవర్ ది సిటీ-రామకృష్ణ35
9 టు 5 — వంగీత్
జాన్ — రాజాదీల్స్, తిరుమల 70
ది వమ్మర్ టైమ్ కిలర్ - ఆనంద్
డైమండ్స్ ఆర్ ఫర్ ఎవర్ - విమల్
ది పైలెట్స్ - మీరా దీల్స్
రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్ - వైలింగ్ 30
మిస్టర్ "బూ" - అమరావతి 70
ది బిలియన్ డాలర్ ఫైర్ - టివోలి
వేజస్ ఆఫ్ ఫియర్ — ప్లాజా
సూపర్‌మాన్ 11 — వంతోష్-70
షాగిన్‌సిన్ — కిశోర్
బెన్ అండ్ చార్లీ — షహీన్ 35.

కన్నడ:

పసంత్ గీత్ — పద్మావతి

ఉదయం సినిమాలు

తెలుగు:

డాక్టర్ మాలతి — మీరాదీల్స్
సర్కస్ ప్రపంచం — లత
జేమ్స్ బాండ్ 777 — కిశోర్
ముద్దమందారం — తిరుమల 70
చందమామ — మనోహర్
ఋణలేఖ — అలంకార్
ఇది కథ కాదు - పద్మావతి 35
మధురగీతం - సుదర్శన్ 70,
జగన్మోహిని - శాంతి
ముద్దులపందిరి — సుదర్శన 35
వీరాలవకుళ — సుధా35
ఇద్దరు మిత్రులు — సంధ్య 70
విప్పురుగప్పిన నిప్పు — మంజు
చిలిపి చిన్నోడు - దేవి 70,
జైవంతోషి మాత — సంధ్య 35, అంజలి

మాయదారి

పుట్టిగాడు — వెంకటేశ 70
మాటిన మనిషి - విశ్రాంతి
ఉక్కుదొంగఉక్కునిచుక్కి జనంత్
అంధజాన్ అమ్మాయి — సుధష్.
సీతామహాలక్ష్మి - గోకుల్.
గుడు - అమరావతి 70
శారద — శ్రీవాణి
దీపారధన - అంజ
ఎర్ర గులాబీలు - ఆనంద్
పరమానంద శిష్యుల కథ - జగత్
మోసగాళ్ళకు మోసగాడు - సత్యం
ఆత్మబలం - శ్రీవిజయ
వలపు పిలిచింది - దీపక్
అందరికీ మొనగాడు - యశోధర

హిందీ:

రామ్ ప్రసాద్ - శ్రీ లక్ష్మీటాకీస్.
ది బర్డింగ్ బ్రయిన్ - సంగీత్ 70
దిరీ అఫర్ దివార్ — లిబర్టి
గరమ్‌మసాలా — అశోక్
పరివర్తన్ — మీరాదీల్స్
దూంది — జమ్మూడ్
హాకన్ — పరమేశ్వరి
అంగూర్ - ఫర్‌హీన్
ఎక్ బార్ ఫిర్ - షాహీన్
మహాబలి హనుమాన్ - దిలీషాద్
ప్రేమరహస్యం - మహేశ్వరి
భాగ్య — రాయల్
పసమ్ తెరీ కసమ్ - ప్రశాంత్
బాతార్ - సంతోష్ 70, పటరాజ్
అర్మాన్ — సన్న
బొంబాయి కామహారాజా. రాజాదీల్స్
పాండు హవల్దార్ - వెంకటరమణ.

ఇంగ్లీషు:

లవ్ బగ్ - వంగీత్ (1.45నిమ్యా.)

ఈ ఏడాది రైల్వేలకు 270 కొత్త డిజిల్ ఇంజన్లు

న్యూఢిల్లీ, జూలై 18:

ఈ సంవత్సరం పాతవాటిస్థానే 270 కొత్తడీజిల్, విద్యుత్ ఇంజన్లు ప్రవేశపెట్టనున్నట్లు రైల్వేమంత్రి శ్రీ పి. సి. సేఠీ రాజ్యసభలో తెలిపారు.

రైల్వేఇంజన్లస్వాధీన మరమ్మత్తుకై పటిష్టమైన చర్యలు గైకొంటున్నట్లు శ్రీ సేఠీ తెలిపారు.

దీనికి సంబంధించి అడిగిన అనేక అనుబంద ప్రశ్నలకు సమాధానమిస్తూ, ధనాభావం కారణంగా అవసరానికి సరిపడ ఇంజన్లు ఉత్పత్తి చేయలేకపోతున్నమాట వాస్తవమేనంటే, అందువల్లే కొరత ఏర్పడిందని అంగీకరిస్తూ, వచ్చేసంవత్సరాల ఇంజన్ తయారీకి కావాల్సిన దినారాశి ప్రణాళికా కమీషన్ ఆమోదం లభించిందనీ, వీటిలో కొత్త ఇంజన్ల నిర్మాణం గావించబడనున్నట్లు ఆయన తెలిపారు. (హి స.)

రాష్ట్ర క్రీడామండలి డిప్యూటీ డైరెక్టరుగా కేశవరెడ్డి

హైదరాబాదు, జూలై 18:

రాష్ట్ర క్రీడామండలి డిప్యూటీ డైరెక్టరు (కెప్టెన్)గా సీనియర్ కిటికీడు శ్రీ ఎం. కేశవరెడ్డి. సీనియర్ డైరెక్టరుగా శ్రీ కె. వెంకటరావు నియమితులయ్యారు. వారిద్దరూ బి. ఎ. ఆర్. వో. గా పని చేస్తున్న శ్రీ ఎ. జయకర్ పూర్తి ప్రతిపత్తి గల ఏ. ఆర్. వో. గా నియమితులయ్యారు.

సెప్టెంబరులో డివిజనల్ పరీక్ష

హైదరాబాదు, జూలై 18:

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు సెప్టెంబరు 11 నుండి 13 వరకు డివిజనల్ టెస్ట్ నిర్వహిస్తారు. ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరాలు, దరఖాస్తులు తీసుకునే విధానం ఈ నెల 15 న ప్రభుత్వ గజెట్‌లో ప్రకటించబడింది.

దరఖాస్తులు సర్వీస్ కమీషన్ కార్యదర్శి, హైదరాబాద్, 500001 అడ్రెసు నుండి పొందవచ్చు. అయితే కమీషన్ అసిస్టెంట్ సెక్రటరికి రు. 2.50 చెల్లించి ఈ దరఖాస్తులు పొందవచ్చు.

మిలిటరీ ఇంజనీర్ సర్వీసెస్

గోల్కొండ వద్ద ఆర్మీ పైపుతో న్యూక్లాసును నిర్మించుటకుగాను టెండరు జారీ చేయుటకై దరఖాస్తు ఫారములను తేది 20.7.82 నాటికి గ్యారిసన్ ఇంజనీర్, గోల్కొండ, హైదరాబాద్—500008 వారిచే కోరబడుచున్నవి. అసలు ఖరీదు రూ. 3.10లక్షలు. ధరావతు సొమ్ము రూ. 8600. ఇతర వివరాలు ప్రతి 7—7—1922 నాటి ఇండియన్ ట్రేడు జర్నలును చూడండి.

davp633(410) 82

పుకటన

గుంటూరుజిల్లా, [illegible] వెంకటసుబ్బయ్య కుమారుడు [illegible] కోటయ్య 85 సంవత్సరములు [illegible] వలన మరణించితిరి. తమకు వారసులు [illegible] వ్యక్తులు కోర్టువ్యవహారములు [illegible] కాగితములు [illegible] తెలిసిందితో కాగితములు [illegible] ముగా [illegible] కుటుంబసభ్యులుగా నిలబడినట్లయితే [illegible] మెంట్లలోపారికుమారుల సంతకాలు లేనివడల [illegible] చెల్లవు. ఆ కాగితములు చట్టరీత్యాలవల్ల [illegible] సుపర్దుచు బ్రమణ్యశాస్త్రి, [illegible] సంతకం

జమ్మలమడుగు గ్రామ పంచాయితీ

టెండరు నోటీసు

జమ్మలమడుగు గ్రామ పంచాయితీ పరిధిలో శ్రీ నారాయణస్వామి దేవాలయం వద్ద 6" బోరువెల్‌కు జి. ఐ. పైపులు సప్లయి చేయుటకు సీల్డు టెండరు బిడ్స్ కాంట్రాక్టర్ల నుండి 27—7—82 తేది మంగళవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4—30 గంటలవరకు స్వీకరించబడును. అదే దినము సాయంత్రం 4.30 గంటలకు హాజరయిన కాంట్రాక్టర్ల సమక్షములో టెండరులు తెరువబడి ఫలితములు ప్రకటించబడును. టెండరు కండిషనులు వగయిరాలు ఆఫీసువనివేళలో కాలములో తెలిసికొనవచ్చును.

(సం) యస్. అబ్దుల్ నబీ,
కార్యనిర్వహణాధికారి,
జమ్మలమడుగు తేది 14.7.82.

కావలెను

ఆంధ్ర యువతి సంస్కృత కళాశాల రాజమండ్రి, తూ. గో. జిల్లా.

స్త్రీలు కావలెను.

ఒక ఇంగ్లీషు లెక్చరరు కావలెను. అర్హతలు: (1) డాక్టరేటు డిగ్రీ లేక (2) మాస్టర్ D.A. Ist Ind. IInd class ఆంధ్రాయూనివర్శిటీ లేక (3) ఎం. ఏ. లిటరేచర్) Ist or IInd class 55% కల్గి ఉండవలెను. ఈ ఉద్యోగము Scheduled Caste అభ్యర్థులకు రిజర్వు చేయబడినది. Schedule Caste అభ్యర్థులకు ఇంటర్వ్యూ open competition అభ్యర్థులకుఇంటర్వ్యూజరుపబడును. గవర్నమెంటు రేటు ప్రకారం జీతంలలవెన్సులు ఇవ్వబడును. ప్రకటించబడిన 15రోజులలో దరఖాస్తులు చేరవలెను. దరఖాస్తు కాపీ, సర్టిఫికేట్ మార్కులు రిజిస్ట్రారు, ఆంధ్రాయూనివర్శిటీ, వాల్తేరు కిన్నీ, డి.ఇ.ఇ. కాకినాడ వారికిన్ని రిజిస్టర్డ్ పోస్టు Ack. Due తో పంపించవలెను.

(సం) అప్పన సుబ్రహ్మణ్యేశ్వరరావుగారు,
బి. వి. బి. ఎల్.,
సెక్రటరీ మరియు కరస్పాండెంటు,
రాజమండ్రి, 13.7.82.

విల్లా నోటీసు

నెం. 1/1982

ఇందుమూలమున తెలియజేయునది వీనుగ్గా తేది. 14.12.1980 వి కాకినాడ మూర్యారావుపేట వాస్తవ్యుడు నీ అవ్వ కుమార్తుడు లోనరాజ రనలాలాకు అన్నులు అనగా కాకినాడ బస్తీ వల్లభాయిపేటలు వీధిలో మున్సిపల్ డోరు నెం. 4.1.63గల డాబా యిల్లున్నూ పేర్రాజుపేటలో డోరునెం. 2.6.1/1రు గల కాలీ స్థలమునెడ్డున్నూ ఇబ్రహీం వీధిలో మున్సిపల్ డోరు నెం 5.5.15 రు గల మేడ యిల్లున్ను మాధవపట్నం గ్రామంలో 9.00 మెరకపల్లం భూములు ఉన్నట్లు, తన తదనంతరం తన భార్య నీకా పైదమ్మ అనుభవించుటకు అనీ. అనంతరం తన కుమార్తె గణపతికి కలిగే సంతతివారు దాన విక్రయ సర్వాధికారములతో అనుభవించుటకు ఏర్పాటు చేస్తూ సదరు వీలునామా రిజిస్ట్రీ చేయకుండగా తే 23.12.1980 దీని చనిపోయినట్లు వివరములతో యీ కార్యాలయములో రిజిస్ట్రీ నిమిత్తము సదరు నీకా పైదమ్మ దాఖలు చేసింది. సదరు వీలునామా ఉత్పత్తి నిమిత్తము యీ కార్యాలయములో తేది 28.7.1982వ తేదీన 11 గంటలకు విచారణ జరుపబడును. అక్షేపణ దారులు ఎవరైన ఉన్నట యెడల వారుదా సరికి 10 లోపుగా ముందుగా సాక్షి సమేతులనిమిత్తమై దాఖలు చేయరాదని యిందుమూలముగా తెలియజేయడమైనది.

జి. నరసింహమూర్తి,
జాయింట్ సబ్ రిజిస్ట్రారు I
కాకినాడ, తేది 28.6.1982.
వివరములకు: ఎం. రమణారావు, అడ్వొకేట్, కాకినాడ—1.

వైద్యము

30సం.రా. బి.పి., షుగ్గరు, పక్షవాతం, పోలియో సంగరు, ఆస్త్మా, క్యాన్సరు, క్యాటరాక్టు, బోదవాపు, వరి బీజం, గిరక, పిట్సు పురిత్రి వివారణ. డా. సి.వి. రావ్, కాకినాడ—4.

నోటీసు

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆఫ్ జుడికేచర్, హైదరాబాద్ నందు

A.S. No. 1619 of 80

Betwean

లండన్ వివసరీ సొసైటీ కార్పొరేషన్ (రెప్. జి. బి. హార్స్‌డెన్ మరియు ఇతరులచే) — వాదులు

మరియు

వై. దేవదాసం మరియు 8 మంది ఇతరులు —ప్రతివాదులు

11/401, అనంతపురం నుండి భారీ చేయించుటగురించి దాఖలుచేయబడిన కేసుకు సంబంధించి పై అప్పీలులోని 8 వ ప్రతివాది మైన బి. భవాని స్వయంగా గాని లేదా న్యాయవాది ద్వారాగాని లేదా 29—7—1982 నాడు హాజరు కావలసినదిగా ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

కౌన్సిల్ ఫర్ అపెలాంట్స్
సి. పి. సారథి,
సి. జయశ్రీ సారథి
అడ్వొకేట్స్,
1-1-310,
చిక్కడపల్లి, హైదరాబాద్.

హైదరాబాద్, 17.7.82.

ఉదయం సినిమాలు

తెలుగు:

డాక్టర్ మాలతి — మీరాదీల్స్
సర్కస్ ప్రపంచం — లత
జేమ్స్ బాండ్ 777 — కిశోర్
ముద్దమందారం — తిరుమల 70
చందమామ — మనోహర్
ఋణలేఖ — అలంకార్
ఇది కథ కాదు - పద్మావతి 35
మధురగీతం - సుదర్శన్ 70,
జగన్మోహిని - శాంతి
ముద్దులపందిరి — సుదర్శన 35
వీరాలవకుళ — సుధా35
ఇద్దరు మిత్రులు — సంధ్య 70
విప్పురుగప్పిన నిప్పు — మంజు
చిలిపి చిన్నోడు - దేవి 70,
జైవంతోషి మాత — సంధ్య 35, అంజలి

మాయదారి

పుట్టిగాడు — వెంకటేశ 70
మాటిన మనిషి - విశ్రాంతి
ఉక్కుదొంగఉక్కునిచుక్కి జనంత్
అంధజాన్ అమ్మాయి — సుధష్.
సీతామహాలక్ష్మి - గోకుల్.
గుడు - అమరావతి 70
శారద — శ్రీవాణి
దీపారధన - అంజ
ఎర్ర గులాబీలు - ఆనంద్
పరమానంద శిష్యుల కథ - జగత్
మోసగాళ్ళకు మోసగాడు - సత్యం
ఆత్మబలం - శ్రీవిజయ
వలపు పిలిచింది - దీపక్
అందరికీ మొనగాడు - యశోధర

హిందీ:

రామ్ ప్రసాద్ - శ్రీ లక్ష్మీటాకీస్.
ది బర్డింగ్ బ్రయిన్ - సంగీత్ 70
దిరీ అఫర్ దివార్ — లిబర్టి
గరమ్‌మసాలా — అశోక్
పరివర్తన్ — మీరాదీల్స్
దూంది — జమ్మూడ్
హాకన్ — పరమేశ్వరి
అంగూర్ - ఫర్‌హీన్
ఎక్ బార్ ఫిర్ - షాహీన్
మహాబలి హనుమాన్ - దిలీషాద్
ప్రేమరహస్యం - మహేశ్వరి
భాగ్య — రాయల్
పసమ్ తెరీ కసమ్ - ప్రశాంత్
బాతార్ - సంతోష్ 70, పటరాజ్
అర్మాన్

మానభంగంమాటదేవుడెరుగు ప్రాణభంగం కాకుంటేచాలు

పాకిస్తాన్‌కు చెందిన మార్వెల్ జూల్స్ మినెట్టి జూడాలో నివుంటాడు. ఒక పాప్ ఫ్రాన్సిస్ట్రెస్ పాత్రకి అడపేషం వేసుకు బయలుదేరాడు. వేషం ఎంత బాగుండటమే తోవలో ఒక నాటు రివాల్వరికి అతన్ని మానభంగం చెయ్యాలనే పగాదా పుట్టింది. మార్వెల్‌జూల్స్ కాన్వేపు నరదాకి భయం నటించాడు. మూవ చోదరు వీక్షకంగావస్తే తనవృత్తి పరమైన కార్యక్రమానికి ఉపక్రమించాడు.



మొదటిదెబ్బ తగిలే సరికి ఈ అబల అబలేనా అనే అనుమానం వచ్చింది. చివరికి వో అరడజను ఎముకలు విరిగి అనుపత్రలో చేరాడు. ఆ నకి వాకి బు చేయగా తనని కొట్టింది అబ్బాయేనని తేలింది

ఇదెక్కడిగోల. తాను మగజ్జి అని మొదటే చెప్పొచ్చుగా అలా చిలక వాదకపోతే, నా దారిన నేను పోయేవాణ్ణి అంటూ వినుక్కున్నాడు నాటురౌడీ. అదెబ్బలనించి కోలుకోడానికి అరునెలు పట్టింది. ఆ తరువాత మళ్ళీ మానభంగం చేశాడో లేదో ఖచ్చితంగా తెలీదుగాని, చెయ్యలేదనే అభిజ్ఞుల అభిప్రాయం.

నామినేషను పద్ధతిపై పంచాయతీరాజ్ పనులు

హైదరాబాద్, జూలై 18: షెడ్యూల్డ్ కులాలు, తెగలు, వెనుకబడిన వర్గాలకంట్రాక్టరులకు నిరుద్యోగులయిన, రిజిస్టరు చేసిన ఇంజనీరులకు నామినేషను ప్రాతిపదికపై కంట్రాక్టు పనులు యివ్వడానికి పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అధికారాలు యిచ్చింది.

పంచాయితీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు రూ. 25వేల మేరకు, సూపరింటెండింగ్ యింజనీరులు 750 వేల మేరకు చీఫ్ ఇంజనీరు లక్షరూపాయలమేరకుఅంచనాగల పనులు కంట్రాక్టుకు సైవారికినామినేషన్ ద్వారా యివ్వచ్చు.

ప్రతి సందర్భంలోను నామినేషన్లు ప్రాతిపదికపై పనులు యిచ్చే ఏరియాకిఅయిదు వేల రూపాయలకు మాత్రమే.

షెడ్యూల్డుకులాలు, తెగలు వెనుకబడిన వర్గాలు సభ్యులుగా గల సహకార సంఘాలకు పంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు నామినేషను మర్దతిపై పనులు యిచ్చే పరిమితి అయిదులక్షలకు ఉన్నట్టు తెలుస్తున్నది. (భారతి)

మత్స్య పారిశ్రామికులకు ఆర్థిక సహాయానికై వినతి

వరంగల్, జూలై 18: వరంగల్‌జిల్లా వర్ధన్నపేట తాలూకా స్థాయి మత్స్యపారిశ్రామికుల పదిన్నను జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ మారెట్ పిరిసంహారెడ్డి ఇటీవల ప్రారంభించారు. తెలంగాణా కేంద్ర మత్స్యపారిశ్రామిక సహకారసంఘం అధ్యక్షుడు శ్రీ ఎ. ఎలి మల్లయ్య అధ్యక్షత వహించారు.

కార్యదర్శులు శ్రీ మాదర్ల జగన్నాథం సమితి అధ్యక్షులు శ్రీ ఎల్లంకి జగన్నాథరావు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు తాలూకాలోని వివిధ గ్రామాలకు చెందిన 2500మంది ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

రాష్ట్రంలోని చెరువులలో సంవత్సరమంతా నీరు వుంటుందని కాబట్టి మత్స్యకారులు చేపపిల్లలను పెంచుట కష్టమని కనుక వాటిని పెంచి మత్స్య సహకార సంఘాలకు ఇచ్చే బాధ్యత ప్రభుత్వం చేపట్టాలని, పెంచిన చేపపిల్లలను 50 శాతం సబ్సిడీపై సహకార సంఘాలకు సరఫరాచేయాలని ఈ సదస్సు కోరింది.

కొన్ని గ్రామాలను కలిపి ఏర్పరచిన సొసైటీలను విడిదిని ప్రతిగ్రామానికి మత్స్య సహ. సంఘం ప్రారంభించాలని లోకువీటిలో చేపలుపట్టుటకు కావలసిన సామగ్రిని ఇప్పించుటతో పాటు అవసరమగు శిక్షణ ఏర్పాట్లు చేయాలని కూడా విజ్ఞప్తిచేసింది.

తీయు బాంధవులద్వారా సన్నకారు రైతులు పన్న విధంగానే మత్స్య పారిశ్రామిక కుటుంబాలకుకూడా ఆర్థిక సహాయం సమకూర్చేయాలని షెడ్యూల్డు కులాలు, తెగల కుటుంబాలవారి కన్నున్న గృహనవతిని మత్స్యపారిశ్రామికకుటుంబాలకు విస్తరింపచేయాలని అధ్యక్షుడు చింది.

మత్స్యపారిశ్రామికుల పిల్లలకు ఉచిత విద్యాసౌకర్యములతోపాటు హాస్టలు వసతులు కల్పించాలని గ్రామాలలోని చెరువులలో చేపలు వదలేందుకు బహిరంగ వేలం వేయటంమాని మత్స్యశాఖవారే మత్స్య పారిశ్రామిక సహకారసంఘాలకు లీజుపద్ధతిపద్ధతి ప్రవేశ పెట్టాలని ఈ సదస్సు కోరింది. ఏడాదిలో మూడు మాసాలే వృత్తిగల ఈ పారిశ్రామికులకు మిగతా తొమ్మిదిమాసాలు ఏదేని వృత్తి కల్పించాలన్న తీర్మానాలు ఈ సదస్సులో ఏకగ్రీవంగా తీర్మానించారు.

ఈ ప్రాంతములో చేపల ఉత్పత్తి తగినంతగా లేదని అది ఎంత పెంచితే ఈ వృత్తివారికంత లాభదాయకమని, ఇందుకు కృషి జరగాలని సలహాను ప్రారంభిస్తూ జిల్లాపరిషత్ అధ్యక్షుడు సూచించాడు. (వి)

6 నెలల్లో 39 బాంబు దోపిడీలు

న్యూఢిల్లీ, జూలై 18: జనవరి 1 జూన్ 30 తేదీల మధ్య గడిచిన ఆరు మాసాలలో దేశంలో 39 బాంబు దోపిడీలు జరిగాయి.

లోక్‌సభలో శ్రీ హెచ్.ఎన్. నందిగౌడకు వ్రాత పూర్వకంగా ఇచ్చిన సమాధానంలో అర్థిక శాఖ ఉపమంత్రి శ్రీ జస్వంత్ పూజారి ఈ సంగతి తెలియచేశారు.

బాంబులు తీసుకోవడం అంతరంగిక భద్రతా చర్యలు గురించి వివరంగా అడగాలని వారి చేశామని ఆయన చెప్పారు.

ఆగస్టు 9 న క్విట్ ఇండియా ఉద్యమ ఉత్సవం

హైదరాబాద్, జూలై 18: క్విట్ ఇండియా ఉద్యమం ఉత్సవాలు రాష్ట్రవ్యాప్తంగా ఆగస్టు 9వ తేదీన ఇక్కడ జరుగుతాయి. కేంద్ర సహాయ మంత్రి శ్రీ పెండేకంటి వెంకటయ్య ప్రారంభోత్సవం చేస్తారు. రాష్ట్ర సాంకేతిక విద్యామంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహిస్తారు.

చచ్చి బ్రతికిన జైల్‌సింగ్

న్యూఢిల్లీ, జూలై 18: తాను పదమూడు యేళ్ళ క్రితం జబ్బుపడి స్పృహ తప్పినప్పుడు మరణించినట్లు వైద్యులు ప్రకటించారని నూతన రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగు చెప్పారు.

ఈ పాత సంగతులను నివరిస్తూ తాను స్పృహ కోల్పోయినప్పుడు నన్ను దేవుని చరణాలవద్ద ఎడుకోబెట్టినా కొడుకు బ్రతికి బట్టబడితే అతనితో ఇంటివని చెయించమని అని తన తండ్రి ప్రార్థించాడని, తండ్రి ప్రార్థన జరిగిన తరువాతఅర్ధగంటకు తనకు తిరిగిస్పృహ వచ్చిందని ఆయన తెలిపారు. రోగం వలన ఎంత పీరపించి పోయినంటే రెండు అడుగులు కూడా వేసేందుకు గోడను ఆసరాగా తీసుకోవలసి వచ్చేదని శ్రీ జైల్‌సింగ్ తెలిపారు.

జబ్బునయం అయిన తరువాత తాను ఇంటి పనిచేసే అవసరం లేకున్నప్పటికి అప్పుడప్పుడు పొలం దున్నేవాడనని ఆయన చెప్పారు

ఎందరో పాలనేతలనీ, పథకాలను మెప్పించాడని అయినప్పటికీ మతి సంబంధమైన విషయాలలో నే నాకు ఇష్టం ఎక్కువ ఉండేదని జైల్‌సింగు అన్నారు. (హి, స)

వేములపల్లిలో ఇళ్లస్థలాల పట్టాలు పంపిణీ

వరంగల్, జూలై 18: వరకాల తాలూకా వేములపల్లి గ్రామంలో 91 కుటుంబాలకు ఇండ్లస్థలాల పట్టాలను మత్స్యశాఖ మంత్రి శ్రీ బి. సమ్మయ్య ఇటీవల పంచిపెట్టారు.

వారిలో 74 యస్.సి., 28 యస్.టి, 15 బి.సి. లు ఉన్నారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీ బి. సమ్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వం బలహీనవర్గాలకు చేస్తున్న కృషి పై దృష్టిలో ఉంచుకొని బలహీనవర్గాలు ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

వరకాల సమితి అధ్యక్షుడు శ్రీ పి హెచ్, కొమ్మారెడ్డి తనతో సహకరించినందుకు మంత్రి వివరం వ్యక్తం చేశారు.

వరంగల్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ యం. నర్సింహారెడ్డి మాట్లాడుతూ ప్రతి సమితిలో బలహీనవర్గాల కుటుంబాలకు 900 ఇండ్లస్థలాలు రాబోయే ఆరు నెలలో సమకూర్చటం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇందుకు గాను 40 లక్షలు విడుదల చేసినట్లు ఆయన చెప్పారు.

వరకాల సమితి ఉపాధ్యక్షుడు శ్రీ జంగేటి ఓదేలు, ఇతర అధికారులు పాల్గొనగింపారు. (వి)

పోలీసు కాల్పులలో ఒకరి మృతి

పాట్నా, జూలై 18: బిహార్ రాష్ట్రంలోని పూర్ణియా జిల్లాలో ఒక వ్యక్తి మరణించినట్టు, మరో ముగ్గురు గాయపడినట్టు ఇటీవలి అందిన అధికార వర్తమానం తెల్పుతున్నది.

శ్రీ వెంపటి చిన సత్యంను సన్మానిస్తున్న కర్ణాటక విద్యాశాఖ మంత్రి శ్రీ జి. బి. శంకరరావు.

వెంపటి చినసత్యం బృందానికి బెంగుళూరులో సన్మానం

బెంగుళూరు, జూలై 18 నృత్యం, సంగీతం మొదలయిన కళలకు బోధనాశాఖగా కళాశాలలందుగాక మాధ్యమిక పాఠశాలలనుండే ప్రారంభించడం సమంజసమని దానికి తగిన ఏర్పాట్లను ప్రభుత్వ పాఠశాలలలో చేయడానికి తాము సర్వదా సిద్ధంగా ఉన్నామని కర్ణాటక రాష్ట్ర విద్యామంత్రి శ్రీ జి. బి. శంకరరావు చెప్పారు.

బెంగుళూరులో ఇటీవలి జరిగిన సమితి ఏర్పాటు చేసిన శ్రీ వెంపటి చిన సత్యంగారి బృందంచే ప్రదర్శింపబడిన "త్రిపుర పారిజాతం" నృత్యనాటిక సభకు శ్రీ శంకరరావు అధ్యక్షత వహించారు

ఎందరో ప్రతిభావంతులైన కళాకారులను దేశానికి అందించిన శ్రీ వెంపటి చినసత్యంగారు, కళాకారులను మంత్రి పూలమాలలతో సత్కరించారు.

కర్ణాటక రాష్ట్ర తెలుగు సమన్వయ సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ ఎ. రాధాకృష్ణరాజు మాట్లాడుతూ రూపచిహ్నం నృత్యం ప్రపంచంలో మనసంస్కృతిని ప్రతిబింబింపజేసి అంతర్జాతీయ ఖ్యాతిని ఆర్జించింది. దానిని ప్రపంచం తన రీతిని ప్రోత్సహించాలనీకోరారు. విశ్వ విద్యాలయాలలో సంగీత నాట్యతరగతులను ప్రవేశపెట్టాలనీ. కావి చిన్న వయసులోనే యీ కళలను అభ్యసించే సౌకర్యాన్ని కలుగజేసేందుకు మాధ్యమిక పాఠశాలలలోనే యీ తరగతులను ప్రారంభించాలని సూచించారు.

ఈ కార్యక్రమానికి శ్రీ చిన్నస్వామి రాజు ఎంతో సహకరించారు, సదస్సు అధ్యక్షులు శ్రీ జె. వి. జె. మూర్తి కూడా వేదికపై ఆసీనులయ్యారు.

మిరేజ్ విమానాల ఇంజన్లు విడిభాగాలు దేశంలోనే ఉత్పత్తి

న్యూఢిల్లీ జూలై 18: మిరాజ్ - 2000. రకం యుద్ధ విమానాల క్రయానికి తదుపరి చర్యలను తీసుకునేందుకు ప్రభుత్వం ఆదేశాలను జారీ చేసింది. ఇందుకై కుదుర్చుకోవలసిన ఒప్పందంలో ఈ విమానం ఇంజన్, ఇతర విడి భాగాలను దేశంలోనే ఉత్పత్తి చేసేందుకు ఏలు కల్పించారు

కాంగ్రెస్(ఐ) సభ్యుడు శ్రీ రఘు నందన్ శాలీ లోక్‌సభ్యశ్నకు కేంద్ర రక్షణశాఖ మంత్రి శ్రీ అర్. వెంకటరామన్ సమాధానం ఇస్తూ ఈ విషయం తెలియజేశారు.

హిందుస్తాన్ ఏయిరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ అప్పుడే విడి భాగాల నిర్మాణాన్ని చేపట్టిందనీ. అధునిక యుద్ధ విమానాలకు అవసరమయే అనేక విడి భాగాలను విమానాల డిజైన్ కూడా దేశంలోనే రూపొందిస్తున్నాయనీ. వీటన్నింటినీ సంస్థకు చెందిన లక్నో హైదరాబాద్ డివిజన్‌లో తయారు చేస్తున్నారని రక్షణ మంత్రి తెలిపారు.

కొన్ని విడి భాగాలను లెసెన్సు ఉన్నందున ఉత్పత్తి చేస్తున్నామనీ. హెచ్, ఎ, ఎల్. కు చెందిన హైదరాబాద్ డివిజన్ 40 రకాల విడిభాగాలను లక్నో విభాగం 350 రకాలవిడిభాగాలను తయారు చేస్తున్నాయి అని ఆయన చెప్పారు.

ఆధునిక యుద్ధవిమానాల ఇంజన్ల తయారీ విడిభాగాల ఉత్పత్తి రంగంలో దిగుమతులను తగ్గించేందుకు యుద్ధవిమానాల విషయంలో స్వయం సమృద్ధతను సాధించేందుకు యుద్ధవిమానాల తయారీ, విడిభాగాల ఉత్పత్తికి సంబంధించిన ఒక ప్రణాళిక కేంద్రప్రభుత్వం పరిశీలనలో ఉన్నదని శ్రీ వెంకట్రామన్ వెల్లడించారు.

(హి,స,)

నల్గొండ సమితిలో వర్షాభావం: 20 వేల ఎకరాల్లో పంటల నష్టం

నల్గొండ, జూలై 18 నల్గొండ పంచాయతి సమితి ప్రాంతంలోని వర్షాభావంవల్ల 20 వేల ఎకరాలలోని వెట, మాగాణి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని సమితి కోఆప్టెడ్ సభ్యులు, తాలూకా వ్యవసాయ కార్మిక సంఘం కార్యవర్గ సభ్యుడు శ్రీ సి హెచ్. మారయ్య ఇక్కడి విలేకరులకు చెప్పారు

పెసర పంటకు ముడుతి తెగులు, ఆముద పంటకు దానరపురుగు, వరి పంటకు అగ్గితెగులు, సోకినట్లు ఆయన తెలిపారు. ఈ పరిస్థితిని సమితి వ్యవసాయ అధికారుల దృష్టికి తేగా తగిన శ్రద్ధతీసుకోలేదని ఆయనతో పాటు పలుగ్రామాల రైతులు ఆరోపించారు.

అధికారులకు సకల సౌకర్యాలు కలుగ జేస్తున్నప్పటికీ కూడా వారు గ్రామాలు సందర్శించడం లేదని శ్రీ మారయ్య ఆరోపించారు.

వీరిని విడుదలించిన కేంద్రాలలో పుండక 5నెలలకొకసారికూడా గ్రామాలను సందర్శించడం లేదని గ్రామస్థులు సింహ తెలియజేశారు. (కం)

పెద్దవూర సమితిలో మెట్టపంటలకు తెగులు

పెద్దవూర పంచాయతి సమితిలోని ఉడుతూరు, శ్రీరాధాపురం, పాలెం, చింతగూడెం, ఎరిసర గ్రామాలలో పెసర, ఆముదాలు, శెనగ, వేరుశెనగ, కొర్రలు మొదలగు మెట్టపైరు వర్షాభావంవల్ల ఎండిపోతున్నాయని, వర్షాలు లేక తెగుళ్ళు, పురుగు సోకుతున్నట్లు నల్గొండ కేంద్ర సహకార బాంకు డైరెక్టరు, ఉడుతూరు నివాసి శ్రీ కె సర్వరెడ్డి చెప్పారు.

పి. ఎల్. ఓ. గెరిల్లాలకు ఆశ్రయం: అస్సాద్ సమ్మతి?

వాషింగ్టన్, జూలై 18 లెబనాన్ రాజధాని బీరూట్‌లో ఇజ్రాయెలి సేనల చక్ర బంధంలో చిక్కుకొని పోయిన పాలస్తీనా విమోచన సంస్థ నాయకులను తమ దేశంలో ఆశ్రయము పొందడానికి సిరియా అధ్యక్షుడు (శ్రీ హఫీజ్ ఎల్ అస్సాద్ కొన్నాళ్ళు అంగీకరించినట్లు తెల్పుతున్నది. అమెరికా ప్రభుత్వానికి సన్నిహితులైన వర్గాల వారు ఈ సంగతి చెప్పారు.

ఇలాంటి అంగీకార మేదీలేదని సిరియా రాజధాని డెమాస్కస్ నుంచి అధికార ప్రకటనలు వెలువడినా తాము చెప్తున్నది నిజమేనని ఈ వర్గాలు అన్నాయి. శ్రీ అస్సాద్ పాలస్తీనా గెరిలా నాయకులను స్వీకరించడానికి కొద్దిరోజుల క్రితం అంగీకరించాడనీ, ఆ తర్వాత పరిస్థితి మారుతుందిపచ్చునని వారు చెప్పారు.

లెబనాన్ సంక్షోభంలో ప్రస్తుతం మిగిలివున్న ప్రధాన సమస్య పాలస్తీనా గెరిల్లాలకు ఆశ్రయం ఎవరు ఇస్తారనేదే ఇజ్రాయెలు కోరినట్లు లెబనాన్ బయటికి వెళ్ళడానికి పాలస్తీనా గెరిల్లాలు అంగీకరించారుగాని, వారిని స్వీకరించడానికి ఏ దేశమూ అంగీకరించడం లేదు.

ప్రస్తుతం సిరియా రాజధానిలో పాలస్తీనా విదేశాంగ మంత్రి శ్రీ అబుల్ హలీమ్ ఖద్దామ్ విలేకరులతో మాట్లాడుతూ, లెబనాన్ నుంచి ఆరువేల మంది పాలస్తీనా గెరిలా నాయకులను స్వీకరించడానికి సిరియా సిద్ధమని స్పష్టం చేశారు.

బీరూట్‌లోని పాలస్తీనా గెరిలాలు లెబనాన్‌లోనే మరోచోట తలదాచుకోవాలనే ప్రతిపాదన ఒకటి క్రైస్తవులు ఎరితీలలో ఉన్నది.

క్రొత్త రకం స్కూటరు త్వరలో అమ్మకం

బెంగుళూరు, జూలై 18: భారత ప్రభుత్వ సంస్థ "స్కూటర్స్ ఇండియా" త్వరలో ఒక క్రొత్తరకం స్కూటర్‌ను మార్కెట్‌లకి విడుదల చేస్తుంది. ఇది దేశంలో తొలిసారిగా తయారయ్యే 100 సి. సి. వాహనం కాగలదు. అత్యాధునికమయిన ఇటాలియన్ టెక్నాలజీ తోడ్పాటులో ఈ స్కూటరు "ఏంటో" నిర్మాణమవుతున్నది లీటరుపెట్రోలతో 55 కి మీ నడిచేస్తుంది. మిగిలిన స్కూటర్లకంటె తక్కువ బరువుకలది. ఏడాదిలో 40 వేల స్కూటర్లు తయారవుతాయి.

ఈ స్కూటరు వెల సుమారు రు 8 వేలు వుంటుంది. ఫ్యాక్టరీ లక్నోలో వున్నది.

ఏజంట్లు కావలెను

ఈ క్రింది ఊళ్ళలో ఆంధ్ర పత్రిక, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, భారతులను వారి స్వంత బాధ్యతపై విక్రయించుకొనుటకు న్యూస్ వెండర్లు కావలెను.

ఊరు	జిల్లా
యాడికి	అనంతపురం
లక్కిరెడ్డిపల్లి	కడప
యర్రగుంట్ల	కర్నూలు
బిజినేపల్లి	మహబూబ్‌నగర్

బిజినెస్ మేనేజరు.
ఆంధ్రపత్రిక

సర్కార్స్ ఇంజనీరింగ్ కాలేజి

మచిలీపట్నం—521001 (ఎ.పి.)

ఎ.ఎం.ఐ.ఇ. ఇంజనీరింగ్ కోర్సు బి.ఇ డిగ్రీతో సమానం

ఆంధ్రప్రదేశ్‌లో 1955 సం. లో స్థాపించబడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములచే బి.ఇ.(B. E) డిగ్రీతో సమానంగా రికగ్నయిజుకాబడిన ఎ.ఎం. ఐ.ఇ.(A.M.I.E) పరీక్షలకు ఎగ్జెంప్ట్ షిప్, ప్రాక్టికల్ ట్రయినింగ్ థియరీలో సమానమగ్ర శిక్షణ యిచ్చు ఫుల్ డే టయిమ్ కాలేజి. కోర్సు పరిమితి మూడు సంవత్సరములు కనీసార్హత ఇంటర్ ఎం. పి. సి. డానేవనులు లేవు. మొదటి సెమిస్టర్ 60 సీట్లు అయిపోయింది. రెండవ సెమిస్టర్ అడ్మిషనులు జరుగుచున్నవి. సీట్లు ఇంకా 60 మాత్రమే. తే. 9—8—82 నుండి క్లాసులు ప్రారంభం. థియరీ క్లాసులు జరుగువేళలు ఉదయం 8—30 నుండి 12—30 వరకు మధ్యాహ్నం 2 నుండి 5 వరకు.

అధ్యాపక బృందము

1. టి.రామమోహనరావు, ఎం. ఏ., లెక్చరర్— ఆప్షనల్ మెథడిక్స్
2. ఇ. సౌమ్యనారాయణ, ఎం. ఏ., లెక్చరర్ — మేథమేటిక్స్
3. ఎస్. హనుమంతరావు, బి. ఇ. ఎం.ఇ. ఇ. లెక్చరర్ — ఎలెక్ట్రికల్, మెకానికల్ ఇంజనీరింగ్
4. బి. వి. పూర్ణచంద్రరావు, ఎం. ఏ., లెక్చరర్— మేథమేటిక్స్
5. టి. డి. స్వరూపదత్, ఎం.ఏ., బి. ఇడి., లెక్చరర్ — సోషల్ సైన్సు
6. జి. లక్ష్మీనారాయణ, ఎం. ఎస్సి., (టెక్) లెక్చరర్ — మెటీరియల్ సైన్స్
7. ఎం జె క్రిస్టోఫర్, బి.టెక్., లెక్చరర్ — ఎలెక్ట్రానిక్స్
8. వి. దివాకర్, ఎల్. ఎం. ఇ., లెక్చరర్ — ఇంజనీరింగ్ డ్రాయింగ్
9. వి. రెడ్డివరెడ్డి, ఎం.ఎస్సి., లెక్చరర్— మోడరన్ ఫిజిక్స్
10. వి. నరసింహారావు, బి.టెక్., లెక్చరర్ — సివిల్ ఇంజనీరింగ్
11. కె. కృష్ణారావు, బి. ఏ., బి.ఇడి., లెక్చరర్ — జనరల్ నాలెడ్జి

ప్రాస్పెక్టస్, అప్లికేషన్ ఫారములకు రూ. 5 ఎం. ఒ. చేయవలెను.

N.S.జయరాజీ, G.D.ARCH, సెక్రెటరీ. N.T.జ్ఞానప్రకాశం, M.E., M.I.E. ప్రిన్సిపాల్.

VIJAYA / MTM.



ఉచిత పంపిణీకి 60 లక్షల మొక్కలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, జూలై 18: అడవులు పెంపక ప్రోత్సాహక పథకం క్రింద కృష్ణా జిల్లాలో ఉచితంగా పంపిణీ చేసేందుకు 60 లక్షల మొక్కలు సిద్ధం చేసినట్లు డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసరు శ్రీ ఎల్. కృష్ణభూపాలరావు వెల్లడించారు.

విలేకరులతో మాట్లాడుతూ వీటిలో 75 శాతం జామాయిలు (యూకలిప్టస్) మొక్కలని, 15 లక్షల మొక్కలను అటవీ శాఖ క్రింద ఉన్న ప్రాంతాలలో నాటబడతాయని ఆయన చెప్పారు. గత ఏడాది 8 లక్షల మొక్కలు ఉచిత పంపిణీ జరిగిందని ఆయన అన్నారు.

చిన్న, సన్నకారు రైతాంగానికి ఎకరాకు వెయ్యి మొక్కల చొప్పున ఉచితంగా ఇవ్వాలన్నది తమ నిర్ణయమని అంటూ, అయితే కొందరు రైతులు వేలు మంది కి వేల మొక్కల వరకు ఎకరాలో వేస్తున్నారని ఆయన అన్నారు.

ఎకరాకు వెయ్యి మొక్కలు మాత్రం నాటడం వల్ల ఎక్కువ ప్రయోజనం ఉంటుందనిఆయన చెప్పారు. నాటిన 4—5 సంవత్సరాల్లో కనీస ఆదాయం ఎకరాకు రు. 15 వేలవరకు ఉంటుందనిఅయితే ఎప్పటికప్పుడు ధరలు పెరుగుతున్నందువల్ల ఆదాయం ఇంకా అధికంగానే ఉండవచ్చునని ఆయన చెప్పారు. ఎకరాకు ఈ నాలుగైదు ఏళ్లలో ఖర్చు వెయ్యి — 1500 రూపాయలకుమించదని ఆయన అన్నారు.

యూకలిప్టస్ మొక్కలు వేసిన పొలాల్లో మధ్య మధ్యన వేరే పంటలు వేసుకొనడానికి కూడా అవకాశం ఉన్నదని శ్రీ రావు అన్నారు. ఎక్కడో భూములుండి యజమానులు వేరే ప్రాంతాలలో ఉంటే పోయే వారు వీటిని చేపట్టడానికి బాగా అవకాశాలు ఉన్నాయని ఆయన చెప్పారు.

ఇతరులకు అటవీ శాఖ అమ్మకం ప్రతిపాదికన్న మొక్కలు పెంచడం తేలిక, అటవీ అభివృద్ధి సంస్థ మాత్రం ఆ పద్ధతిని అనుసరిస్తున్నదని తమ శాఖ కూడా ఒకటి రెండు సంవత్సరాలలో అమ్మకం పద్ధతిని చేపట్టే అవకాశాలున్నాయి అని ఆయన తెలియజేశారు.

ప్రతి సమితిలోనుబంకొక్కర్కు సర్వరీపెంచాలని నిర్ణయించుకొన్నామని, కైకలూరు మండలాల్లో, బంటుమిల్లి సమితులకు మాత్రం ముదివేర్పుల్లో ఒకే సర్వరీ తీసుకొనబడుతున్నదని ఆయన అన్నారు.

గ్రామీణ పంట చెరకు పెంపక పథకం క్రింద జిల్లాలో 500 హెక్టార్లలో చేపట్టబడినదని శ్రీ రావు చెప్పారు.

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna. Phones: 24692, 26967.

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్

సంపాదకుడు : 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ దుందుభినామ సం. ఆషాఢ బ. త్రయోదశి సోమవారం

1982 సం. జులై 19 సోమవారం. బ. త్రయోదశి : ఉ. 7.37, చతు : రా. 4.02, అర్ధ రా. 1.58, వర్జ్య సా. 12.08 మొదలు 1.33 వరకు.

1982 సం. జులై 20 మంగళవారం బ. అమావాస్య : రా. 12.27, మరునర్సు రా. 11.12, వర్జ్యం సా. 12.35 మొదలు 2.00 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర. యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి-పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ దుందుభినామ సం. ఆషాఢ బ. త్రయోదశి సోమవారం

[నిన్నటి పంచిత తరువాయి]

28

[19-9-77]

ఉదయం టిపిన్. టి అయిన వెంటనే బస్సు మీద ఢిల్లీకి వెళ్ళాము. జ్వరంతో బాధపడుతున్న జోన్‌కోసం ఆ బస్సులోని వెనుక సీట్లను అంబులెన్స్‌లోని వడక లాగ తయారుచేశాము. ఇదంతా క్షణాలమీద జరిగింది. రోడ్డు ప్రయాణంలో మేక్స్ చాలా జాగ్రత్త తీసుకొన్నారు. ఢిల్లీ చేరిన తక్షణం జోన్‌ను హాస్పిటల్‌కు తీసుకొని వెళ్ళారు. డింగిల్, ముర్రే, పీటర్, వేకల్, జిమ్, బి. బి., బి. జి. నేనూ హోటలీలో ఉన్నాము. హెల్లరీ, గిల్, మైక్ దిల్లాన్, మేక్స్-వీరందరూ న్యూజిలాండ్ హైకమీషనర్ బంగళాలో ఉన్నారు. పేమా, మింగ్మా, భృక్‌ఘూట్‌లో మా సామాన్లు, నావల్ని జాగ్రత్తగా చూడటానికి అగిపోయారు. రోడ్డుమీద ప్రయాణానికి, పర్వత మార్గంలో ప్రయాణానికి చాలా తేడా ఉంది. ఆ కారణంగా మేము ఢిల్లీలో కప్పనినరిగా అగిపోవలసి వచ్చింది. మాకు కావలసిన వాటిని మార్చుకో వలసి వచ్చి అక్కడ ఆగాము. జోన్‌కు వైద్య పరీక్ష. విశ్రాంతి అవసరం అయ్యాయి మేము తీసిన ఫొటోల్ని క్రమబద్ధం చేసేందుకు లండన్ పంప టానికి మైక్ దిల్లాన్ సిద్ధంచేశారు. మోహన్ (కెప్టెన్ మోహన్ కోహ్లి), జోగి (కమాండర్ జోగీందర్ సింగ్), భృక్‌ఘూట్ దగ్గర్నుంచి మా బృందంతో ప్రయాణం చేసేందుకు ఇక్కడ మాలో చేరారు. హరీశ్, బుషీకేశ్ నుంది గోముఖ్ (గంగపుట్టుచోటు) వెళ్ళే యాత్రలో పాల్గొనటానికి అనువుగా ఢిల్లీలో ఆగారు.

జెట్ నావలలో నూటనలభై గంటలు ప్రయాణంచేసి గంగానదిలో అతి కష్టంమీద రమారమి వేయిమైళ్ళు వచ్చాము. గంగానదిలో నావ ప్రయాణం అంత తేలిక కాదనిపించింది. గంగానది గురించి బాగా తెలియటంతో పాటు నావను అతి చాకచక్యంగా నడపటం రావాలి. గంగాసాగర్ నుంచి మొట్ట మొదట మా ప్రయాణం ఆరంభమైన రోజున హోరుగాలీ, వాన, ఉరుములూ మెరుపులూను, నావను నడిపేవారికి ముందు చూపు స్పష్టంగా కనబడకుండా వాన జల్లు. చాలా ఇసుక తిప్పల్ని మేము జాగ్రత్తగా దాటగల్గినప్పటికీ కొన్ని చోట్ల మా నావలు మెరకపట్టటం తప్పలేదు. ఇవన్నీ ఒకయెత్తు. ఇక ఈ పై నుండి ఎదురయ్యే అడ్డంకులు వీటన్నికంటే భిన్నమైనవి. గండ శిలలు మీదుగా ఉరకలెత్తు నదీ ప్రవాహం పెద్ద పెద్ద బండరాళ్ళు, చాలా ఇరుకుగా ఉండే నీటిజాలు-ఇవన్నీ మేము గంగా నదీ ప్రయాణంలో ఇంక ఎదుర్కొనబోవు క్లిష్ట సమస్యలు.

మైక్ గిల్ న్యూజిలాండ్ నుంచి బయలుదేరే ముందే ఉరకలు వేసే నదీ ప్రవాహ వేగానికి సంబంధించిన ఫొటోల్ని చూడటం పరిశీలించటం జరిగిందేమో రుద్రప్రయాగవద్ద నది ఉరకలెత్తే దృశ్యం అతని నెత్తిపై కత్తిలా వ్రేలాడుతున్నట్లే కనిపిస్తోంది.

[20-9-77]

భృక్‌ఘూట్ నుంచి రేపే మా ప్రయాణం. అందుకోసం కావలసిన సరంజామా సర్దుకోవటంతో ఈ రోజంతా సరిపోయింది.

[21-9-77]

మధ్యాహ్నం మూడింటికి ఢిల్లీ నుండి భృక్‌ఘూట్‌కు మేమందరం బస్సులో బయలుదేరాము. జోన్‌ను మాతో తీసుకువచ్చేశాము. ఆయనకు పూర్తి ఆరోగ్యం చేకూరింది కాని ఇంకా నీరసంగా ఉన్నారు. భృక్‌ఘూట్ నుంచి హరిద్వారము వెళ్ళే యాత్రలో ఒక క్రొత్తవ్యక్తి మాలో చేరాడు. ఆయన పేరు డాక్టర్ కొలిన్ ఎయిక్మాన్, న్యూజిలాండ్ హైకమీషనర్, క్రొత్తగా చేరిన సభ్యులు మోహన్, జోగీ "కదలి నుండి గగనానికి" వేసే మా యాత్ర దిగ్విజయం కావాలని కోరుతూ కట్టిన స్వాగత తోరణాలు కనిపిస్తున్నాయి. మా ప్రయాణమార్గంలో ముందు ముందు మా యాత్రలోఉండే కష్టాల్ని అవి మాకు గుర్తుచేస్తున్నాయి. పేమా మింగ్మా మా రాకకోసం చాలా కాలం నిరీక్షిస్తూ విసిగి వెళ్ళారేమో.

[22-9-77]

బి. జి. నేనూ పర్వత ప్రాంత దృశ్యాలను చిత్రీకరించవలసి ఉంది. రోడ్డు ప్రయాణం చేస్తున్న మాతో పేమా కూడా ఉన్నాడు. ఉదయం ఎనిమిది గంటలకే మూడు జెట్ నావలూ హరిద్వారం చేరటానికి బయలుదేరాయి. మేము ముగ్గురం బుషికేశ్‌లో "ముని ఇరేతి" అనేచోట ఆగాము.

[ఇంకా వుంది]

స్థానంవారి సమయస్ఫూర్తి

ఒకసారి సారంగధర నాటకంలో సారంగ పాత్రధారుకు తను చెప్పవలసిన డైలాగు మరచిపోయాడు అతని ప్రక్కనే ఉన్న స్థానంవారు సమయస్ఫూర్తితో ప్రేక్షకులకు అవిషయం తెలియకుండా ఉండేందుకు రకరకాల వోయలాలికిస్తూ చిలిపిగా నవ్వుతూ అక్కడికే ఓ డైలాగ్ రహస్యంగా అందించారు.

అయినా సారంగధరుడికి డెలాగ్ గుర్తురాక "నా పావురం. నాపావురం-నాపావురం" అంటూ అరిగిన రికార్డులా అరుస్తున్నాడు

ఇక లాభంలేదని అర్థం చేసుకున్న స్థానం వారు (చిత్రాంగి) "నీకు పావురమేగా సాంగా కావలసింది! ఇలా స్టా అంతఃపురం లోకిరా! .... ఇస్తాను!" అంటూ చెయ్యిపట్టి బల వంతంగా లీసుకుపోయారట

ఒకసారి స్థానంవారు ఒక పల్లెటూరిలో నాటకం ప్రదర్శించడానికి వెళ్ళారు. ఆయనకు మేకప్ చేసుకోడానికి ఒకరింట్లో గది ఇచ్చారు. స్థానంవారు వారి మేకప్ వారే చేసుకునే అలవాటు. ఆయన ఆరోజు మేకప్ తనకు తానే చేసుకుని చాలా ముందుగా సిద్ధమై ఆ యింటి వరండాలో ఏకసక్రతో విసురుకుంటూ తిరుగుతున్నారట గాలికోసం.

ఇంతలో ఒక ముసలి ముత్తయిదువు స్థానం వారిని బస్తీ నుంచి వచ్చిన ఆ యింటి వారి బంధువై వుంటుందని అరించి "మా యింట్లో పెళ్ళమ్మా! లెల్లవారు రూమున లగ్నం తప్పక భోజనానికి రావాలి-శ్రమ అనుకోరుగా!" అందిట నుదుట కుంకుమ బొట్టుపెట్టి.

రసాభాసం కాకుండా ఉండాలని స్థానంవారు "అలాగేనమ్మా" అన్నారట సమయస్ఫూర్తిగా తనెవరో తెలియనీయకుండా.

నాటకాల్లో సమయస్ఫూర్తితో నటించటమేకాదు ప్రేక్షకుల్ని గిలిగింతలు పెట్టేట్టు కొత్త కొత్త డైలాగులు అప్పటికప్పుడు అనువుగా చెప్పటంలో స్థానం వారిది అందేవేసిన చేయి.

ఒకసారి చింతామణి నాటకంలో చింతామణి తల్లి శ్రీహరి పాత్రధారి కూడా మగవారే. ఆయనే ప్రముఖ నటుడు గుండికోట జోగినాథంగారు. చింతామణి పాత్రధారి శ్రీ స్థానంవారు. ఇద్దరు ఒకరిని మించి మరొకరు

డాక్టర్ కబుర్లు

ఆహార విధానాలు — రోగాలు — 1

గత వారం రేచీకటిని గురించి తెలుసుకున్నాం.

ఈ వారం ఆహార విధానాం ప్రభావాలు రోగం రావడానికి ఎంత వరకు దోహదం చేస్తాయోచారిత్రాత్మకంగా పరిశీలిస్తే దాదాపు 100 సం.ల క్రితమే రోగ కారకక్రిములు చాలామటుకు కనుగొనబడటం, అయా క్రిములు నిర్ణీత రోగాలను మాత్రమే కలుగ చేస్తాయని నిర్ధారణగా తెలియజేయడం జరిగింది.

ఆహారానికీ, రోగాలకీగలసంబంధం దాదాపు 60 సం.ల క్రితందాకా ఆంగ్లేయ వైద్య విధానాలలో తెలుపబడలేదంటే అన్నీ రంగాల లోను ముందంజ వేసిన శాస్త్రం ఈ విషయానికిగాను తగినంత శ్రద్ధ చూపలేదనే చెప్పవలసి ఉంది.

మన సాంప్రదాయక, దేశీయ వైద్య విధానం అయిన ఆయుర్వేద శాస్త్రంలో చరక, సుశ్రూత, వాగ్భట్ట మొదలయిన వారి సంకలనాలలో ఆహార విహారాదులు ప్రతి రోగ వర్ణనలోను ప్రధమస్థానం వహించాయి.

రోగాల కారణాలు తెలుసుకోవడానికి గాని, రోగాన్ని కనిపెట్టడానికిగాని ఏ విధమైన సదుపాయమూ లేని రోజుల్లోనే ఆహారానికి రోగాలకీ సంబంధం కలిగించిన ఘనత మన ఆయుర్వేద శాస్త్రానికి మాత్రమే దక్కడం మనం గర్వించ దగ్గ విషయం. విదేశాలలో గత 60 ఏండ్ల నుంచీ మాత్రమే ఆహారానికీ, రోగాలకీ సంబంధం ఏర్పరచబడింది.

గత కాలంలో ఆహార లోపం వల్ల వచ్చే రోగాలు, హార్మోన్ల లోపం వల్ల వచ్చేరోగాలు అని చెప్పబడ్డాయి. కాలక్రమేణా ఈ రెండింటివల్ల ఏర్పడే రోగాలు శరీరంలో జరిగే శారీరక — రసాయనిక సంగ్రామ ఫలితం గానే వస్తాయని శాస్త్రజ్ఞులు తేల్చి చెప్పారు.

ఆహార పదార్థాల జీర్ణ శక్తి, ఉపయోగం మొదలయినవన్నీ హార్మోనుల పనితనంమీద ఆధారపడి ఉంటాయి.

ఇలా హార్మోనుల వల్ల ఏర్పడే రసాయనిక చర్యల వల్ల శారీరక నిర్మాణంలో మార్పు లేర్పడటం, తద్వారా వివిధభాగాల పనితనంలో మార్పులవస్తాయి. బాహాటంగా మనం చూడగల రోగ లక్షణాలు పై చర్యల ప్రభావాన్నమనరించి మాత్రమే ఉంటాయని నిరూపించబడింది.

ఇలా బయోకెమికల్ కారణాల వల్ల ఏర్పడే రోగాల లక్షణాలు కొంత కాల వ్యవధి తర్వాతనే బహిర్గతం అవుతాయి. కాలక్రమేణా ఇలా జరిగే మార్పుల వల్ల రాగల రోగాలకి గాను ఒక ప్రత్యేక విభాగమే సృష్టించబడింది. దీనికి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ పెథాలజీ అని పేరు.

వైద్య విజ్ఞానంలోపైన చెప్పిన విషయాలు ఒక పెద్ద విప్లవాన్నే సృష్టించాయని చెప్పవలసి ఉంది. ఆహార విషయాలకిగాను తగినంత శ్రద్ధ చూపడం వల్ల మాత్రమే కొన్ని రోగాలను నయంచేయగలమనే నిజం అప్పుడు అందరికీ తెలియవచ్చింది.

రోగనివారణకి కేవలం మందులుమాత్రమే చాలవనీ ఆహార విషయాలను కూడా అదే శ్రద్ధతోగమనించాలని మాడర్ సైంటిస్టులు అప్పుడుగాని అంగీకరించలేదు.

- డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

యుద్ధకాండ

మామిడిపూల పద్మనాభస్వామి

14 వ సర్గ

నయశగంధర్వ మహోరగేభ్యో
భయంన సంధ్యే పరగోప్తమేత్యాః
కథంను రామాద్భవితా భయంనో
నిరేంద్రపుత్రాత్మ మరేః దాచిత్ 8

యక్షగంధర్వ గరుడోరగాదుల వల్లనైనా యుద్ధములో మనకు ఏలాటిభయమూ లేదంటే ఒక రాచబిడ్డన రాముడివల్ల ఏ నాడైనా ఎలాటిభయమైనా ఎలా వస్తుంది?

ప్రహస్తవాక్యం త్వహితం నిశమ్య
విభీషణో రాజహితాయకాంక్షీ
తరోమహాత్మా వచనంబభాషే
ధర్మార్థకామోపమ నివిషబుద్ధిః 9

సేనాపతి నాయిలోనేకాక సహజతామస స్వభావముతో ప్రహస్తుడన్నది అపత్కరం. అదిగ్రహించి తిరిగి విభీషణుడు ధర్మార్థకామాలను సమన్వయించుకుని అనుసరించే సద్బుద్ధికల వాడు, రాజక్షేమంకోరేవాడున్నూ నుకు అదికాదని ఇలాగన్నాడు.

(అర్థమర్థాఘవద్భు)
ప్రహస్తనిదాజాత మహోదరశ్చ
త్వం కుంభకర్ణశ్చ యథార్థజాతః
ప్రతిక్రమం ప్రతితన్నశక్యం
యథాగతిస్స్వర్గ మధర్మబుద్ధేః 10

ప్రహస్తా! రామున్ణిగురించి ఇప్పటి వరకు తెలిసినదానికిబట్టి సుప్పు మాత్రమేకాదు. మనరాజు కుంభకర్ణుడు మహోదరుడు. ఎవరైనాసరే... సారంగాలా నూలాడాలి అలాచేస్తాము ఇలాచేస్తాము అని అనడం రాముణి జయిస్తామనడం ఏలాటిదంటే అధర్మ పద్ధతి నాలోచించి ప్రవర్తించేవాడు స్వర్గమును చేరుతాడన్నటేఉంది.

(అధర్మవర్తనుడు నరకానికితప్ప స్వర్గానికెళ్లడం ఎన్నడూ కానిపని. అలాగే రాముణ్ణిజయించి ప్రాణాలతో బ్రతికి ఉంటామనేదిన్ని.)

[సశేషం]



ఎంత పరిమళమోయి ఈ తోటపూలు

కృష్ణా రచయితల సంరంభం

అదిగో దివిసీమ

కవి పండిత మండిత కృష్ణా మండలంలో అది బంగరు వంట సీమ. ఇచట క్షేత్రయ్య పదసౌరభం గుబాళించింది. ఇచట సిద్ధేంద్ర యోగి తపస్సు ఫలించి కూచిపూడి గజ్జె కట్టింది. ఆగజ్జెల మ్రోత దిగంతాలకు వ్యాపించింది.

జులై 10, 11 లలో తెలుగుసరస్వతి దివిసీమకు తరలి వచ్చింది. లవనిగడ్డ గాంధి క్షేత్రంలో తనముద్దుబిడ్డలను ప్రేమతో పలుకరించింది. తన చరణాలను నానా వర్ణసుమాలతో అభిషిక్తం చేసే బిడ్డలను ఆశీర్వదించింది. తనను మరచి పోయారనుకుంది ఇన్నాళ్లూ. ఏ మురళీగానం వీరి చెవుల సోకిందో కదా. ఈ సాహితీ బృందావన దివ్యసీమకు గోపికలై పరుగులు తీశారు. తనపై ఎంతప్రేమ ఆ మధుర భావంతో ఆమె పులకించి పోయింది.

కృష్ణాజిల్లా తెలుగు రచయితల ఐదవ మహాసభలకు ఆస్థాన కవి డాక్టర్ దాశరథి ప్రారంభోత్సవం చేశారు. ఇందులో కవులు, పండితులు, రచయితలు, రచయిత్రులు, సాహితీ విమర్శకులు రాని వాళ్ళు చాలామంది వున్నా విశేషంగా పాల్గొన్నారు. సదస్సులు అటు సాహితీ ప్రియులనేగాక ఇటు సామాన్యులను సైతం ఆకర్షించాయి.

శ్రీ పైడిపాటి సుబ్బరామశాస్త్రి అధ్యక్షతన సంప్రదాయ సాహిత్య సదస్సు జరిగింది. సంప్రదాయ సాహిత్యమార్గాన్ని కొందరయినా అనుసరించకపోతే ప్రాచీన కావ్యాలు మన ప్రదర్శన శాలలను చేరుకుంటాయనీ, అది మన సంస్కృతిని ధ్వంసం చేసుకోవడమే అవుతుందని వక్తలు పేర్కొన్నారు.

బాలసాహిత్య సదస్సు నిజంగానే శ్రోతలను బాల ప్రపంచంలోకి తీసుకు వెళ్ళింది. సభాధ్యక్షుడు 'బాలబంధు' శ్రీ టి. వి. నరసింహారావు తన పాటలతో, మాటలతో చిన్నారి బాలుడై నవ్వుల పువ్వులు కురిపించాడు. పాటశాలల్లో నీతి బోధలవసరమని శ్రీ సోమంచి రామం హెచ్చరించారు. అతిగా దండించడం వల్లనే ఎక్కువమంది నేరస్థులుగా మారుతున్నారని శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం అభిప్రాయపడ్డారు.

డాక్టర్ తెన్నేటి లత అధ్యక్షతన జరిగిన మినీకథా సమ్మేళనంలో రచయితలు, రచయిత్రులు స్వీయకథా పఠనం చేశారు.

11వ తేదీ ఉదయం డాక్టర్ త్రివుర నేని వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన కవితా సదస్సులో వక్తల ఉపన్యాసాల దోరణి కొంచెం వేదిగావుంది. కావ్యాత్మ వీదేవే అంశంపై ప్రాచీన అలంకారికుల నుండి వర్చ పొగుతూనేవుంది. అనుభూతి లేని నిబద్ధత మనమును కదిలించలేదనీ, నిబద్ధత లేని అనుభూతి నిష్ప్రయోజనమనీ శ్రీ అడ్డేపల్లి రామమోహనరావు అన్నారు. "వస్తువే కావ్యాత్మ" అని శ్రీ టి. ఎల్. కాంతారావు పేర్కొన్నారు.

సంఘర్షణ భావన సంబంధమైనదనీ, ఆరంభావస్థను స్పృశించడమే కవిధ్యేయమనీ డాక్టర్ మిరియాల రామకృష్ణ అన్నారు. మినీకవితపై శ్రీ రావి రంగారావు ఈ తరం కవులపై శ్రీ శ్రీ ప్రభావం అల్పఅంశంపై శ్రీమతి కే. నిత్యల చక్కగా ఉపన్యసించారు.

అనంతరం తిరువతి వేంకట కవుల సాహితీ సేవపై శ్రీ బండ్రాల మహాతి శంకర్ శ్రీ జి. వి. సుబ్రహ్మణ్యం శ్రవణానందకరంగా ఉపన్యసించారు. సహృదయులోకాన్ని సృష్టించిన ఖ్యాతి తిరువతి వేంకట కవులకే దక్కుతుందని శ్రీ సుబ్రహ్మణ్యం వారికి నివాళులర్పించారు.

అలుపు వాళ్ళు వివరించవలసిన పాడంతో ఆరోజు సాయంత్రం శ్రీ కర్నాటి లక్ష్మీనరసయ్య అధ్యక్షతన రూపక కథ నవలా సదస్సు జరిపించేశారు. ప్రతి పట్టణంలో ప్రేక్షక సంమాలు ఏర్పాటు చేసుకొని నాటక కళను ప్రోత్సహించాలని శ్రీ కర్నాటి సూచించారు. అవాంఛనీయ పరిస్థితులలో కథారచయితలు రచనలు చేయవలసి వస్తోందని శ్రీ విహారి ఆవేదన పడ్డారు. నాట్యావధాన ప్రక్రియపై శ్రీస్వర్ణ రాజ హనుమంతరావు ఉపన్యాసంగంగా ప్రవాహంలా సాగింది.

శ్రీ ఆంధ్ర అధ్యక్షతన జరిగిన కవి సమ్మేళనంతో సాహితీ సమారాధనోత్సవాలు సమాప్త మయ్యాయి.

సాధించింది ఏమిటి ?

ఈ మహాసభల నిర్వహణ వల్ల సాధించేమిటి? అనే ప్రశ్న చాలామందికి కలగడం సహజం. ఇంతమంది ఒకచోట కలుసుకొని సాహితీ చర్చ జరపడమే ఒక ప్రయోజనం. ఒకరి అభిప్రాయాలతో మరొకరు ఏకీభవించకపోవచ్చు. అయినా అందరి గమ్యం ఒకటేనని ఈ మహాసభలు చాటి చెప్పాయి. అదే సామాజిక చైతన్యం.

"కదిలేదీ కదిలించేదీ
మారేదీ మార్పించేదీ
పాడేదీ పాడించేదీ
పెనునిద్దుర వదిలించేదీ
మనుమమురందుకు పొగిలించేదీ
పరిపూర్ణమ్ము బ్రతుకిచ్చేదీ".

అన్న మహాకవి శ్రీ శ్రీ పలుకులే నేటికీ మార్మోగిస్తున్నాయి.

మినీకథా ప్రదర్శన, మినీకవితా ప్రదర్శన అందరినీ ఆకర్షించాయి. అలోచనల రేకెత్తించాయి. చావూ—పుట్టుక అనే శ్రీ శ్రీ మినీ కథ విస్మయాన్ని అంతం చేయలేని చాటుతుంది.

కొడవటిగంటి కుటుంబరావు 'ఫారిన్ కొలాబరేషన్' విదేశాల దోపిడీని వర్ణించిన చక్కని కథ.

నిర్మాణమైన భారతీయ సమాజం కనిపిస్తుంది 'వీర్యం' మినీకవి కవితా బండికలో.

ప్రతీకలలో తయిని అనుభూతులను మిగిల్చింది అవనిగడ్డ గాంధీక్షేత్రం.

ఒకనాటి నధిలో ఆర్డర్‌లీలీ కమ్మని కంటంలో మ్రోగిందీపాట— అదే. వింధాం.

"ఎంతదక్కనిదోయి ఈతెలుగు తోట ఎంతపరిమళమోయి ఈ తోటపూలు".

నిర్వాహకులు 'పెద్ద' రచయితలను తోడ్కొని రాగలిగితే యీ సభలు యింకా రక్తి కట్టేవి.

— మధుర

తేటలు

చాట్రాయిలవసరాలు

అర్యా! కృష్ణాజిల్లా పిస్సన్న పేట తాలూకాలో చాట్రాయి చాలా ముఖ్యమైనగ్రామం. చుట్టూ పదిగ్రామాలకు కేంద్రంగాఉన్న యిక్కడ మూడు బియ్యంమిల్లులూ, ఒక సూనిషిల్లా సినిమాహాలు ఉన్నాయి ప్రతిరోజూ సుమారు 25వేల రూపాయల వ్యాపారం జరిగే యీ ప్రదేశంలో బ్యాంకు చాలా అవసరం. సన్నకారుపైతులకు బలహీనవర్గాలకు ఋణాలకు విస్సన్నపేట పోవాలి. ఎప్పుడో ఎ. సి. సుబ్బారెడ్డి కాలంలో శంకుస్థాపనచేసిన పనులు అనుపత్రి అలాగే ఉండిపోయింది. 6 7, తరగతులలో 60 మంది చొప్పున ఉన్న ప్రాథమికోన్నత పాఠశాలలో మరొక షెడ్డూ. ఉన్నత పాఠశాలకూడా అవసరం. మధ్యతరగతి బలహీన వర్గాలు ఉద్యోగులపిల్లలను హైస్కూలకు పంపాలంటే 7 మైళ్ల దూరం వెళ్లాలి. ఈ గ్రామానికి పై సౌకర్యాలు కలిగితే ప్రక్కనున్న గ్రామాలుకూడా యీ సౌకర్యాలు పొందుతాయని ప్రజలు భావిస్తున్నారు.

—దెందుకూరి,దుర్గాప్రసాద్,చాట్రాయి. (కృష్ణా)521221

మంచినీరు

అర్యా! గుడివాడ పట్టణంలో మంచినీటి సరఫరా సరిపోక పౌరులు చాలా భాధపడుతున్నారు. ఎంబోడబ్బు ఖర్చుపెట్టి వేయించుకున్న మంచినీటి పంపులవల్ల ప్రయోజనము కలుగుట లేదు.

—బివిరిశెట్టి చిదంబరరావు. 3—216. తిలక్ రోడ్డు. గుడివాడ (కృష్ణా)

క్షౌరవృత్తికి ప్రోత్సాహం

అర్యా! క్షౌరవృత్తిదారులకు జీవన స్థితి మెరుగుకు బ్యాంకుల కృషి ఉండాలి ఆర్థిక కోర్పాటు పథకాల ద్వారా క్షౌరవృత్తిదారులకు ఆర్థిక స్థితిగతులు మెరుగుపరచటానికి బ్యాంకులు ప్రధానపాత్రవహించాలి. అవసరాలకు సకాలంలో ఋణాలు అందజేసే సంస్థలున్నాయనే విషయాన్ని క్షౌరవృత్తిదారులకు తెలియజేయాలి అని ప్రభుత్వాన్ని కోరుచున్నాము. క్షౌరవృత్తిదారులకిస్తే ఋణాలపై వడ్డీని తగ్గించాలి. దానితోపాటు ఋణనిబంధనలను సడలించాలి అని ప్రభుత్వము వారికి మనవి చేయుచున్నాము.

—అద్దేపల్లి కోటేశ్వరరావు. ఇతరులు. మెయిన్ బజారు. మంగళగిరి(గుంటూరు)

వన్ వే అవసరం

అర్యా! విస్సన్నపేటలో శ్రీనివాస మహల్ కార్నర్‌లోనూ. ఆంజనేయ స్వామిగుడి కార్నర్‌లోనూ ప్రతిరోజూ ఐదారుసార్లైనా వాహనాలు ఎదురు కావడం, ఖాళీలేక బేక్ చేసుకుని సర్దుకోవడం, ఆ సందర్భాలలో డ్రైవర్లకు మర్యాదలుజరుగుతుంటాయి. శిథిలయం ప్రక్కగుండా చెరువు ప్రక్కనుండి ఉన్న రోడ్డును బాగుచేసి వన్ వే యేర్పాటుచేసుతుంటే వాహనాల రద్దీ తగ్గిపోతుంది. ఈ యిరుకు వీధుల్లో రద్దీని తగ్గించి కాలహరణం లేకుండా ముందుకు వాహనాలు పోవాలంటే ఇలా వన్ వే యేర్పాటు చేయాలి.

—దెందుకూరి,దుర్గాప్రసాద్,చాట్రాయి (కృష్ణా) 521221

కండక్ట్రెస్ పోస్టులు భర్తీ చేయాలి

అర్యా! కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయములో పనిచేయు ఉద్యోగులు మరణించినగాని, పదవీ విరమణ చేసినగాని ఏర్పడిన ఖాళీలు, తిరిగి భర్తీ జరుగుట అగుచున్న విషయము అందరికి తెలిసినది.

కాని మన రాష్ట్ర ప్రభుత్వము ప్రాథమిక పాటశాలలో నున్న కండక్ట్రెస్ పోస్టులు భర్తీ చేయరాదని ఉత్తర్వు చేసినది.

ప్రభుత్వ ప్రతి కార్యాలయములోను, ఉన్నత పాటశాలలు మొదలు కళాశాలలోను అటెండర్లు, వాచ్‌మెన్లు తదితర నాల్గవ తరగతి ఉద్యోగులు ఉండగా, ప్రాథమిక పాటశాలలోని ఈ పోస్టులు ప్రభుత్వమునకు భారమగుచున్నవి.

ప్రతి పాటశాలకు కండక్ట్రెస్ పోస్టులు నియమించే శక్తి ప్రభుత్వమునకు లేకున్నదో, 5 లేక అంతకు మించిన ఉపాధ్యాయులుగల పాటశాలలకు, మధ్యాహ్న భోజన కేంద్రములుగా ఉన్న పాటశాలలకు ఈ పోస్టులు మంజూరు చేయవలయునని ప్రభుత్వమునకు మనవి చేసుకొనుచున్నాను.

పి. అబ్దుల్ జబ్బార్, ఉపాధ్యక్షుడు. రాష్ట్ర జాతీయ ఉపాధ్యాయ సరిషత్ 10—110 బెపారినీధి, జమ్మలమడుగు (కడప)

ఆయుర్వేద సుభాషితాలు

(గతసంచిక తరువాయి)

భల్లాతకః కషాయోష్ణః
శుక్రకృత్ మధురో లఘుః!
వాత శ్లేష్మో దరనాహ—
కుష్ఠార్శో గ్రహణీ గదాన్!!
హంతి గుల్మ జ్వర శ్విత్ర—
మస్నో మాంధ్య క్రిమి వ్రణాన్!
(భావ ప్రకాశము)

జీడి గింజ వగరుగా, రేపిగా వుంటుంది. వేడి చేస్తుంది. శుక్ర వృద్ధిని చేస్తుంది. తేలికగా జీర్ణమవుతుంది. వాతం, కఫలం, కడుపులో వాపు, ఉబ్బరం, కుష్ఠం, మొలలు, చాల రోజులుగా బాధించు జేది, కడుపులో నేర్పడు ఒక విధమైన బల్ల, జ్వరం, బొల్లి, అజీర్ణం, కడుపులో క్రిములు, వ్రణం వీనిని పోగొడుతుంది.

లోధ్రో గ్రాహి లఘుః శీతః
చక్షుష్యః కఫపిత్తనుత్!
కషాయో రక్త పిత్తాస్రగ్—
జ్వరాతీ సార శోథహ్రుత్"
(భావ ప్రకాశము)

లొద్దుగు—వలుపగా పొళ్ళు కులాన్ని గట్టి పరుస్తుంది. తేలికగా జీర్ణమవుతుంది. చలవ చేస్తుంది. కండ్లకు మేలుచేస్తుంది. కఫం, పిత్తం వీనిని హరిస్తుంది, వగరు రసం గలది. శరీరంలోని రంధ్రాలనుండి రక్తం స్రవించుట, రక్త దోషం, జ్వరం, బేది, నాపు వీనిని పోగొడుతుంది.

తాంబూల పత్రం తిక్తోష్ణం
కటు పిత్త ప్రకోపణమ్!
సుగంధి హితదం స్వర్యం
తిక్తం వాత కఫాపహమ్!!
(సుశ్రుత సంహిత)

తమలపాకు తిక్తరసమై నది. వేడిచేస్తుంది. కారంగా చేదుగా వుంటుంది. పిత్తాన్నెక్కువ చేస్తుంది. సుగంధము గలది. నోటికి లేటదనాన్ని కలిగిస్తుంది. కంటస్వరానికి మేలు చేస్తుంది. వాత కఫాలను హరిస్తుంది.

[సశేషం]

—ఆయుర్వేది 'రోమజీ' శ్రీ రాజరాజేశ్వరశర్మ. విజయవాడ

దినఫలం

19-7-1982 సోమవారం
శక సం. 1904 ఆషాఢం- 28

* మేషం : ధనలబ్ధికి, సభాగౌరవానికి వ్యాపారంలో అనుకూలతకు పత్రికా ప్రకటనకు. లావాదేవీలలో అనుకూలతకు అనువైన దినం.
* వృషభం అన్నిముఖ్యరంగాలలో సర్వానుకూలత చేకూరగల దినం. వ్యాపారం బాగాసాగేదినం. కొందరకు సుఖాశాంతులకు ప్రయాణానుకూలతకు కొందరకు ఉత్తమదినమే.
* మిధునం వస్తువులు పోగొట్టుకొంటారేమో జాగ్రత్త. ఉద్యోగంలో ఎంత జాగ్రత్తగాఉంటే అంత మేలు కొందరకు రాజకీయంగా మేలుజయగుతుంది.
* కర్కాటకం : సాయంకాలానికి ఒకానొక మేలు సంభవం. కొందరకు రాజకీయంగా తలచినట్లు జరిగేఅవకాశమున్నది.
* సింహం : ఆరోగ్యలోపం కొందరకు ఏర్పడుతుంది. కొందరకు రక్తపు పోటుచే బాధకలిగే అవకాశమున్నది. మరికొందరకు ప్రయాణంచేయవలసి రావచ్చు.
* కన్య : ఉద్యోగంలో అనుకూల వాతావరణం ఏర్పడేఅవకాశంఉన్నది. క్రమప్రకారం మీ నిర్దిష్ట కార్యక్రమం కొనసాగుతుంది
* తుల అయిదోజు వృద్ధిచెందేదినం, సాహిత్యరంగంలో సదవకాశాలు లభించేదినమే. విలువగల వస్తువేకరణకు అవకాశంకూడా లేకపోలేదు.
* వృశ్చికం ధనదాయం చేకూరే దినం అప్రయత్నంగా అదాయానంతవం క్రియావిక్రయాలలో కూడా లాభ సంపాదనకు యోగ్యతగలదు.
* ధనుస్సు అప్రయత్నంగా ధనలబ్ధికి, ప్రయోజనకరమైన విషయాలలో మేలు జరుగుతుంది సూతనవిషయాలలో జాగ్యం కలుగజేసుకోగలరు.
* మకరం మిత్రులవలన ఒకానొక మేలు సమకూరేమార్గంఉన్నది సులభంగా ధనాదాయానికి రాజకీయంగా మేలుజరుగుటకు అవకాశంగల దినం.
* కుంభం అంచనాప్రకారమే మీ కార్యక్రమం జరిగిపోతుంది అప్రయత్న ధనలబ్ధికికూడా అవకాశంగల దినం. విలువగలవస్తువులు కొనుగోలు చేయగలరు
* మీనం ప్రయాణాల్లో జాగ్రత్త వహించటం రాజకీయంగా ప్రయత్నాలకుదిగటం అవసరాలకు కావలసినంతధనం సమకూరుతుంది. మిత్రసహాయం లభించేదినమే.

విద్వాన్ కోటపత్యాంగయ్యశాస్త్రి

పాఠకులకు మనవి

నాకు నచ్చిన సన్నివేశం అన్నప్రేక్షకాభిప్రాయ సినిమా శీర్షికను ప్రారంభిస్తాము. అంటే ప్రేక్షకుల తీర్పు ప్రస్తుతానికిలిపివేస్తున్నాము. మళ్లీ ప్రకటన వెలువడేటంత వరకు ప్రేక్షకుల తీర్పు క

గ్రంథ సమీక్ష

సమాలోచన

(అధునికాంధ్ర సాహిత్య ప్రక్రియలపై సమీక్ష, సంపాదకుడు. డా. జి. వి. సుబ్రహ్మణ్యం, వెల రు. 9—00లు. ప్రతులకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కళాభవన్, సైఫాబాద్, హైదరాబాద్—500 004).

ఇందులో మొత్తం పదిహేను వ్యాసాలున్నాయి. నేటి సాహిత్యం, సామాజిక స్పృహ అర్. ఎస్. సుదర్శనం, నేటి సాహిత్య విమర్శ ప్రమాణాల స్థాయి డా. దివాకర్ల వెంకటావధాని, పరిశోధన—పరమార్థ పరిశోధన డా కొత్తపల్లి వీరభద్రరావు, సాహిత్య భాష— వ్యవహార భాష డా. బూదరాజు రాధాకృష్ణ, నేటి పద్య రచన దాని భవితవ్యమూ మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, నవన కవిత— ప్రయోగ వైవిధ్యం అరుంధతి, 20 ఏండ్ల తెలుగు కవిత్వంలో భావకవితా చ్ఛాయలు డా. నాయని కృష్ణకుమారి, నేటి తెలుగు కవితలో తిరుగుబాటు దోరణులు డా. కె. కె. రంగనాథాచార్యులు, ప్రజా కవిత—పాట ఎల్లోరా, ఆధునిక కవితలదాహం, ప్రదానం డా. ఇలపావులూరి రంగారావు, నవన మహిళ డా. జి. లలిత, తెలుగు నవల— ప్రవాహాలు, ప్రయోగాలూ అక్కిరాజు రమాపతిరావు, నేటి కథ, వాస్తవికత, భావ దనం మధురాంతకం రాజారాం, నాటక రచన క్రొత్త ప్రయోగాలు డా. పి. వి రమణ, సాహిత్య అకాడమీ బహుమానాలు పొందిన గ్రంథాలు ఒక సమీక్ష డా. జి. వి. సుబ్రహ్మణ్యం గారలు రచించారు.

ఈ వ్యాసం సంకలనానికి డా.జి. వి. సుబ్రహ్మణ్యగారు సమితాలమయిన సంపాదకత్వ పీఠికను సమర్పిస్తూ వ్యాసాలన్నింటినీ, స్థూలంగా సమీక్షించడం జరిగింది. సమర్థ పీఠికకి మూడు సోపానాలను వారు పీఠికలో పేర్కొన్నారు. మొదటిది గతి తార్కిక భౌతిక వాదం. రెండవది మానవతా వాదం, మూడవది ఆధ్యాత్మిక వాదం, ఈ మూడ్పేటి స్వరూపమే ఆధునిక జీవన సిద్ధాంతమని, వారి అభిప్రాయం. ప్రపంచంలో నడవడమే నేటి మన ఆధునిక కళ, ప్రపంచాన్ని మనతో కదిపించటం ఆధునికత అనుకోటానికి మరోతరం రావాలి అనే వారి ఆకాంక్షలో యదార్థం ఉంది.

వదర్శనంగలిగి సాహిత్యంలో సామాజిక స్పృహ అనే అంశాన్ని వారి దృక్పథంలోంచి వివరించారు. రచన రచయిత యొక్క హృదయం, నరాలు, సంస్కారం, మంచిచెడ్డ వివేకం అని, చిలక పలుకుల్లాంటి పాడని తీర్మానం చేశారు సుదర్శనంగారు. మనుష్యుల చైతన్యం కాదు వారి సత్తావు నిర్ణయిస్తుంది. వారి సామాజిక సత్తాయే వారి చైతన్యాన్ని నిర్ణయిస్తుంది అని విశ్వసిస్తే మానవ హృదయం, నరాలు. సంస్కారం కూడా ఈ సామాజిక సత్తామీదే ఆధారపడి ఉంటాయి. రచయిత, రాజకీయవాది కథ రూపా సమాజంలోని వ్యక్తులే. ఆలోచనాశక్తి మనుషుల రచన. క్రియాశీలక స్పృహ రాజకీయం. మానవతా జాతి పులోగిసున దృష్ట్యా ఈ రెండూ ఏకమయితే దోషం లేదు కదా!

దివాకర్లవారి వ్యాసం పరీక్షకు వెళ్లే విద్యార్థి గబ గబా చూసుకునేందుకు పనికి వచ్చే నోట్సులా ఉంది. తిప్పు పాత మాటలు అప్పదివాకర్లవారు కొత్తగా చెప్పింది అక్షరం లేదు పరిశోధన పరవాగార్థం పరిశోధనకి వ్యాసంలో వీరభద్రరావుగారు పరిశోధకుని, ఉండవ ఎన యదార్థత, క్రమబద్ధత తర్కబద్ధ వివరణ, చిత్తశుద్ధి, పులమండ వ్యాపారం లేకపోవడం, సైలి విషయంలో జాగ్రత్తలు మొదలైన అంశాల మీద వరాత్మకంగా చర్చించారు. సాహిత్య భాష వ్యవహార భాష వివ్యాసంలో బూదరాజు రాధాకృష్ణగారు గ్రాంథిక వ్యవహారిక భాషలకు గల తారతమ్యాలు, కావ్య భాషకు, వ్యవహార భాషకు గల కించిద్భేదం జీవవ్యాప్తి కావ్య భాషగా ప్రకాశిస్తున్నది. విధం వివరించారు. ఉచ్చారణకు, రాతకు గల సారాన్ని దగ్గరకు కూడా వివరించి శబ్దాలు కాల క్రమంలో పొందిన పరిణామం. వాటి జీవ లక్షణం వివరించారు. ప్రాచీన భాషకు లక్షణ నిర్ణయం చేసి వ్యాకరణ గ్రంథాలు రాసినంత సులభంగా ఆధునిక పరిణామ శీలమయిన వ్యవహార భాషను వ్రాయడం సులభ సాధ్యం కానేకాదు. అందువల్ల ఆధునిక భాషా వ్యాకరణాలు ఎప్పుడూ అసమగ్రంగానే ఉంటాయి. వ్యక్త భాషా విషయంలో తప్ప అంటే వ్యవహార దూరమైన భాషావిషయంలోతప్ప సమగ్ర వ్యాకరణగ్రంథ నిర్మాణం అసాధ్యం. గ్రంథమో సూత్రమో రాయవంత మాత్రాన వ్యాకరణమే రేపను కోవటం వెర్రి అని కంటోక్తిగా చెప్పారు.

ప్రజా సాహిత్యం తళలు ఎలా ఉండాలి?

వర్గిస్ వ్యాసాలు, వెల రు. 2—00లు ప్రతులకు 1. సృజన, హనుమకొండ—506 001. 2. బుక్ సెంటర్, 34 74 3, హైదరాబాదు 500 027

ఈ వ్యాస సంకలనంలో ప్రజా కళల స్వరూప స్వభావాలను చర్చించడం జరిగింది. ప్రజా రచయిత అలవరచుకొనవలసిన ప్రవర్తనను గురించి, ప్రజా సాహిత్యంలో పాటకున్న స్థానాన్ని గుర్తించి, నాట రాసే కవి తీసుకొనవలసిన జాగ్రత్తలను గురించి హెచ్చరించారు. నాటి కళను ప్రజల వద్దకు తీసుకుపోయే పద్ధతులను వివరించారు.

సామాజిక విప్లవంలో సాంస్కృతికి స్థానాన్నికున్న ప్రాధాన్యతను గుర్తించే ప్రతి పాటకుడూ విధిగా చదవవలసిన సంకలనం యిది.

టి ఎల్. కాంతారావు

అసియా గుండెల్లో బాకు

రచన : శ్రీ పరకాల పట్టాభిరామారావు, ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—4, పుటలు : 148, వెల రూ. 7—00.

సశ్చిమాసియా సమస్య, దాని పుట్టు పూర్వోత్తరాలు, అరబ్ ప్రజల వీరోచిత పోరాటాలు, సోవియెట్ రష్యా— శాంతికాముకత్వం, సశ్చిమాసియా దేశాల విముక్తి పోరాటానికి వారిచ్చే తోడ్పాటు, పెకింగ్ పాలకుల విచ్ఛిన్నకర దోరణులను బట్టబయలు చేస్తూ ఈ చిన్న పొత్తం ప్రచురించినట్లుగా చెప్పారు రచయిత . ఆ వివరాలు తెలుసుకోవాలంటే— ఈ పుస్తకం చదవవచ్చు.

నిజమైన ప్రవాదం

రచన : శ్రీ సీ. ఆర్. కృష్ణారావు, ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—4, పేజీలు 62, వెలలు రు. 3.50.

చైనా, అమెరికా, మిలిటరీ సర్వసహనా లేమిటి? 1950 ఫిబ్రవరి 14ని సోవియెట్ రష్యా— చైనాల స్నేహ, బాంధవ్య, పరస్పర సహాయ సంధిపై సంతకాలు చేసింది లాయాయటా ఆ రెండు దేశాల మధ్య సంబంధాలలో వచ్చిన మార్పులు, చైనా— అమెరికాల మధ్య సయోధ్య పెరగడానికి కారణాలు—దాని మూలాన రాగల మనుకొనే ప్రమాదాలను వివరిస్తూ విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారీ చిన్న పుస్తకాన్ని ప్రచురించారు.

అలీన విధానం

రచన : శ్రీ ఎస్. సిమోనియా, ప్రచురణ : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, విజయవాడ—4, పుటలు 72, వెల. రు. 3—00.

ప్రారంభ దినాలలో అలీ నోద్యమం ఎలా ఉండేది? సామ్రాజ్య వాదం— నయా వలస వాదం, ఈ ఉద్యమానికి శత్రువులెవరు ? దీని ఎడ పెకింగ్ దృక్పథం ఏమిటి ? వంటి వాటిపై సోవియెట్ రష్యా దృక్పథం తెలుసుకోవాలంటే ఈ పుస్తకం చదవవచ్చు.

—డాక్టర్ శివాజీ

పరిశీలనం

మెజీషియన్ ఆర్యల్

గాల్లోంచి రూపాయి నాణాలు, ఖాళీ చేతల్లోంచి రూపాయి నోట్లూ, నోట్ల కట్టలూ సృష్టించడం, బ్లేడులు మింగి దారంతో కలిపి దండగా తీయడం, చిన్న చేతి రుమాలును 4అడుగుల చేతికర్రగా మార్చడం,మంటల్లోంచి పావురాలు సృష్టించి మరుక్షణంలో మాయం చేయడం, భారతీయ తీర్థం, మాయా గోవు, వంటి అంశాలతో బాటు హిప్నాటిజంకు సంబంధించిన అంశాలుకూడా ప్రదర్శిస్తారు డా. ఆర్యల్. మైండ్ రీడింగ్ థాట్ ప్రిడిక్షన్, హెవీల్స్ ఆఫ్ రైటింగ్ వంటి అంశాలు ఎన్నో ఉంటుయ్ పేరి ప్రదర్శనలో. కళ్లకు గంతలుకట్టుకొని బోర్డుపై ప్రేక్షకులు వ్రాసేది చదవగలరు.

డా. ఆర్యల్ అనబడే ఈ మెజీషియన్ పూర్తి పేరు రామినేని లక్ష్మీ ప్రసాద్. ప్రస్తుతం స్టేట్ బ్యాంక్‌లో ఆఫీసరుగా పని చేస్తున్న నీరు పశు దైవ్యంలో నట్లభ్రదులు. పొన్నూరు తాలూకా పమిడివారి పాలెంవస్తులం. వీరు స్టేట్ బ్యాంకు వారి రకరకాల స్కీములు ప్రచారానికి కూడా ఇంద్రజాల ప్రదర్శన లిస్తున్నారు.

ఆర్యల్ చిన్నప్పటి నుండీ ఎన్నో నాటకాల్లో పాల్గొని బహుమతులందుకొన్నారు. నృత్యాన్ని మేళవించి ప్రేక్షక మనో రంజకంగా 'డైనీస్ రింగ్స్' అనే అంశాన్ని ప్రదర్శించి, మెజీషియన్స్‌లోనే, మెప్పు పొందిన మెచ్యూర్ అయిన అమెచ్యూర్' మెజీషియన్ డా. ఆర్యల్. "ఆర్యల్. . . ఆర్యల్" అనే పూర్తి పదాన్ని వాడుతూ ఏరతో ఎంతో హాస్యయుతమైన సంభాషణలతో ప్రేక్షకులను విభ్రాంతుల్ని చేస్తారు.

ఇటీవల మ్యాక్ అంటే ఏమిటి అని ఆకాశవాణిలో మాట్లాడుతూ, నృత్యం చేస్తూ ఇంద్రజాలం ప్రదర్శించడం తన ప్రత్యేకత అనీ, పూర్తిగా గోగియా పాషా ఈ విధంగా ప్రదర్శించేవారని తెలియజేశారు.

— వి. రామారావు

మనసినిమాలు

వర్ణ వాతీతం

తెలుగుతెర హీరోయిన్ అందంగా ఉంటుంది; పాటలు పాడుతుంది; డాన్స్ చేస్తుంది; ఏడుస్తూ; నవ్వుతూకూడా పాటలు పాడుతుంది; అమె ఎంత బీద దైనా కాలేజీలో చదువుతుంది; వాళ్ళుంటున్నది పూరిగుడిసైనా 2 ఎకరాలవి స్థిర్లం ఉండి అదునాతన ఇంటిసామాగ్రి పుంటుంది; అవసరమైతే విలన్ ముఠా వారితో ఫైట్స్‌చేస్తుంది. నిజజీవితంలో ఇటువంటిస్త్రీని ఎక్కడా చూడలేము కదా?

— గొట్టాపు దుర్గారావు, ఏలూరు.

(మనసినిమాలు శీర్షికక్రింద ప్రచురించిన లేఖలు వ్రాసినవారికి ఒక నెల రోజులపాటు ఆంధ్రపత్రిక దినపత్రిక పంపుతాము.)

శ్రీశైలం ప్రాజెక్టువల్ల మునిగిపోయే గ్రామాల వారికి పునరావాసం

హైదరాబాదు, జులై 18 : శ్రీశైలం ప్రాజెక్టువల్ల మునిగిపోయే గ్రామాలవారి సౌకర్యాల కల్పనకోసం ఈ ఏడాది రు. 50 లక్షలు కేటాయించారు గత ఏడాది మంచినీటి సౌకర్యాల కల్పనకు కర్నూలు జిల్లాకు రు. 24 లక్షలు, మహబూబ్ నగర్ జిల్లాకు రు. 30 లక్షలు మంజూరు చేశారు. ప్రాజెక్టు వల్ల నివాసాలు కోల్పోయిన వారి గృహ నిర్మాణంకోసం ఈ రెండు జిల్లాలకు రు. 20 లక్షలు కేటాయించారు. పునరావాసం కోసం మంజూరైన మొత్తం రు. 6.57 కోట్లుకాకుండా ఇది అదనం. పునరావాస గాంటు మొత్తాన్ని పూర్తిగా మంజూరు చేయడమేకాకుండా ఇళ్లస్థలాలు కోల్పోయిన వారికి పరిహారాన్నికూడా పూర్తిగా తెల్పుంచివేశారు. ఇక్కడినుండి తరలిపోవలసిన 22,308 కుటుంబాలలోనూ 21,979 కుటుంబాలు ఇప్పటికే ఖాళీ చేశాయని సమావేశంలో వెల్లడించారు.

ఈ సమీక్షా సమావేశంలో ముఖ్యమంత్రి శ్రీ భవనం వెంకట్రాం రెడ్డెయ్యా మంత్రి శ్రీ ఎస్. జనార్దన్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ బి. ఎస్.రామన్, నీటిపారుదల శాఖ కార్యదర్శి శ్రీ కె. వి. నటరాజన్ మహబూబ్‌నగర్ జిల్లాకు చెందిన శాసనసభ్యులు, ఇతరులు పాల్గొన్నారు.

సమితివారి నిర్లక్ష్యం: బడి పిల్లల దుర్మరణం

పుంగనూరు, జులై 18 : పుంగనూరు తాలూకా చౌడేపల్లిలోని పందిళ్ల పల్లెగ్రామానికి చేరిన సత్రమూరులో పంచాయితీసమితి ప్రాథమిక పాఠశాల ఆవరణలోని బావిలోపడి 5వ తరగతి చదువుతున్న ఇద్దరు పిల్లలు మరణించారు. బావికి రాతి కట్టడం, మట్టూ గోడలేవు. అపాయస్థితిలోనున్న ఈ బావిలోకి నీరుత్రాగే నిమిత్తం ఈ పసి పిల్లలు బావిలోనికి దిగేటప్పుడు కాలుజారి బావిలో పడి వుండ వచ్చునని స్థానిక ప్రజలు అంటున్నారు. ఈబావి నిర్మాణానికి 10 వేల రూపాయలకు కాంట్రాక్టుకు ఇచ్చికూడా పూర్తి చేయకుండా వుంచడంవలన పిల్లల దుర్మరణానికి కారణమైందని తల్లి దండ్రులు విచారపడుతున్నారు.

పాఠశాల ఆవరణలో బావిని యీస్థితిలో వుంచడం పిల్లలకు క్షేమకరం కాదని 4నెలల క్రిందటనుక్కడ జరిగిన బహిరంగ సమావేశంలో తల్లి దండ్రులు సమితి అధికారులకు విజ్ఞప్తి చేసికూడా నిర్లక్ష్యంగా వుంచడం ప్రాంత ప్రజలకు తీవ్రవిరక్తనను వ్యక్తపరుస్తున్నారు. మరెన్ని అపాయములు జరుగుతాయోనని కూడా తల్లి దండ్రులు పిల్లలను ఈ పాఠశాలకు పంపేందుకు భయపడుతున్నారు. పిల్లల్ని పోగొట్టుకున్న తల్లి దండ్రులు ఈ విషయాన్ని ఏ డిపార్టుమెంటుకు తెలపాలో తెలియక పోయింది.

వనమహోత్సవం

కడప రోటరీ క్లబ్ 10వేల చెట్లు నాటే కార్యక్రమాన్ని చేపట్టింది. కడపలోని సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో వనమహోత్సవానికి నాందీ సూచకంగా ముఖ్య అతిథి మేజరు ఆర్. కె. తివారి మొక్కను నాటారు. అన్ని విద్యాసంస్థలకు మొక్కలు పంపిణీచేస్తారు. వీటి పోషణకు ప్రోత్సాహాలనుకూడా రోటరీక్లబ్ ఏర్పాటు చేస్తున్నారు.

మరమ్మత్తుకి వచ్చిన నూరో వారని చక్కగా బాగుచేసి పంపించిన యీ డ్రైడాకింగ్ కేంద్రం అంత పెద్దది. ఆగ్నేయ ఆసియాలోనే దీనికి పోటీ లేదు.



విశాఖ దక్షిణ నౌకాస్థావరంలోని "విశాఖ డ్రైడాక్" లోకి వచ్చిన 100వ నౌక "ఐ. ఎన్. ఎస్. సంధ్యాక్"కి స్వాగతం చెప్పుతున్న నౌకా దళ ఉద్యోగులు.

నౌకా నిర్మాణానికే కాదు నాటి మరమ్మత్తుకి కూడా వైజాగ్‌దే పేరు

ఆగ్నేయ ఆసియాలో అతిపెద్దదయిన "విశాఖ డ్రైడాక్" ప్రారంభించాక 100 నౌకలు డ్రైడాక్ (మరమ్మత్తుకి) వచ్చాయి. పూర్తి భారతీయస్థారంతేతిక పరిజ్ఞానంతో రూపొందించబడిన ఈ డ్రైడాక్‌లోకి 1978 సెప్టెంబర్‌లో మొట్టమొదట నౌకవచ్చింది. సముద్రంలో వున్ననౌకని డైటకితెచ్చి మరమ్మత్తులు చేయడానికి "డ్రైడాకింగ్" అంటారు. "డ్రైడాకింగ్" అనగా ఒక నౌకకాని, రెండునౌకలు కాని ఒకేసారి నిలువగిలిగినంత ప్రదేశం "స్టాట్జ్" రూపంలో వుంటుంది. ఈ"స్టాట్జ్"లోకి సముద్రంనుంచి సరాసరి నౌకవస్తుంది ఈ"స్టాట్జ్" వాటిప్రదేశాలకి నాలుగు వయిపులా ఇనుపగోడలు వుంటాయి. నౌక సముద్రంలోంచి ఈ"డ్రైడాక్" లోకివచ్చాక నాలుగు గోడలమధ్యా దాన్నినిలిపి, డాక్‌లోనిసీరంతా యంత్ర సహాయంతో బైటికి పంపుచేస్తారు. ఈ విధంగా నీరుఅంతా బైటికి పంపు చేయడంవలన నీటిలోతేలుతున్న నౌక నేలమీద నిలుస్తుంది. నౌక అడుగు భాగాన అవసరంఅయిన మరమ్మత్తులు చేశాక మళ్లా డాక్‌లోకి నీరు పదలి నౌకని నీటిలోతేలుస్తారు తరువాత ఇనుపతలుపులు తెరచి నౌకని సముద్రంలోకి పంపుతారు. ఈ ప్రక్రియకి వినియోగపడేదే "డ్రైడాక్". నౌకని సముద్రంలోంచి "డ్రైడాక్" లోకి తేవడం పనిఅయాక మళ్లా దాన్ని సముద్రంలోకి పంపడంఅనేది చాలా ప్రమాదాలతో కూడుకున్న ప్రక్రియ. ఎమాత్రం అతిచిన్నపొరపాటు జరిగినా మొత్తం నౌక తల్లకిందులయే ఘోరప్రమాదం సంభవిస్తుంది. పని చేసేవారంతా ఉత్తమ సాంకేతిక పరిజ్ఞానంలగిగి దురుకుగా పనిచేసేవారయి వుండాలి

విశాఖలోని రక్షణనౌకా స్థావరంలో వున్న ఈ "విశాఖడ్రైడాక్"కి 100వ నౌక వచ్చినసందర్భంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటుచేశారు. డ్రైడాక్‌కివచ్చిన 100వ నౌక ఐ. ఎన్. ఎస్. సంధ్యాక్, ఇదివరాదా పూర్తి భారతీయ సాంకేతిక పరిజ్ఞానంతో నిర్మించిన యుద్ధనౌకకావడం ఒక ప్రత్యేకత.

ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో డ్రైడాక్ చీఫ్ ఇంజనీర్ బ్రిగేడియిరి ఎమ్. కె. పాల్ ప్రసంగిస్తూ, డ్రైడాక్ ఉద్యోగస్తులందరినీ అభినందించారు.

—విశాఖ ప్రతినిధి

శ్రీ పరకాల శేషావతారం ప్రథమ వర్ధంతి స్మరణ

స్వర్గీయ పరకాల శేషావతారంగారి ప్రథమవర్ధంతి (18—7—82)

రాష్ట్ర రాజకీయచరిత్రలో స్వర్గీయ పరకాల శేషావతారంగారికి విశిష్ట స్థానముస్తుంది. ఆయన విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారు. ఏ పార్టీలో ఉన్నా ఏ పదవిలో ఉన్నా ఆయన ప్రతి నిముషం విప్లవకారునిగానే జీవించారు.

శ్రీ పరకాల శేషావతారం జన్మస్థలం పశ్చిమగోదావరిజిల్లా కవిటాం గ్రామం. 1925 డిసెంబర్ మొదటి తేదీన శ్రీ పరకాల సూర్యనారాయణమూర్తి, శ్రీమతి లక్ష్మీ నరసమ్మలకు జన్మించారు. చిన్ననాటి నుండి ఆయనకు విప్లవ సాహిత్యమన్నా,విప్లవకారులన్నా అభిమానం. సెకండరీ స్కూల్ విద్యార్థిగా ఉన్నప్పుడే నరసాపురంలో హర్తాల్‌లు, సమ్మెలు నిర్వహించి సంచలనం సృష్టించారు.1942 ఆగస్టు నెలలో "క్విట్ ఇండియా" ఉద్యమంలో పాల్గొన్నందుకు ఏడాది కటినశిక్ష పడింది. అప్పుడాయన వయసు 17ఏళ్లు. అప్పటి నుండి స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చురుగ్గా పాల్గొన్నారు.స్కూల్‌కు గుడ్‌బై కొట్టి జిల్లాలో యువజనోద్యమాలు నిర్వహించారు. శ్రీ శేషావతారంగారు కవి, రచయిత, నాటక కర్త, మంచి జర్నలిస్టు. సోషలిస్టుసిద్ధాంతాన్ని ప్రబోధించే పెక్కు గేయాలు,నాటకాలు రచించారు. బెంగాల్, రాయలసీమ కరువుబాధిత లసహాయార్థం పెక్కు నాటకాలను ప్రదర్శించారు.

1947 ఆగస్టు 15న దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. అదే సంవత్సరం సెప్టెంబర్ 7న శ్రీ శేషావతారంగారు పెళ్లి చేసుకున్నారు. అది వర్ణాంతర వివాహం. ఆచరణలో పెట్టిన నాయకుడు ఆయన. పుట్టింది సనాతన బ్రాహ్మణ కుటుంబంలో అయినా గౌడ కులం అమ్మాయిని పెళ్లి చేసుకున్నారు. అది ఆ రోజుల్లో గొప్ప విప్లవాత్మక చర్య. ఆమె కూడా భర్తను మించిన సంస్కర్త అయ్యారు. ఆ పుణ్య దంపతులు ఎన్నో వర్ణాంతర వివాహాలు, వితంతు వివాహాలు తమ చేతుల మీదుగా జరిపించారు. ఈ విధంగా 'చెప్పింది చేతల్లో' చూపించారు.

1947—50 మధ్య కాలంలో శ్రీ శేషావతారంగారు తెలంగాణా సాయుధ పోరాటంలో తీవ్రంగా పాల్గొన్నారు. ఆ విధంగా ఆయన కమ్యూనిస్టులకు దగ్గరయ్యారు. అయితే దేశ సమస్యలను జాతీయ దృక్పథంలోనే పరిష్కరించాలి తప్ప ఏదో దేశాన్నిగానీ, ఇజాన్నిగానీ అదర్శంగా తీసుకుని కాదని ఆయన గుర్తించారు. అటువంటి వ్యక్తి కమ్యూనిస్టు పార్టీలో ఎలా ఇమడగలరు? 1951 లోనే ఆయన ఆ పార్టీ నుండి బయట పడ్డారు. జవహర్‌లాల్ నెహ్రూ సిద్ధాంతాలు ముఖ్యంగా ప్రజాస్వామ్య సామ్యవాద విధానం ఆయనను ఎంతగానో ఆకర్షించింది. ఆ తర్వాత ఆయన జాతీయ కాంగ్రెస్‌లో చేరి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారికి కుడి భుజమై జిల్లాలో పార్టీ యంత్రాంగాన్ని పటిష్టం చేశారు. 1952లో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కాంగ్రెస్ ఘోర పరాజయం పని చూసినప్పుడు శేషావతారంగారు పశ్చిమ గోదావరి జిల్లాలో దాన్ని ఒక సవాలుగా తీసుకుని పార్టీని పటిష్టం చేశారు. ఆయన సంపాదకత్వంలో వెలువడే "నవ్యాంధ్ర" వారి పత్రిక ఆనాడు రాజకీయ చైతన్యానికి స్ఫూర్తి నిచ్చింది.

రాష్ట్రమంత్రిగా కూడా శ్రీ పరకాల విప్లవాత్మక కార్యక్రమాలు చేపట్టారు. 1976లో గ్రామీణాభివృద్ధిశాఖమంత్రిగా నన్నకారు రైతుల రుణ విముక్తి చట్టం, ఆంధ్ర తెలంగాణా ప్రాంతాల వడ్డీ వ్యాపారుల నిబంధనావళి వంటివి రూపొందించారు. 1978 ఫిబ్రవరిలో ఎన్నికలు జరిగినప్పుడు ఆయన అన్నప్పుడులుగా ఉండి కూడా బ్రహ్మాండమైన మెజారిటీతో గెలుపొందారు. ఆర్.టి.సి. సిబ్బందిగా సమ్మెలకు గురైనప్పుడు రవాణామంత్రి దానిని చక్కదిద్దారు. పంచాయతీరాజ్ శాఖామంత్రి అయ్యాక పుష్కరంగా జరగని పంచాయతీ సంస్థల ఎన్నికలు దిగ్విజయంగా నిర్వహించారు.

గోపీనాథ్.

కొత్తపేటతాలూకా బ్రాహ్మణసంఘ సమావేశం

రావులపాలెం, జూలై 18 : వచ్చే ఆగస్టు 7, 8 తేదీలో కొత్తపేటతాలూకా బ్రాహ్మణ సంఘ తృతీయ వార్షికోత్సవం జరపడానికి శ్రీ కిరి, శ్రీరామమూర్తి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఈ నిర్ణయించారు. ఈ తృతీయ వార్షికోత్సవానికి రాష్ట్ర, జిల్లా నాయకులను ఆహ్వానించడానికి, సమావేశం కొత్తపేటలో జరపడానికి నిర్ణయించబడి, 10 భోమందిభో ఆహ్వాన సంఘ సభ్యులుగా ఎన్నుకొన్నారు.

ఆనాటి వార్షికోత్సవ సభకు రాష్ట్ర బ్రాహ్మణ సంఘ అధ్యక్షులు శ్రీ బి. యస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షత వహిస్తారు. 7వ తేదీన రాష్ట్ర, జిల్లా, కార్యవర్గ సభ్య సమావేశం జరుగుతుంది. 8 వ తేదీన బహిరంగ సభ జరుగుతుందని కొత్తపేట తాలూకా బ్రాహ్మణ సంఘ కార్యదర్శి శ్రీ వి. వి. నరసింహశాస్త్రి తెలియ చేస్తారు.

ఆహ్వాన కమిటీ అధ్యక్షుడుగా శ్రీ వి.వి. నరసింహ శాస్త్రి, శ్రీ వి. రవీంద్రుడు, శ్రీ కె. వీరభద్రుడు, శ్రీ వి. కపాలేశ్వరరావు ఎన్నుకోబడ్డారు.

చింతలపూడి తాలూకాలో తీవ్ర దుర్భిక్షం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

ఏలూరు, జులై 18: పశ్చిమ గోదావరి జిల్లా చింతలపూడి తాలూకాలో దుర్భిక్ష పరిస్థితిలో నానాటికి ప్రజలు మునుగుతున్నారయని పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ మందడపు సత్యనారాయణ ఆందోళన వెలిబుచ్చారు.

జులై నెల సగం గడిచినా సమితిలో వానలు పడక పోవడంతో ప్రజలు త్రాగు నీటి కొరకు తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ఏడా వరి ంట విషయం ఇక మాట్లాడే పని లేదు అన్నారు.

సమితిలో వున్న మొత్తం 110 గ్రామాల్లో 35 గ్రామాల్లో నీటి కొరత తీవ్రంగా వున్నది. అందువల్ల ఒక్కడి రైతులు తమ పశువుల్ని తోలుకుని నీటి వసతిని వెతుక్కుంటూ చుట్టు ప్రక్కల గ్రామాలకు పోతున్నారు. వరి నారు మళ్లు ఇప్పటికే ఎండిపోవడంతో, తిరిగి నారు పోయడానికి రైతుల వద్ద విత్తనాలు లేకుండా పోయినవి.

మెట్ట తాలూకా అయిన ఈ ప్రాంతములో తొలకరి జల్లులు ఆసరాగా తీసుకుని కొన్ని గ్రామాల్లో వేసిన తృణ ధాన్యపు పంటలు ఈ ఎండలకు పూర్తిగా దెబ్బ తిన్నవి.

స్వల్ప కాలిక పంటలు పండే వరి త్తనాలను సమితి గోదాముల్లో నిల్వ చేయడానికి చర్యలు తీసుకోబడుతున్న వన్నారు.

చింతలపూడిలో మంచినీటి కొరత

15 వేల జనాభా గల సమితి, తాలూకా ముఖ్య పట్టణమైన చింతలపూడి గ్రామములో త్రాగు నీటి కొరత తీవ్రంగావున్నదని శ్రీ సత్యనారాయణ తెలిపారు. ఒకటి రెండు గ్రామానికి దూరంగా వున్న నూతులు తప్ప మిగిలిన అన్ని నూతులు నీరు లేక ఎండి పోయినవి.

ఈ పరిస్థితిని గుర్తించి ఎండిన నూతుల్ని లోతు చేయాలనీ వాటిలో బోర్లు వేయాలనీ, కొత్తగా గొట్టపు బావుల్ని వేసి సమితిలో త్రాగ నీటి కొరతను తీర్చాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. చింతలపూడి గ్రామంలో ఎండిన నూతుల్లో బోర్లు వేయించ వలసిందిగా శ్రీ సత్యనారాయణ చింతలపూడి గ్రామ సర్పంచ్‌కు, సభ్యులకు చెప్పారు.

పనులు వెంటనే చేపట్టవలసిందిగా ఆయన సమితి సిబ్బందిని హెచ్చరించారు

చింతలపూడి తాలూకాలో గత ఏడాది జూన్ జులై నెలల్లో 110 మిల్లీ మీటర్ల వర్షం పడగా, ఈ ఏడాది జూన్ జులై నెలల్లో 50 మిల్లీమీటర్లు వాన మాత్రమే కురిసింది.

బాపట్ల తాలూకాలో నీరు లేక ఎండిపోతున్న నారుమళ్లు

పొన్నూరు,జులై 18 : బాపట్ల తాలూకాలోని నంగు పాలెం కొడూరు జడవలి కోమలి చందోలు, భవనంవారిపాలెంలలో500 ఎకరాల పొలాలకు చెందిన నారుమళ్ళు నీరు లేక ఎండిపోతున్నాయి. కోమల్లి చానల్ క్రింద ఇవి వేయబడ్డాయి. కొన భూములోనున్న వీటికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వ ఉత్తర్వులున్నప్పటికి ఎగువ భూములు వారు ఈ కొనభూములకు నీరు వదలడం లేదు ఈ కొన భూముల కోసం కోమలి ఆరేరుండలను కలుపుతూ వేరే కాల్వ ఇవ్వాలని ఇంటి రైతులు కోరగా నాలుగేళ్ల క్రితంప్రభుత్వం మంజూరు చేసింది. అయితే నీటిపారుదల శాఖ ఆ పనులు చేపట్టలేదు ఈశాఖాజాప్యాన్ని ఖండిస్తూ బాపట్ల సమితి మాజీ ఉపాధ్యక్షులు శ్రీ ఎనికపల్లి వి. గోపాలరావు ఒక ప్రకటన చేశారు. (కం)

పొద్దుటూరులో

పొద్దుటూరులో మిల్క్‌ఫుడ్ ప్రాడక్ట్స్ యజమాని జనరల్ మేనేజరు రఘవరావు వెయ్యిమొక్కలు ప్యాక్టరీలో నాటించడానికి ఏర్పాటు చేశారు

కాంట్రాక్టు బసులకు నిరసన

కడప ఆర్. టి. సి. అన్ని యూనియన్లు జిల్లా కలెక్టరు కార్యాలయం ముందు ప్రాంతీయ రవాణా అధారిటీ ప్రవేశపెట్టిన కాంట్రాక్టు బసులకు నిరసనగా రిలే నిరాహార దీక్షలు ప్రారంభించాయి. కాంట్రాక్టు బసుల ఆక్రమాలవల్ల ఆర్. టి. సి.కి తీవ్ర నష్టం కలుగుతున్నట్లు వారు ఆరోపించారు

ఆంధ్రపత్రిక దినపత్రికలో సరికొత్త శీర్షిక!!

"నాకు నచ్చిన సన్నివేశం"

మీరు 'మెచ్చిన సినిమాలలో' మీకు "నచ్చిన సన్నివేశం" గూర్చి రాయండి. ప్రతి వారం ఈ శీర్షిక కింద పాఠకుల రచనలు ఆంధ్రపత్రిక దినపత్రికలో ప్రచురించాలని సంకల్పించాం. ప్రచురించబడిన వాటిలో ఉత్తమ రచనలకు మూడు బహుమతులు ఇవ్వదలచాం :

మొదటి బహుమతి : రు. 20

రెండవ బహుమతి : రు. 15

మూడవ బహుమతి : రు. 10

ఈ శీర్షికకు రచనలు పంపే పాఠకులు విధిగా పాటించవలసిన న

28 రాజకీయ సంస్థలకు విదేశీ విరాళాల నిషేధం

న్యూఢిల్లీ, జూలై 18:
28 రాజకీయ సంస్థలు విదేశాల నుండి విరాళాలు తీసుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం నిషేధించింది.

ముందుగా ప్రభుత్వ అనుమతి పొందకుండా ఈ క్రింది రాజకీయ సంస్థలు విదేశీ విరాళాలను స్వీకరించరాదు.

డిఎంకె, శివసేన, విశ్వహిందూ పరిషత్, జమాతే ఇస్లామీ (జమ్మూ కాశ్మీర్), క్రిస్టియన్ యాక్షన్ గ్రూప్ (చెయ్‌బసా), తెలుగుదేశం అండ్ దూర్‌దర్శి పార్టీ, అవర్ లేడీ ఆఫ్ వేలంకణి సెంటర్, ఇరానియన్ స్టూడెంట్స్ ఇస్లామిక్ యూనియన్, హల్కా తులాబా ఇస్లామి అఖిల్ భారతీయ నేపాలీ భాషా సమితి (దార్జిలింగ్) మహాసంఘ్-ఇ-ఆజాది (జమ్మూ-కాశ్మీర్) జమాయత్ - అహరీ - ఇ - ఇహాదీస్ (జమ్మూ-కాశ్మీర్), రాష్ట్రీ సేవికా సమితి, భారత యువజన కాంగ్రెస్ (ఐ), భారత యువజన కాంగ్రెస్ (ఎస్), భారత జాతీయ విద్యార్థి యూనియన్ (ఐ) భారత జాతీయ విద్యార్థి యూనియన్ (ఎస్), యువజనతా, జనతా యువ మోర్చా, రివల్యూషనరీ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ (తెలిదెర్), హిందీ మజ్దూర్ సభ, యువలోక్‌దళ్.

లెబనాన్‌కు నిబంధ దేశాల పరిశీలక కమిటీ: భారత్‌కు స్థానం

బీరూట్, జూలై 18
లెబనాన్‌లో ఇజ్రాయెలీ సేనలు జాతి నిర్మూలన విధానాన్ని అవలంబించాయని ఆరోపణ దర్యాప్తును భారతదేశం, మరో ఎనిమిది నిబంధ దేశాల ప్రతినిధులు లెబనాన్ వెళ్లారు.

నిబంధ దేశాల సమన్వయాధ్యక్షురాలు మూడు రోజుల సమావేశం శనివారం ఇక్కడి ముగిసింది. ఆ తర్వాత వెలువడిన ఒక ప్రకటన ప్రకారం దర్యాప్తు కమిటీలు భారత, శ్రీలంక, నైజీరియా, గయానా సెనెగాల్, పెరూ, యుగోస్లావియా, క్యూబా ప్రతినిధులు ఉంటారు.

వెస్ట్‌బీనా ప్రజల హక్కులు రక్షించడానికి సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి రక్షణదళం నెలకొల్పడం గురించి సమితి ప్రధాన కార్యదర్శి ఇజ్రాయెల్, అరబ్ దేశాలను సంప్రదించాలని నిబంధ సమన్వయాధ్యక్షురాలు ఒక తీర్మానంలో కోరింది.

లెబనాన్‌పై దురాక్రమణ జరిపినందుకు ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలనూ నిబంధ దేశాల మంత్రులు కోరారు. ఇజ్రాయెల్‌కు సహాయపడ్డ వ్యక్తులకు ఆయుధాలు కూడా ఈ తీర్మానంలో విమర్శించారు. ఇజ్రాయెల్ తన దురాక్రమణ విధానం కొనసాగించడానికి తోడ్పడే ఎలాంటి సహాయమూ అందించవలదని అన్ని దేశాలకూ నిబంధ దేశ మంత్రులు విజ్ఞప్తి చేశారు.

పి. యల్. వో. కు ఇజ్రాయెల్ ఆశ్రయం!

హాలస్తీనా విమోచన సంస్థ (పి. ఎల్. ఓ.) గెరిల్లాలు లెబనాన్ రాజధాని బీరూట్ నుంచి పైదోలకేందుకు నెల రోజులకంటే ఎక్కువ గడువు ఇవ్వలేమని, ఏ అరబ్ దేశమూ అంగీకరించకపోవడంతో కొన్ని తిరుగుబాటు తాత్కాలికంగా తమ దేశంలో వారికి ఆశ్రయం ఇవ్వడానికి సిద్ధమేనని ఇజ్రాయెల్ ప్రధాని శ్రీ బెగిన్ టెల్‌అవీవ్‌లో చెప్పారు.

టెల్‌అవీవ్‌లో శనివారంనాడు ఒక సభలో ప్రసంగిస్తూ పాలస్తీనా గెరిల్లాలను నిర్మూలన చేయడానికి ఇజ్రాయెల్ సేనలు లెబనాన్‌పై దాడి చేయడం సమర్థనీయమని ఆరోపణ దర్యాప్తు కమిటీ భారత, శ్రీలంక, నైజీరియా, గయానా సెనెగాల్ దేశాల ప్రతినిధులు పాల్గొంటారు.

వెస్ట్‌బీనా ప్రజల హక్కులు రక్షించడానికి సమితి ఆధ్వర్యంలో అంతర్జాతీయ శాంతి రక్షణదళం నెలకొల్పడం గురించి సమితి ప్రధాన కార్యదర్శి ఇజ్రాయెల్, అరబ్ దేశాలను సంప్రదించాలని నిబంధ సమన్వయాధ్యక్షురాలు ఒక తీర్మానంలో కోరింది.

లెబనాన్‌పై దురాక్రమణ జరిపినందుకు ఇజ్రాయెల్‌పై ఆంక్షలు విధించాలనూ నిబంధ దేశాల మంత్రులు కోరారు. ఇజ్రాయెల్‌కు సహాయపడ్డ వ్యక్తులకు ఆయుధాలు కూడా ఈ తీర్మానంలో విమర్శించారు. ఇజ్రాయెల్ తన దురాక్రమణ విధానం కొనసాగించడానికి తోడ్పడే ఎలాంటి సహాయమూ అందించవలదని అన్ని దేశాలకూ నిబంధ దేశ మంత్రులు విజ్ఞప్తి చేశారు.

పి. యల్. వో. కు ఇజ్రాయెల్ ఆశ్రయం!

హాలస్తీనా విమోచన సంస్థ (పి. ఎల్. ఓ.) గెరిల్లాలు లెబనాన్ రాజధాని బీరూట్ నుంచి పైదోలకేందుకు నెల రోజులకంటే ఎక్కువ గడువు ఇవ్వలేమని, ఏ అరబ్ దేశమూ అంగీకరించకపోవడంతో కొన్ని తిరుగుబాటు తాత్కాలికంగా తమ దేశంలో వారికి ఆశ్రయం ఇవ్వడానికి సిద్ధమేనని ఇజ్రాయెల్ ప్రధాని శ్రీ బెగిన్ టెల్‌అవీవ్‌లో చెప్పారు.

టెల్‌అవీవ్‌లో శనివారంనాడు ఒక సభలో ప్రసంగిస్తూ పాలస్తీనా గెరిల్లాలను నిర్మూలన చేయడానికి లెబనాన్ సేనలు దురాక్రమణ జరుగుతున్న చర్యలు ముగియడానికి నెలరోజులు పడుతుందని ఇజ్రాయెల్ ప్రభుత్వం తెలిపిందని అందువల్ల వారు ఈ గడువు ఇస్తున్నామని శ్రీ బెగిన్ అన్నారు.

సభలో పాల్గొనడానికి ఇజ్రాయెల్ రక్షణ మంత్రి శ్రీ ఎజర్ వైజ్‌మన్ ఇజ్రాయెల్ సేనలు లెబనాన్ దాడి సందర్భంలో పట్టుకున్న ఖైదీలను విడుదల చేయడం గురించి ఇరాన్ ఎంతగానో ఆశపడుతోందని అయితే ఇరాన్ తమ ఖైదీలను విడుదల చేయడానికి ఇష్టపడలేదని ప్రకటించారు.

ఇరాన్ సేనలు సరిహద్దులో మళ్లీ కవ్వింపు చర్యలు, ఇజ్రాయెలీ వైమానిక, నావికాదళాల దాడులను బట్టి కనబడుతోంది ఇరాన్ తిరిగివెళ్ళడానికి తిరిగిన ఘోరవిపత్తు గురించిన సమాచారం స్వరాజ్యంలో అందిస్తారని శ్రీ బెగిన్ అన్నారు.

ఇజ్రాయెల్-జోర్డాన్ మధ్య శాంతి ఒప్పందం ఉభయదేశాల మధ్య సమస్యలు శ్రీ బెగిన్ జోర్డాన్ రాజు హుసేన్‌కు ప్రతిపాదించారు.

నిజం తెలుసుకోబోతే నిర్బంధం

హైదరాబాదు, జూలై 18:
నిరంగరేణి కాలరీస్‌కు చెందిన రామకృష్ణాపురం విభాగం కార్మికుల సమ్మె సందర్భంగా పోలీసుల అత్యాచారాలను గురించి వాస్తవాలను తెలుసుకోవటానికి ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ సంస్థ నియమించిన సత్యాన్వేషణ సంఘం సభ్యులను పోలీసులు రెండు గంటలసేపు నిర్బంధంలో ఉంచినట్లు సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. నరసింహారెడ్డి ఒక ప్రకటనలో వెల్లడించారు.

సంఘం సభ్యులు శుక్రవారంనాడు ఈ అత్యాచారాలను గురించి దర్యాప్తు జరిపిన మీదట. తాము తెలుసుకున్న విషయాలను గురించి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌తో చర్చించటానికి వెళ్ళారని. ఆ సందర్భంగా వారిని రెండు గంటల సేపు నిర్బంధంలో ఉంచి, శిక్షాస్మృతి 151 వ సెక్షన్ క్రింద కేసు మోపుతామని చెప్పి ఆ తరువాత వదిలిపెట్టారని శ్రీ రెడ్డి తమ ప్రకటనలో వెల్లడించారు.

తమ సంఘం సభ్యులను అరెస్టు చేయడం ఓ. పి. డి. ఆర్. పై విధుకు ఎదిటం మాత్రమే కాదనీ, ప్రజలకు ముఖ్యమైన విషయాలను గురించి గర్యాపుపడే విషయంలో ప్రతివ్యక్తికీ వున్న హక్కులను కాలరాయడం కూడ నని, ఇలాంటి ధోరణులను ప్రజలు నిరోధించాలనీ ఆయన అన్నారు.

సత్యాన్వేషణ సంఘంలోని ఇతర సభ్యులు ఓ. పి. డి. ఆర్. అర్గ వైజింగ్ సెక్రటరీ శ్రీ కె. పెంటయ్య డా॥ మోహన్ రెడ్డి.

358 కిలో పెరుగు టిన్నుల పట్టివేత

హైదరాబాద్ జూలై 18:
పాతబస్తీ రికాబ్‌గంజిలో అమ్మకానికిగాను తుక్కు పట్టిన 358 టిన్నులలో మురగబెట్టిన పెరుగు ఉందగా రాష్ట్ర ఆహార అథారిటీ డాక్టరు కె. రాజ్యలక్ష్మి హైదరాబాదు సర్కిలు 2 మునిసిపల్ కార్పొరేషన్ మెడికల్ ఆఫీసరు డా॥ ఎల్. లక్ష్మయ్య సహాయంతో పట్టుకొని ఆహార కల్తీ అధికారి పరీక్షకు పంపారు.

బాగారెడ్డికి జహీరాబాద్‌లో సన్మానం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
జహీరాబాదు, జూలై 18
శాసన సభ్యుడుగా 25 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా భారీ పరిశ్రమల మంత్రి శ్రీ ఎం. బాగారెడ్డికి మెదక్ జిల్లా జహీరాబాదు తాలూకా ప్రజలు శనివారం ఘనంగా సన్మానించారు.

జహీరాబాదు కళాశాల మైదానంలో జరిగిన ప్రహ్మాండమైన ఈ సభకు కేంద్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎన్. డి. తివారి, పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ పి. శివశంకర్, అఖిల భారత కాంగ్రెస్ (ఐ) ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. సత్యనారాయణరావు ప్రభృతులు హాజరయ్యారు. కనీసం ఒకే పార్టీపై [illegible] కనిపిస్తు [illegible]

[2[illegible]-9-77]

భుక్‌ఘాట్ నుంచి రేపే మా ప్రయాణం. [illegible] మంది దండిలు చేయడం సరంజామా సరుకోవటంతో ఈ రోజంతా సరిపోయింది. [illegible] గల ప్రేమాభిమానాలు [illegible] ఉన్నాయి. [illegible] అధ్యక్షులు మధ్యాహ్నం మూడింటికి ఢిల్లీ నుండి భుక్‌ఘాట్‌కు [illegible] షా మంది బస్సులో బయలుదేరాము. [illegible] సరుకు లీసుకువచ్చేశాము. [illegible]గా సమాహార్తి ఆరోగ్యం చేకూరింది కాని జంకా నీర్సంగా ఉన్నాయి. భుక్యులంతా నుంచి హరిద్వారము వెళ్ళే యాత్రలో ఒక క్రొత్తవ్యక్తి మాలో విశ్వస్థింగా అయిన పేరు డాక్టర్ కొలన్ ఎయిక్మాన్, న్యూజిలాండ్ హైకమీషనరు. [illegible] క్రొత్తగా చేరిన సభ్యులు మోహన్, జోగి "కడలి నుండి గగనానికి" [illegible] యాత్ర దిగ్విజయం కావాలని కోరుతూ కట్టిన స్వాగత తోరణం కనిపిస్తున్నాయి. మా ప్రయాణమార్గంలో ముందు ముందు మా యాత్రలోతింగ కష్టాల్ని అవి మాకు గుర్తుచేస్తున్నాయి. పేమా మింగ్మా మా రాకకోసం చాలా కాలం నిరీక్షిస్తూ విసిగి వెళారేరు.

[22-9-77]

బి. జి. నేనూ పర్వత ప్రాంత దృశ్యాలను చిత్రీకరించవలసి ఉంది. తోడ్డు ప్రయాణం చేస్తున్న మాతో పేమా కూడా ఉన్నాడు. ఉదయం ఎనిమిది గంటలకే మూడు జెట్ నావలూ హరిద్వారం చేరటానికి బయలుదేరాయి. పేమా ముగ్గురం ఋషికేశ్‌లో "ముని ఇరేతి" అనేచోట ఆగాము.

[ఇంకా వుంది]

మంగళవారం భారతీయ ఖైదీలు స్వదేశానికి రాక

ఇస్లామాబాద్, జూలై 18:
పాకిస్తాన్‌లో 8 ఏండ్లనుండి నిర్బంధితులుగా వున్న ఖైదీలు మంగళవారం న్యూఢిల్లీ విమానంలో బయలుదేరుతారు. కరాచీలోని కాన్సులర్ జనరల్ శ్రీ జి. పార్థసారథి వారి ప్రయాణం ఏర్పాటు చేశారు. ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానం కరాచీనుండి బయలుదేరే ముందుగా స్వల్పవ్యవధిలో ఖైదీలను పాకిస్తాన్ అధికారులు భారతీయ అధికారులకు అప్పజెప్పుతారు.

మరో 310 మంది భారతీయ ఖైదీల జాబితాను పాకిస్తాన్ భారత్‌కు తెలియజేయడానికి మాట ఇచ్చింది. అదే విధంగా పాకిస్తానీ ఖైదీల జాబితాను కూడా భారతదేశం సమర్పించేస్తుంది.

హరిజనులకు ఆయుధాలు: మక్వానా వైఖరి ఖ్య

న్యూఢిల్లీ, జూలై 18:
ఆత్మరక్షణకోసం హరిజనులకు ఆయుధాలివ్వాలని కొంతమంది చేసిన సూచనలను కేంద్ర కమ్యూనికేషన్ సహాయ మంత్రి శ్రీ యోగేంద్ర మక్వానా తిరస్కరించారు. ఆయన ఇక్కడ జరిగిన అఖిల భారత అనుసూచిత జాతి పరిషత్తు సమావేశానంతరం పత్రికలవారితో మాట్లాడుతూ హరిజనులకు ఆయుధాలు ఇచ్చినంత మాత్రాన సమస్య పరిష్కరించకపోగా బలహీనవర్గాల సంక్షేమం కూడ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పని అని ఆయన అన్నారు.

కేంద్ర, రాష్ట్ర మంత్రి వర్గాలలో హరిజనులకు ప్రాతినిధ్యమే కాకుండా కనీసం ఒక రాష్ట్రానికైనా ఒక హరిజన ముఖ్యమంత్రి ఉండాలని నడవాలు తీర్మానించాయి. హరిజనులకు ప్రత్యేక మంత్రిత్వశాఖ సృష్టించడ సమంజసంగా లేదనీ, ఒక శాఖామంత్రి హోం మంత్రి సచివాలయంలో ప్రభుత్వ కార్యదర్శి స్థాయి ప్రత్యేకంగా ఉండాలని సభ్యులు కోరారు.

వచ్చే మార్చినెలలో హరిజన ప్రథమ మహాసభ జరపాలని నిశ్చయించినట్లు శ్రీ మక్వానా తెలియజేశారు.

కొత్తగా ఎన్నికయిన రాష్ట్రపతి శ్రీ జాయిరి సింగ్‌ను సభ అభినందించింది.

నాగభూషణం పట్నాయక్ తీవ్ర అస్వస్థత

న్యూఢిల్లీ, జూలై 18:
సి పి ఐ - ఎం ఎల్, నాయకుడు శ్రీ నాగభూషణం పట్నాయక్ ఆరోగ్య పరిస్థితి అధ్వాన్నంగా ఉంది. షుగర్, వ్రణాలు, చక్కెర వ్యాధి, మూత్రపిండాల రోగంతో ఆయన బాధపడుతున్నారని ఇక్కడి ఆలిండియా వైద్య శాస్త్ర సంస్థ డాక్టర్లు పరీక్షించి చెప్పారు.

స్వగ్రామం ఒరిస్సాలోని గుణపూర్ నుండి వారి బావగారు శ్రీ బి. ఎం. పట్నాయక్‌కు చికిత్సకోసం ఇక్కడికి తీసుకొచ్చారు.

శ్రీ పట్నాయక్ 81 మే నుండి పెరోల్‌లో ఉన్నారు. ఆయన జీవితాంతం బైటగా గడిపిన బదారు. అటువంటి కేసులు రెండింటిలో ఆయన విడుదలయ్యారు సుప్రీంకోర్టు ఆయనను పూర్తిగా విడుదలచేసేవరకు 'పెరోల్'లో ఉంటారు.

ఎం. బి. బి. ఎస్. ప్రవేశ పరీక్షకు హాల్‌టికెట్లు: అధికారి వివరణ

హైదరాబాద్, జూలై 18:
ఎం. బి. బి. ఎస్. ప్రవేశ పరీక్షా నాడే అభ్యర్థులు ఈనెల 20 లోగా దరఖాస్తులు పంపితే వారికి హాలు టికెట్లు అందజేయ జరుగుతాయి, ఆ తరువాత పంపిన వారికి హాలు టికెట్టు అంద జేయబడవని వైద్య విద్యా శాఖ డైరక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

జులై 20 వ తేదీ తరువాత దరఖాస్తులు పంపిన వారు తమ హాలుటికెట్లు ఆయా మెడికల్ కాలేజీల నుండి ఈనెల 29,30 తేదీలలో స్వయంగా తీసుకోవాలని ఆయన చెప్పారు.

సభలు - సమావేశాలు

ఉదయం 11.30 గంటలకు రాజేంద్ర నగర్‌లోని కో ఆపరేటివ్ ట్రయినింగ్ కాలేజిలో కో ఆపరేటివ్ కోర్సులో హయ్యర్ డిప్లొమా కోర్సు ప్రారంభ సమావేశం జరుగుతుంది. సహకార శాఖ మంత్రి శ్రీ ఎన్. అమరనాథ రెడ్డి ముఖ్య అతిథిగా వస్తారు. ఈ కాలేజి లెక్చరర్ కమిటీ అధ్యక్షుడు శ్రీ ఘంటా కృష్ణమూర్తి అధ్యక్షత వహిస్తారు.

డోవర్ (ఇంగ్లాండ్) జూలై 17:
బ్రిటిష్ ఆమ్రేటీస్ ఎలక్ట్రిషియన్ రిచర్డ్ చారెసివర్త్ (18) ఫ్రాన్స్ నుండి ఇంగ్లాండ్ వరకు ఇంగ్లీషుఛానెల్‌ను 8 గంటల 52 నిముషాలలో ఈదు కొత్త రికార్డు నెలకొల్పాడు.

1964 లో బ్రిటన్‌కు చెందిన బారీ వాట్సన్ చేసిన రికార్డును ఆయన అధిగమించాడు.

గొంగళి అక్కడే

పూర్తిగా నిర్మించి దాదాపు రెండు సంవత్సరాలు కావచ్చింది. అలాగే ఈ పథకానికి కావలసిన పైపులు కొనడానికి రెండు సంవత్సరాలు దాటినా పోస్టు ఆఫీసు యాపాయలు ఇప్పటి వరకు పచ్చి చిరూడా పంచిపెడు సరవరా చేయకపోవడం శోచనీయమని అక్కడి వారు అన్నారు.

ఈ రెండు గ్రామాల ప్రజలకు ప్రస్తుతం బావులలో ఉన్న ఫ్లోరిన్ నీళ్ళే శరణ్యం (హి. స.)

కళాశాలల్లో కొత్త విద్యార్థినులను అట పట్టించడం (రాగింగ్) సీనియర్‌లకు అసవాయితీ ఇప్పుడు కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైంది కనుక ఇలాంటి దృశ్యాలు మామూలే. కొత్త పిల్లను ఆడిస్తున్న సీనియర్‌లను ఈ చిత్రంలో చూడవచ్చు. (వార్త 8 వ పేజీలో)

మురికివాడ ప్రజలకు సహాయం: శివశంకర్ హామీ

(1-వ పేజీ తరువాయి)

కేంద్రమంత్రి, రాష్ట్ర మంత్రులు జెనుసీకాలనీలో పోలీసులచేత ఉన్నవంటి పాస్టాలు అమ్మకారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

నిరిందరాబాద్, ముషీరాబాద్ పాంతాల్లో మొత్తం ఆరు మురికివాడలను కేంద్ర పెట్రోలియంశాఖమంత్రి శ్రీ పి శివశంకర్ సందర్శించారు.

మురికివాడలో గృహాల నిర్మాణకార్యక్రమాన్ని హైదరాబాద్ పురపాలక సంఘం చేపట్టింది. ఆగస్టు 15 నుంచి ఈ ప్రణాళిక అమలు చేస్తారు.

"హడ్కో"నుంచి రుణాలు లభించడానికి తోడ్పడిన శ్రీ శివశంకర్, లిడ్‌కాప్ ద్వారా అమలయ్యే ఆర్థిక సహాయం కార్యక్రమాలలో భాగంగా మురికివాడల పేదలకు రుణాలు ఇప్పించగలమని కూడా వాగ్దానం చేసినట్టు పురపాలక సంఘం అధికారులు తెలిపారు. ఈ కొత్త రుణంవల్ల మురికివాడల ప్రజలు తమ ఆదాయాన్ని పెంచుకోవడానికి, రుణాలు తీర్చుకొనడానికి వీలుకల్గుతుంది.

శ్రీ శివశంకర్ ఆగస్టు 24 న నగరంలో మరికొన్ని మురికివాడలను సందర్శిస్తారు.

ఆరేసి వేల రూపాయల చొప్పున సబ్సిడీగా వైద్యహామాయలు హైదరాబాద్ పురపాలక సంఘం మురికివాడవాసులకు అప్పుగా ఇస్తున్నది.

1981-82 సంలో 225 మురికివాడల మెరుగుదలకు రూ. 405 కోట్ల ఖర్చుతో ఒక కార్యక్రమాన్ని హైదరాబాద్ పురపాలక సంఘం చేపట్టింది. రు. 8.5 కోట్ల ఖర్చుతో 207 మురికివాడల మెరుగుదలకు ఒక బృహత్ ప్రణాళికను కూడా పురపాలక సంఘం సిద్ధంచేసింది.

గూడూరు తాలూకా గ్రామాలలో నిత్యావసర సరుకుల పంపిణీ

వరంగల్లు, జూలై 18.
వరంగల్ జిల్లా గూడూరు తాలూకాలో, గ్రామగ్రామంలో నిత్యావసర వస్తువుల పంపిణీ పథకాన్ని మంత్రి, శ్రీ హయగ్రీవాచారి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ప్రసంగిస్తూ, దేశములోని గ్రామ ప్రజలకు కనీసం నిత్యావసర వస్తువులు అందేలాగా శ్రీమతి ఇందిరా గాంధి ఈ పథకం రూపొందించారన్నారు. నిత్యావసర వస్తువులు మారుమూల గ్రామాల ప్రజలకు అందేటట్టు చేసేలా ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుందన్నారు. అధికారులు ఏ ప్రభుత్వం వున్న ప్రజలకు అవసరమున్న వస్తువులు సరవరా చేయడానికి కృషిచేయాలన్నారు. పార్టీ విభేదాలు లేకుండా ప్రజలసౌకర్యాలు తీర్చాలన్నారు. ప్రభుత్వమంత్రి ప్రజల అవసరాలు తీర్చడమే అన్నారు. నిత్యావసర వస్తువులు అవసరమున్నంతవరకే కొనుక్కోవాలని అది అందరికీ అందుబాటులో వుండేలాగే చూడాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. హరిజన గిరిజనులకు నిత్యావసర వస్తువులతో బాటు జొన్నలు కూడ సరవరా చేస్తామన్నారు. కరిపట్టుకు ప్రాధాన్యత యివ్వండి గోధుమలు యితర వస్తువులకు ప్రాధాన్యత యివ్వాలన్నారు.

మంత్రి శ్రీ బి. సత్యయ్య మాట్లాడుతూ జిల్లాల్లో అన్ని తాలూకాల్లో కేంద్రాలలో నిత్యావసర పంపిణీ పథకం వచ్చే అక్టోబరు నెలకు జిలాలోని అన్ని తాలూకాల్లో ఈ పథకం అమలు చేయాలన్నారు దీనికిగాను 49 లక్షలు, మాజీ ఉద్యోగుల ద్వారా సమకూర్చాలని అన్నారు.

నరంగల్ జిలా కలెక్టరు శ్రీ పి ఏ జోహారీ అధ్యక్షత వహించి ప్రసంగించారు. నరంగల్ జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ ఎన్. నరసింహారెడ్డి తదితరులు సభలో ప్రసంగించారు.

కార్ల దొంగకు 2 ఏళ్ల కఠినశిక్ష

బొంబాయి, జూలై 18:
కారుల దొంగతనంలో చెయ్యి తిరిగిన నారాయణ లక్ష్మణ పిలింగ్ ఒక డాక్టర్ కారును దొంగిలించిన కొద్ది సేపటికే పట్టుబడ్డాడు పోలీసువారు అతడిని ప్రశ్నిస్తే వింతగా జవాబులు చెప్పాడు ప్రమాదం చిన్నదైనా రోజూ జరిగే కాదన్నాడు ప్రమాదంలో పిల్లకొన్నాడా అంటే కాదంటాడు, అసలు తాగబోయినా తాగనని అంటాడు కారుల దొంగ, పిలింగ్ ఇదే విధంగా 19 కారుల దొంగతనాలలో శిక్షించబడినదని పోలీసులు చీఫ్ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్‌కు చెప్పారు మెజిస్ట్రేట్ పిలింగ్‌కి 2 ఏళ్లు కఠిన శిక్షతోబాటు రు 500 జరిమానా విధించారు. జరిమానా కట్టలేకపోతే మరో 3 నెలలు శిక్ష అనుభవించమన్నారు న్యాయమూర్తి.

గంగా జలాల ఒప్పందం పొడిగింపు నిర్ణయం జరుగలేదు

న్యూఢిల్లీ, జూలై 18:
గంగా జలాలకు సంబంధించి 1977 భారత్ - బంగ్లాదేశ్ ఒప్పందానికి పరస్పర ఆమోదం ద్వారా గడువు పెంచకపోతే 1982 నవంబరు 4 నాటికి ఒప్పందం సమాప్తం కాగలదని నీటి పారుదల మంత్రి శ్రీ కేదార్ పాండే రాజ్యసభలో తెలియజేశారు.

ఒప్పందం సమాప్తంచేస్తే లేదా పొడిగించడానికి సంబంధించి నిర్ణయం ఇంతవరకు గైకొనలేదని శ్రీ పాండే శ్రీ ఎస్. డబ్ల్యు. ధాలే, శ్రీ జగదీశ్ ప్రసాద్ మాథుర్ ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంలో తెలిపారు.

ఈ వ్యవహారంలో ఉభయ దేశాలు ఉన్నతస్థాయి చర్చలద్వారా నిర్ణయం గైకొనాల్సివుంటుందని, జూన్ 27న ఢిల్లీలో జరిగిన పంచ్రులస్థాయి సమావేశం ఒప్పందంపై రెండవ దిపా సమీక్ష చేసేటప్పుడు అయిన తెలిపారు.

ఫరక్కాలో గంగా జలాల పంపిణీ వ్యవస్థను ఒప్పందంలో పొందుపరచిన అంశాల కనుగుణంగా సంపూర్ణంగా కార్యరూపంలో పెట్టినట్లు నోట్ చేసుకొన్నారని, ఉభయ దేశాలపై ఈ పంపిణీద్వారా లభించే ప్రయోజనాలకు సంబంధించి రెండుదేశాలకు పేర్కొనబడ్డ అభిప్రాయాలు ఉన్నాయని అయిన తెలిపారు. (హి. స.)

బోగస్ రిక్రూటింగ్ కేంద్రాలు!

న్యూఢిల్లీ, జూలై 18:
వైస్కాంలో, నౌకాదళంలో చేరేందుకు తోడ్పడతామంటూ యువజనులను మోసగిస్తున్న బోగస్ రిక్రూట్‌మెంటు కార్యాలయాలను పోలీసుశాఖవారు పట్టుకుని అందుకు కారకులైన నలుగురిని బర్తరఫ్ చేసి పోలీసులకు అప్పగించారు.

ఈ రిక్రూటింగ్ ఆఫీసులు అగర్తలా, దివాపూర్, జోధ్‌పూర్, లక్నో, మీరట్, రాంచీలలో గత అయిదేండ్లుగా నడిపేస్తున్నట్లు వారు తమగొన్నారు ఈ అయిదేండ్ల కాలంలో ఈ రిక్రూటింగ్ ఆఫీసులు సంపిన 227 మంది దేశంలోని వివిధ సైనిక శిక్షణా కేంద్రాలలో శిక్షణ పొందుతున్నట్లు రక్షణశాఖ అధికారులు తమగొన్నారు.

ఈ బోగస్ రిక్రూట్‌మెంటు ఆఫీసులు అవసరమైన సర్టిఫికేట్ల బ్లాంకు ఫారాలు, రిక్రూటింగ్ ఆఫీసుల నామపలకలు, ఇతర డాక్యుమెంటు అన్నీ ప్రింటింగ్ చేసి ఈ వ్యాపారం నడుపుతున్నారని రక్షణ అధికారి ఒకరు తెలియజేశారు.

ఆయుర్వేద విద్యార్థుల నిరవధిక నిరాహారదీక్ష

హైదరాబాదు, జూలై 18
ఆయుర్వేద విద్యార్థుల సమస్యలు పరిష్కరించుటలో రాష్ట్ర దేశీయవైద్య శాఖమంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంవహిస్తున్నందుకు నిరసనగా రేపటినుండి నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభిస్తున్నట్లు ఆయుర్వేద ఛాత్ర సంఘటనా సమితి రాష్ట్రశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. ప్రకాశ్ రెడ్డి తెలియజేశారు. (హి. స.)

రు. 2.33 లక్షల దొంగ బంగారం స్వాధీనం

బొంబాయి, జూలై 18
సెంట్రల్ రైల్వే వి. టి. స్టేషనువద్ద పోలీసులు ఒక ప్రయాణీకురాలివద్ద నుండి రు. 2.33 లక్షలు ఖరీదుచేసే 1454 గ్రాముల దొంగ బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు.

బొంబాయినుండి దొంగ సరకులు తీసుకువస్తానికి [illegible] ఒక సగలవ్యాపారి ఈ మెమనియోగించినట్టు పోలీసులు తెల్పారు.

ఆమె అంధ్రప్రదేశ్ వెళ్ళడానికి మినార్ ఎక్స్‌ప్రెస్ ఎక్కబోతుండగా ఆమెను పట్టుకున్నారు.

తదనంతర విచారణకు ఆమె [illegible] కస్టమ్స్ అధికారులకు అప్పగించారు.

గ్రామీణ నీటి సరఫరాకు విదేశీ సంస్థల సహాయం

న్యూఢిల్లీ, జూలై 18
గ్రామ ప్రాంతాలలో నివసిస్తున్న ప్రజలకు మంచినీరు అందించే గురుతరమైన కార్యక్రమంలో విదేశీ సంస్థల సహకారం భారత ప్రభుత్వానికి లభించింది. గ్రామీణ నీటి సరఫరా కార్యక్రమంలో త్రివ్యాశాఖకి వలసిన అధునిక పరికరాలు. ఇతరసామగ్రి విదేశీ సంస్థలు అందజేస్తున్నాయి.

యునిసెఫ్ ఇతర సంస్థలు 200 డ్రిల్లింగ్ యంత్రాలను సరవరా చేయడమేగాక 1981 83 లో ఆమోదించిన బృహత్తర ప్రణాళిక క్రింద యునిసెఫ్ త్రివ్యాశాఖకి ఇతర సమస్యలు సరవరా చేసే అవకాశం ఉంది. పదేళ్లలోపుంది తెప్పించిన యంత్రాలను రాష్ట్ర ప్రభుత్వాలకు అందజేస్తారు.

కొత్తతరహా చేతితో నడిపే పంపులు అభివృద్ధిలో కూడా యు నెస్ సహాయం అందజేసింది. పంపుల సక్రమ నిర్వహణకు వలసిన సహాయం కూడా అందిస్తున్నట్టు 1982-83 లో 45 వేల గ్రామాలలో పరిశీలనా సౌకర్యం కలగచేయగలవ ప్రయత్నం లక్ష్యంగా పెట్టుకుంది, దీనిపై 28 కోట్లు ఖర్చు చేయగలదని అంచనా. (హి. స.)

నల్గొండ డి సి.సి (ఐ) అధ్యక్ష పదవి సమస్య

హైదరాబాదు జూలై 18:
నల్గొండ జిల్లా ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షి పదవి కోసం శాసన సభ్యుడు [illegible] రాజు వాసుదేవరావుకు దాదాపు పట్టుకట్టినట్టేనని నల్గొండ జిల్లా ఇందిరా కాంగ్రెస్ వర్గాల ద్వారా తెలిసింది.

రాష్ట్రంలోని ఇందిరా కాంగ్రెస్ ఉపసంఘాధికార కమిటీ నల్గొండ జిల్లా డి సి సి అధ్యక్షి పదవికి శ్రీ అక్కిరాజు వాసుదేవరావు పేరును ఢిల్లీకి పంపించిన జాబితాలో చేర్చారని ఈ వర్గాలు తెలిపాయి.

నల్గొండ జిల్లాలో రెండు వర్గాలు ఉన్నాయి. ఒకవర్గానికి నల్గొండ మాజీ శాసనసభ్యుడు శ్రీ వకీలం శ్రీనివాసరావు నాయకత్వం వహిస్తుండగా మరొక వర్గానికి శాసనమండలి సభ్యుడు రాజా పాడి పరిశ్రమాభివృద్ధి సమన్వయ ఆప్కాబ్ అధ్యక్షులు శ్రీ వి. పురుషోత్తమ రెడ్డి నాయకత్వం వహిస్తున్నారు శ్రీ వాసుదేవ రావు శ్రీ పురుషోత్తమరెడ్డి వర్గానికి చెందిన వారు. (హి.స.)

కొత్త జూనియర్ కాలేజీలు: విద్యాశాఖ అధికారి వివరణ

హైదరాబాదు, జూలై 18
1982 - 83 విద్యా సంవత్సరంలో వాణిజ్య జూనియర్ కాలేజీ (రామకోటి), నోబెల్ జూనియర్ కాలేజీ (గడ్డి అన్నారం) లను ప్రారంభించేందుకు ప్రభుత్వం ఇప

తన పొలంలోని బావి వద్ద దుర్గయ్య.

అచ్చయ్యపల్లి హరిజనుడు దుర్గయ్య ఆదర్శం

విజాపాపాడ జిల్లాలో యెలారెడ్డికి ది కిలోమీటర్ల దూరంలోవున్న ప్పయివల్లి ఒక చిన్న పల్లెటూరు. గ్రామంలో జనాభా దాదాపు 550 రిలో కూడ అధిక సంఖ్యాకులు రిజనులు వెనుకబడిన తరగతికి ందిన నిరుపేదలు. వర్షాలు పడితేనే పంటలు వారిన భూముల్లో పంట పండేది. ఇన్ని సంవత్సరాలుగా ఆ గ్రామం వెనుకబడే ఇంది. వ్యవసాయపు కూలీచేసుకొనే గ్రామస్థులు పొట్టచేతపట్టుకొని, చెరకు, వరి పంటలు పండించే పొరుగూళ్ళు జుగుర్‌పూర్, బ్రాహ్మణపల్లిలో కూలీ నాలీ చేసుకోవడానికి తరలి వెడుతున్నారు.

ఇటువంటి దుర్భర పరిస్థితులలో స్థానిక హరిజనుడు బొల్లారం దుర్గయ్య ఒక వెలుగు రేఖ స్ఫురించుకొని, తోటి ప్రజానీకానికి మార్గదర్శకంగా నిలిచాడు. ఐదు సంవత్సరాల క్రితం అతడికి కేటాయించిన రెండెకరాల భూమితో దుర్గయ్య జీవితంలో పెద్దమార్పు వచ్చింది. రాత్రింబవళ్ళు కష్టించి పనిచేసి, ఆ భూమిని బంగారు భూమిగా మార్చుకోగలిగాడు.

1977లో యీ విజయగాథ ఆరంభమైంది. కేటాయించినది వీడుభూమి తానలు పదివా దుక్కిదున్నితే వచ్చే ఫలసాయం కూడా అంతంత మాత్రమే. అయితే, సాగునీటి సౌకర్యం వచ్చే తరిభూమిగా మారితే ఆ క్కడ బంగారు పండుతుంది. అన్నట్టుగానే కేటాయించిన సంవత్సరమే పర్షాలు పుష్కలంగా పడ్డాయి. అంటుచేత మెట్టపంటలు వేయడానికి అనువుగా లేదు. పువ్వనీటితో మాగాణి పంట పండించటం ఒక్కటే మార్గం. భూమి పక్కనుండి పోతున్న వోవారం (ప్రాతిక్షు చివరి భూములకు పోయే పంట కాలువ పల్ల అతని పంట పండింది. దాదాపు ప్రతి యేటా చివరి భూములకు చాలినంతగా నీటి సరఫరా కావిదల్లా. ఆ సంవత్సరం భారీ వర్షాల పల్ల మిగులు జలాలతో నీరు పుష్కలంగా వచ్చినపడింది.

దుర్గయ్య తమ భూమిని చదును చేసుకొని వంటకాలువమండి పొర్లి పోతున్న వృధానీటిలో తనభూమిని తరిభూమిగా మలుచుకోగలిగాడు. భారీ వర్షాల్లోవేసేపంట వంగడంవల్లు దెబ్బతిన్నాడు. మొట్టమొదటిసారిగా 11 క్వింటాళ్ల వరి పండించాడు. మొత్తం పలసాయం విలువచేసుకొని, ఆసంవత్సరందుణాల కొనం ఏ వర్తీ వ్యాపారస్థుడి వద్దకూ పోకుండానిలబెట్టుకొన్నాడు. కాని, అతడి భూమిని మెరుగుచేసుకోవడానికి పెట్టుబడి ఎక్కడినుండి వస్తుంది? తాను భార్యాఆక్కడికక్కడా వ్యవసాయ కూలీలుగావనిచేసి పొదుపు చేసుకొన్న మొత్తాన్ని తన భూమిమీద పెట్టుబడిగా పెట్టాడు. ఆ సంవత్సరం పలసాయం అంతవరకూ సంపాదించినకూలీ అంతా కలపలిపి, రు. 1000 తో దుక్కిదెడు నాగలికొనుక్కోగలిగాడు. తనపొలం దున్నుకుంటూనే, తోటి రైతులకు తాటిని అద్దెకుయిచ్చి, ఆ రూపేణా మరో ప్రత్యామ్నాయ మార్గం పొందగలిగాడు.

పోవారం కాలువనుండి సర్వదా సాగునీరు సరఫరా కాదు కనుక తన పొలంలో నీటిపారుదల బావి త్రవ్వి వాలనుకొన్నాడు. కాని నిబంధనలు దుర్గయ్య మార్గానికి అడ్డు తిరాయి అతడిది మెట్టభూమి కాబట్టిన. వ్యవసాయాభివృద్ధి బాంకు రుణం యివ్వడానికి నిరాకరించింది. పైగా పరిమిత ఐన రెండున్నర ఎకరాలకు అర్థ ఎకరం తగ్గించి పుండి బాంకు రుణంకూడా అన్నా తల పట్టిన కార్యసాధనకు కోడలలేదు. బ్యాంకు భిక్షలు ఆశించకపోయినా పోలేదు. అరుగడాలు లైనా త్రవ్వకుండానే జల పడింది. పరోగజం త్రవ్వగానే జలదేవత బంగారు పల్చింది.

అతనివాతి యాకి వెనుదిరిగి చూడకుండా నీటిసాగులో భూమిని మెరుగు చేసుకొని ఉత్సాహంగా వ్యవసాయం చేశారు. కంపోస్టు ఎరువులు రసాయనికి ఎరువులతో పనవిజయాలు సాధించారు. అయితే కేవలం ఫలసాయం పెరుగుతూ వచ్చింది.

మూడేళ్ళ తరువాత, ఆ దంపతులు ఓ పెంకుటిల్లు నిర్మించుకోగలిగారు. భూమిమీద వచ్చిన ఆదాయంతో గృహోపకరణాలైన కిలిపి సామగ్రి కొనుక్కొన్నాడు.

రేపు నాడు దుర్గయ్య తన రెండెకరాల పొలంలోను అర ఎకరంలో చెరకు పంటవేసి బావినీటితో సాగుచేసుకుంటూ హాయిగా ఉన్నాడు. ఏజ్యాంకయినా ఆర్థికసహాయం సంస్థ అయినా చేయూతయిస్తే తనబావిని విద్యుదీకరణచేసుకోవాలనే తపనతోవున్నాడు.

అక్షరాభ్యాసం ఎరుగని దుర్గయ్య యిప్పుడు వయోజన విద్యా కేంద్రంలో విద్యాభ్యాసంచేస్తున్నాడు. ఉపాధ్యాయులతో వ్యవసాయానికిగల దోహదం చేస్తుందని అతని ఆశ.

తాడిపత్రి మునిసిపాలిటీ

ప్రకటన

తాడిపత్రి పురపాలక సంఘములో సివిల్, శానిటరి, నీటిసరఫరా, మరియు సర్వీసరు, ఎలెక్ట్రికల్ పనులు చేయుటకుగాను, 1978వ సం. పు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ కంట్రాక్టర్ల రిజిస్ట్రేషను రూల్సు మేరకు ఈ క్రింద చూపబడినవాలుగు తరగతుల రిజిస్టర్డు కంట్రాక్టర్లుగా పేర్లను నమోదు చేసుకొనుటకు నిర్దేశించిన ఫారములో 30—7—82వ తేది సాయంత్రము 4 గం.లలోపల ధరభాస్తులు మున్సిపల్ కమీషనరుచేగాని, వారిచే అధికారము పొందిన వారిచే గానీ కోరబడుచున్నవి. నిర్ణీత కాలము తరువాత వచ్చిన దరఖాస్తులు అంగీకరింప బడవు.

రిజిస్ట్రేషను పొందుటకు ఈ దిగువ కనబరచిన సార్టిఫికేటు అర్హత కలిగి యుండవలెను.

పనుల వివరము. నెం.	1వ తరగతి రు.	2వ తరగతి. రు.	3వ తరగతి. రు.	4వ తరగతి. రు.
1. సివిల్ పనులు.	200000	100000	50000	10000
2. పారిశుధ్యత నీటి సరఫరా పనులు.	10000	10000	5000	సార్టిఫికేటు అవసరము లేదు.
3. వర్నిచరుసామానులు.	10000	10000	5000	—డిటో—
4. ఎలక్ట్రికరములు.	10000	10000	5000	—డిటో—

మున్సిపల్ రిజిస్టర్డు కంట్రాక్టర్లుగా చేరదలచుకున్నవారు సార్టిఫికేటుతో ఈ క్రింద వివరించిన ప్రకారం ఫీజులు చెల్లించి రసీదు మరియు అర్హతలు, కంట్రాక్టులో వారియొక్క అనుభవములు సూచించు పత్రములు మరియు వారు 5 సం. లలో చేసిన పనులతో సహా ధరభాస్తు దాఖలు చేసుకొనవలెను.

1. మొదటి తరగతి.	రు.	100—00
2. రెండవ తరగతి.	రు.	50—00
3. మూడవ తరగతి.	రు.	25—00
4. నాల్గవ తరగతి.	రు.	10—00

యితర వివరములకు ధరభాస్తు ఫారములకు మున్సిపల్ ఆఫీసునందుచేయు వేళలు తెలుసుకొని పొందవచ్చును.

తేది. 4—7—82. } (సం) కె. ఆంజనేయులు, కమీషనర్.

తాడిపత్రి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

R. C. No. 5314/81 E1 Dt. 4.7.82

యీ క్రింద కనబరచిన పనులను నిర్వహించుటకుగాను సీలుచేసిన టెండర్లను 30—7—82 తేది సాయంత్రము 4 గంటల వరకు మునిసిపల్ కమీషనరు వారిచే అధికారము పొందిన వారిచేగానీ తీసుకొనబడును. వచ్చిన టెండర్లను అదేదినమున సాయంత్రము 4—30 గం. కు హాజరైన కంట్రాక్టర్ల సమక్షంలో తెరవబడును.

ఇందుకు సంబంధించిన టెండరు షెడ్యూలు ఫారం షరతులు రు. 5—00 మునిసిపల్ ఖజానాలోచెల్లించి గానీ మనియార్డరు ద్వారా గాని చెల్లించి 29.7.82వ తేదీలోపల మునిసిపల్ ఇంజనీరు వద్ద నుండి పొందవచ్చును.

క్ర. నెం.	పని వివరము.	ఎస్టిమేటు మొత్తము	ధరావత్తు మొత్తం	గడువు.
	ఇండ్ల కొండయ్య స్లమ్ ఏరియా			
1.	D No. 1/129/B1 ఇంటి నుండి పబ్లిక్ కొళాయి వరకు బండపరుపు చేయుట.	రు. 11600	రు. 580	60 రోజులు
2.	D No 1/130—1 ఇంటి నుండి D No 1/129—D1 ఇంటివరకు బండపరుపు చేయుట.	11600	580	—డిటో—
3.	D No. 1/130F1 ఇంటినుండి D No. 1/129D ఇంటివరకు బండ పరుపు చేయుట.	11600	580	డిటో
4.	RCC కంపర్టు నుండి నంద్యాల రోడ్డువరకు రీమెంటలు వేయుట.	13200	660	డిటో
	గాంధినగర్ స్లమ్ ఏరియా			
5.	D No. 15/38 నుండి C15/52C వరకు మెటల్‌రోడ్డు వేయుటకు.	11500	575	డిటో
6.	D No 15/45 నుండి వంట కాలువ వరకు మెటల్‌రోడ్డు వేయుట.	12800	640	డిటో
7.	D No 15/62 నుండి వంట కాలువవరకు బండపరుపు వేయుట.	14750	740	30 రోజులు
8.	D No 15/34 నుండి నల్లమ్మ దేవళము వరకు బండపరుపు వేయుటకు.	14950	750	డిటో

తాడిపత్రి. 4—7—82. } (సం.) కె. ఆంజనేయులు, కమీషనర్.

జంట నగరాలలో వనితల సమస్యలు

వెట్టిచాకిరీ పోయేదెపుడు?

భాగ్యనగరంలో ఉదరపోషణార్థం అనేక మంది వనితలు ఎన్నో వ్యాపారసంస్థలలో పని చేస్తున్నారు.

ఎన్నోవ్యాపార సంస్థలు రోజుకు 8 గంటలకు పైబడి పని చేయించుకొని నెలకు రూ 100 జీతాలు ఇస్తూటం జరుగుతున్నది.

నేడు పూరిపని చేసుకొని ప్రతికి ఆడవాళ్ళి రోజుకు 10 నుండి 15రూ లు సంపాదిస్తూవుంటే అంతో ఇంతో పదువుకొని కుటుంబ అర్థికస్థితి మెరుగుదలకు రోజుకు 8 గంటలు పనిచేసే మధ్యతరగతి స్త్రీ రోజుకు 3 నుంచి 4రూ కు పని చేయడం వనితాలోకానికే తీరనిమచ్చ ప్రజాస్వామ్యం మిని మమ్ (కనీసం) వేతనం రు 200 నిర్ణయించినా అది అన్ని సంస్థలలో అమలుపరచబడుచున్నదో లేదో చూడవలసిన లేబరు డిపార్టుమెంటులు వట్టించుకోకుండా యాజమాన్యానికి లాభంచేకూర్చే విధంగా వారితో సహకరించడం విచారించదగ్గ విషయం. పురుషులకు యూనియన్‌లు వుంటాయి, వనితలకు యూనియన్‌లు వుండవు. గట్టిగా మాట్లాడితే లేదు. అందుచే అనేక సంస్థలలో వనితలు వెట్టిచాకిరి చేయవలసి వస్తున్నది.

భారతదేశపు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ స్త్రీలకు కనీస వేతనం రాకపోవడం స్త్రీ జాతికే అవమానం. దీనిని అరికట్టేపాటు ఆదుకొనే వారు ఎవరు? వనితల సమస్యతీరేది ఎప్పుడు?.

పి. ఎస్. కుమారి,
హైదరాబాదు. 500013

సెకండరీ స్కూళ్లలో చెల్లించిన ఫీజులవాపసు

గుత్తి జూలై 18:

అనంతపురం జిల్లాలో అన్ని జూనియర్ కళాశాలలు, ఉన్నత పాఠశాలలు, అప్పర్ ప్రైమరీ పాఠశాలలలో 80 81 వ సంవత్సరమున వసూలు చేసిన ట్యూషన్ ఫీజులు ప్రత్యేక రసుం. పరీక్ష రసుం రూ 2, 16, 601,69 లు విద్యార్థులకు వాపసు చేసేందుకు ప్రభుత్వం మంజూరు చేసిందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను కలసి, ఆ సంవత్సరంలో తాము కట్టిన మొత్తాన్ని వాపసు తీసుకోవచ్చని జిల్లా, ఎ. పి, టి. ఎస్, కార్యదర్శి శ్రీ యం మాబు సాహెబ్ తెలియజేస్తున్నారు. గుత్తిలో జూనియర్ కళాశాలకు రు. 17,098 లు గుత్తి ఆర్. యస్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రు. 11,559 లు మంజూరు చేయబడిందని ఆ మొత్తాన్ని విద్యార్థులు వాపసు తీసుకోవచ్చని ఆయన అన్నారు.

కొన్ని మారుమూల ప్రాంతాలలోని పాఠశాలలు ఆ మొత్తాలను వాపసు చేయనట్లు తెలుస్తున్నదని. ఇది తల్లి తండ్రులకు ఆందోళన కలిగిస్తున్నదని, ఆ మొత్తాన్ని తక్షణం వాపసు చేయాలని ఆయన కోరారు. (కం)

కర్నూలు జిల్లాలో రు. 140 లక్షల ఖర్చుతో స్కూలు భవనాల నిర్మాణం

కాపీరింగు బట్టపై తెలుగుప్రతిబింబం అందుకోకత్వపుకువుకికి తెలియకుండాపుంటుందని సైన్యానికి కాపీరింగు దుస్తులను యూనిఫాంగా పెట్టారు.

★ ★ ★

చైనాలో ఒక సారి ఒక విద్యార్థి బహిరంగస్థలంలో విలబడి హిట్లరి ప్రశంసించాడు, అతనికి 8ఏళ్ళ జైలు శిక్షవేయబడింది.

కర్నూలు, జూలై 18:

రు. 1.40 కోట్ల వ్యయంతో జిల్లాలోని స్కూళ్ళకు పెయ్యి పక్కా భవనాలు నిర్మించే కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చేపట్టిందని జిల్లా అభివృద్ధి అధికారి శ్రీ ఎ చెంగప్ప తెలిపారు.

నందికొట్కూరులోని సమితి ఎలిమెంటరీ స్కూలులో అదనంగా నిర్మించిన రెండు గదులకు ఆయన ప్రారంభోత్సవం చేశారు.

జాతీయ గ్రామీణ ఉపాధి పథకం క్రింద జిల్లాలో రు.3. 70కోట్ల విలువ చేసే పనులు చురుకుగా సాగుతున్నాయని, పెయ్యి పాఠశాలలకు భవనాల నిర్మాణ కార్యక్రమం కూడా ఇందులో చేర్చబడిం దన్నారు.

నందికొట్కూరు సమితి అధ్యక్షుడు శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి నాయకత్వంలో సమితిలో జరుగుతున్న అభివృద్ధి పనులపట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన నాయకత్వంలో అభివృద్ధి పనులు త్వరితంగా పూర్తవుతున్నందుకు ఆయన సంతోషం వ్యక్తం చేశారు.

విద్యార్థులు క్రమశిక్షణ, మంచి అలవాట్లు అలవరచుకునేందుకు ఉపాధ్యాయులు గట్టిగా కృషి చేయాలని శ్రీ చెంగప్ప కోరారు.

సభకు అధ్యక్షత వహించిన శ్రీ మద్దూరు సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ, ప్రస్తుత విద్యావిధానం విద్యార్థులకు ఎందుకూ పనికిరాకుండా పోతున్నదని అన్నారు. జనాభా పెరుగుదలను అరికట్టేందుకు స్వచ్ఛందంగా కుటుంబ నియంత్రణ పాటించాల్సిన ఆవశ్యకతను గురించి ఆయన నొక్కి చెప్పారు.

నందికొట్కూరు సమితిలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనుల ప్రగతిని బి. డి. వో. శ్రీమతి ఎస్. పార్వతి వివరించారు

నందికొట్కూరు గ్రామ సర్పంచ్ శ్రీ తి. జయరామయ్య, పాఠశాలల డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి సి. లక్ష్మీసరస్వమ్మ, సంఘ సేవకుడు శ్రీ ఎ. కృష్ణమూర్తి కూడా మాటాడారు. ఎలిమెంటరీ స్కూలు ప్రధానోపాధ్యాయుడు శ్రీ అంకిరెడ్డి నివేదిక చదివారు. ఈ స్కూలులో నిర్మించిన రెండు గదులకు రు. 20 వేలు వ్యయమయిందన్నారు. ఉపాధ్యాయుడు శ్రీ రామిరెడ్డి వందన సమర్పణ చేశారు. (వి)

తెలుగుభాష అమలులో కర్నూలు జిల్లాకు అగ్రస్థానం: సి.నా.రె. ప్రశంస

కర్నూలు జూలై 18:

తెలుగుభాషను అమలు చేయడంలో కర్నూలుజిల్లా అగ్రస్థానంలో వున్నదని, జిలా కలెక్టర్ శ్రీ టి. మునిరత్నం కృషి వల్లనే జిల్లా అంతటా అధికారులు తెలుగు భాషను అన్ని కార్యాలయాలలో అ. ద. తప్పకుండ అమలు చేస్తున్నారని అధికార భాషా సంఘాధ్యక్షుడు డా॥ సి. నారాయణ రెడ్డి ప్రశంసించారు.

కర్నూలు జిల్లాలో మాత్రం నూటికి 90 శాతం తెలుగు భాషనే అన్ని కార్యాలయాలలో అమలు చేయడం చాలా గర్వించతగ్గ విషయమని, ఇలాంటి జిలాను ఆదర్శ జిల్లాగా ప్రకటించవచ్చునని ఆయన అన్నారు. ఇంతవరకు తాను పర్యటించిన 17 జిల్లాలో కన్నా కర్నూలు జిల్లాలో తెలుగు భాషా అమలు చాలా సంతృప్తికరంగా వున్నదన్నారు. కాబట్టి కర్నూలు జిల్లా కలెక్టర్ శ్రీ టి. మునిరత్నంను ఆదర్శంగా తీసుకొని ఇతర జిల్లాఅధికారులు, సిబ్బంది కూడా తెలుగుభాషను అమలుపరచాలని శ్రీ నారాయణరెడ్డి కోరారు.

జిలాఅధ్యక్షుడు అభివృద్ధి అధికారి శ్రీ ఎ. చెంగప్ప, పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీ బాలకృష్ణలు కూడా వారి కార్యాలయాలలో తెలుగు భాషను అమలు చేస్తున్నారని ఆయన అన్నారు. కొన్ని జిలాల్లో తెలుగు టైప్‌మిషన్లు లేవన్న మిషతో తెలుగుభాషను అమలు చేయడంలేదని ఆయన చెప్పారు.

కలెక్టరు శ్రీ టి. మునిరత్నం, కలెక్టరు పి. ఎ. శ్రీ కృష్ణమూర్తి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. (ని)

కంపూచియానుండి పాక్షికంగా వీత్నాం సేనల ఉపసంహరణ

హనోయ్. జూలై 18:

కంపూచియా నుండి తన సేనలను పాక్షికంగా ఉపసంహరించు కోవడం వియత్నాం నిన్న ప్రారంభించింది.

వియత్నాం ఏడు కాంగ్ సంస్థ శ్రీ హెచ్ ఈ పిలియూన్ విల్లడించాడు. అయితే ఎంతమంది సైనికులను ఉపసంహరించుకునేదీ ఆయన చెప్పలేదు.

కంపూచియాలో 180 వేల దాకా వియత్నాం సైనికులు వుండివచ్చునని అంచనా.

తనపడుటలేదు

ఆదిమండ విజయభాస్కరరెడ్డి కొల్లిపర. పై ఫోటోలో నున్న వ్యక్తి తేది. 7.7.82 నుండి కనపడుటలేదు. వయస్సు 15 సం. ఎత్తు 5'ఎ॥ అంగుళాలు, సిమెంటు కలరుపై నలుపురంగుచొక్కా ధరించినాడు. అప్పగించినవారికి తగిన బహుమతి.

బాబూ!

నీవు చదువుకొనడం ఇష్టం లేకపోతే చదువు మానేయి. నీకొరకై, నీచెల్లెలు దుఃఖించుచున్నది. నీవు ఎక్కడ ఉన్నదీ తెలిసితే డబ్బు పంపగలము.

కె. వి. రెడ్డి,
స్టేషన్ రోడ్, 2టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద
తెనాలి. Phone No. 17.

శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవస్థానము

ద్వారకా తిరుమల (చిన్న తిరుపతి)

పశ్చిమ గోదావరి జిల్లా

జుట్టు వేలము నోటీసు

శ్రీవేంకటేశ్వర స్వామికి భక్తులు సమర్పించిన జట్టు దేవస్థానమువారణలో 30—7—82వ తేదీ మధ్యాహ్నము గం. 3—00లకు బహిరంగ వేలములో విక్రయించబడును. దిగువ చూపించిన వివరములలో జట్టుపొడవు, ప్రస్తుతమున్న షుమారు నిల్వ తెలియపర్చబడినది. యథాస్థితిలోగల ప్రమాణములో సులభమైన లాట్ల పద్ధతిలో దిగువ తెలిపిన విధముగా వేలము చేయబడును.

వేలం వివరములు

వెరయిటీ	జట్టు పొడవు షుమారు సైజు	నిల్వ కేజి—గ్రా	ధరావత్తు రూ—పై.
1. స్పెషల్ క్వాలిటీ	44 సెం. మీ మరియుఆపైన.	175—000	2,000—00
2. 1వ రకము	22 సెం. మీ ఆపైన.	1030—000	2,000—00
3. 2వ రకము	15 సెం. మీ ఆపైన.	700—00	1,000—00

1. ఆసక్తిగల పాటదారులు ప్రతీ అయిటము కెదురుగా సూచించిన ప్రాథమిక ధరావత్తు ముందుగా దేవస్థానం కార్యాలయములో చెల్లించి వేలం పాటలో పాల్గొనుటకు అర్హత పొందవలెను. జట్టు ధరావత్తు చెల్లించనిదే వేలం పాటలో పాల్గొనుటకు వీలులేదు.
2. హెచ్చు పాటదారుడు పాట మొత్తములో సగ భాగము ప్రాథమిక డిపాజిట్టుతో కలుపుకొని వారిపేర్ల పాట కొట్టివేసిన వెంటనే చెల్లించి రశీదు పొందవలెను.
3. ఈవేలము పాట కమీషనరు, ఎండోమెంట్సు డిపార్టుమెంటు, హైదరాబాదు వారి ఆమోదమునకు లోబడి యుండును. వేలమునకు సంబంధించిన ఇతర వివరములు, షరతులు, నిబంధనలు ఆఫీసు పనిచేయు వేళలలో కార్యనిర్వహణాధికారి నుండి పొంద వచ్చును.

(సం) అడబాల వెంకటేశ్వరరావు,
డిప్యూటీ కమీషనరుమరియు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

Directorate General of Supplies & Disposals

WTB No 16/82

Sealed quotations on prescribed forms are invited at the respective offices on behalf of the purchaser named in the schedule to various tenders briefly mentioned below:

Code No.	Due on	Material & Qty. Required	Tender (Rs.)
DGS & D, New Delhi			
225/269/62	22.7.82	Tents—481 Nos.	25
104/005/63	24.7.82	Shoes Canvas—2,77,400 Pairs	40
TP-6/AT833	29.7.82	Paint R/M Brushing Grey/Finishing—18200	25
107/057/63	24.7.82	Cloth Cotton Rubberised—15,264 Mtrs	25
201/085/85	29.7.82	Supply of NTP D G. Sets—3 Sets	25
101/100/12	29.7.82	Rules Box Wood T Glazier—578 Nos	10
HW5/RC0719	30.7.82	Padlocks G.I. 4 Levers—R/C	40
101/094/63	3.8.82	Fabric W/P Rubberised—17,400 Mtrs	25
111/011/34	11.8.82	Cable Welding Single Core Flexible—2700 M	20
212/010/02	17.8.82	Diamond Core Drilling Accessories Lump-sum	25
218/069/37	17.8.82	Transformers of different types—12 Nos.	25
101/112/14	18.8.82	Blast Cleaning Cabinet—7 Nos	25
110/081/12	24.8.82	Tensile Strength Measuring Eqpt.—1 No	20
107/073/13	24.8.82	610 mm Wood Planing & Thicknessing Mach—2	20
504/028/12	25.8.82	Self Cambering Mach —1 No	30
204/021/41	25.8.82	Brush Scrubbing/Wire—31500	20
DS & D, Mad...			
502/7121 M4	27.7.82	Rivets M S. Snap of sizes—61180 kg	25
DS & D, Bombay			
201/1492/B3	12.8.82	Supplying of flame Proof of diff. types 203	25
DS (TEX) Bombay			
T6/0153	27.7.82	Rags Cotton Coloured—3,60,000 kg	35
T6/0165	29.7.82	Fabric Cotton Closely Woven 3,314 Mtrs	20
T7/030	30.7.82	Sewing Cotton white—14,979 Tubes	20
T8/246	31.7.82	Woollen Cloth Serge Drab Ordinary Red 6, 158 M	25
T6/052	31.7.82	Fabric Cotton Closely Woven 87,377 Mtrs	35
T2/066	3.8.82	Netting Mosquito square Mesh Khaki 96270 M	25
DS & D Calcutta			
213/0001/C1	21.7.82	Theodolite 1 Second complete 37 Nos 1 Second Glass ARC Theodolite etc. 56 Nos.	40

DGS & D, New Delhi (AMENDMENT)	FOR	READ
101/382/45	22.6.82	2.7.82
218/768/26	26.6.82	9.7.82
110/009/27	30.6.82	15.7.82
101/660/71	24.6.82	15.7.82
107/5943/92	29.6.82	16.7.82
107/5944/92	26.6.82	16.7.82
506/097/098/12	18.6.82	17.7.82
508/117/13	22.6.82	21.7.82
DS (TEX) Bombay (AMENDMENT)		
T6/0778	6.7.82	22.7.82
DS&D, Calcutta (AMENDMENT)		
306/0018/C3	25.6.82	9.7.82

Detailed Tender Notices regarding the above are published in the Indian Trade Journal and are also on display at the following addresses from where the tender sets can be purchased for submitting quotations:

1. Directorate General of Supplies & Disposals, Jeevan Tara Building, Parliament Street, New Delhi-110 001.
2. Director of Supplies & Disposals, 35 Haddows Road, Shastri Bhawan, Madras-600 006.
3. Director of Supplies & Disposals, Sapt Building, Graham Road, Ballard Estate, Bombay-400 038.
4. Director of Supplies (Textile), New C.G.O. Building, 5th Floor, New Marine Lines, Bombay-400 020.
5. Director of Supplies & Disposals, 7/29-B, Tilak Nagar, Kanpur-208 002.
6. Director of Supplies & Disposals, 6, Esplanade East, Calcutta-700 069.

DGSD 82/150

పడుచుపై ఆసిడ్ పోసి పరారైన మంత్రికొడుకు

శ్రీనగర్, జూలై 18.

16 ఏళ్ళ పడుచుపై ఆసిడ్ పోసి పారిపోయిన ఒక మంత్రిగారి కుమారుడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. అతణ్ణి పట్టుకోవడానికి ఒక ప్రత్యేక పోలీసు దళాన్ని నియోగించారు కూడా.

ఈ ప్రబుద్ధుడి పేరు పిం. అత్రి. వయస్సు 22. జమ్మూకాశ్మీర్ సీటి పారుదల శాఖ మంత్రి శ్రీ తిలక్‌రాజ్ అత్రి కుమారుడికి.

ఆసిడ్ గాయాలకు గురి అయిన అమ్మాయిని జమ్మూలోని ఒక హాస్పిటలికు తీసుకు పెళ్లారు. ఆమె రెండు కిళ్ళూ పోయాయి. పరిస్థితి ప్రమాదకరంగా వుందని డాక్టరు ప్రకటించారు.

ఏంకేపై హత్య ప్రయత్న నేరం క్రింద కేసు నమోదు చేశారు. అన్ని పోలీసు స్టేషన్లను హెచ్చరించారు. అయినా అతడు యింకా తప్పించుకు తిరుగుతూనే వున్నాడు.

మంత్రి గారు కొడుక్కు ఆశ్రయం ఇస్తున్నాడనీ, పోలీసులపై ఒత్తిడి తెస్తున్నాడనీ వెలువడిన వార్తలను శ్రీ తిలక్‌రాజ్ మంత్రి ఖండించారు.

తన కొడుకును ఇంటి నుండి వెళ్ళగొట్టినట్లు, అతడితో అన్ని సంబంధాలూ త్రెంచుకున్నట్లు ఆయన ప్రకటించారు.



7వ రాష్ట్రపతిగా ఎన్నిక అయిన జ్ఞానీ జైల్ సింగును ఆయన నివాసానికి వెళ్లి అభినందిస్తున్న శ్రీ హెచ్. ఆర్. ఖన్నా.

'నవవధువులు, నర్తకీమణులు'గా మారిన కాలేజీ అమ్మాయిలు!

న్యూఢిల్లీ, జూలై 18:

ఢిల్లీ విశ్వవిద్యాలయం ప్రశాంత వాతావరణంలో 16 వ పునః ప్రారంభమయినది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనా జరుగలేదు. కళాశాలలో రాగింగ్ చాలా స్వల్పస్థాయిలో జరిగింది. పేరిన నెలవుమీద ఇంటికి వచ్చిన విద్యార్థులు, అధ్యాపకులు ఈ మొదటి రోజు హడావుడిలోనే గడిపారు. క్లాసులేవీ జరగలేదు.

ఖరీదైన కలితాలు కొన్ని ఇంకా వెలువడవలసివున్నాయి. అందుకే సీనియర్లు అంతగా ఉత్సాహంగా, ఖుషీగా కనపడలేదు. జూనియర్లు గుమ్మకాయలు, క్రైంపేజులర్సు వెలుగోడ్రెవిషంలో మునిగిపోయారు. రాగింగ్‌ను ఆపివేయడానికి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులు తృతనిశ్చయులై వున్నందున క్రొత్తగా చేరతాయి గొడవ జరుగుతుందని భయపడడం లేదు. చాలా కళాశాలల వెలువల పోలీసులు కాపలావున్నారు. చాలామంది సాధారణ దుస్తులే ధరించి వున్నారు.

మిరాండా హౌస్‌వద్ద కళాశాల అధికారులు రాగింగ్ గురించి లీవ హెచ్చరికతో నోటీసు పెట్టివున్న కొందరు సీనియర్లు క్రొత్తవారిని వేళాకోళం చేస్తున్నారు అమ్మాయిలను మోకరిల్లేలా చేస్తున్నారు. హిందీ పాటలకు అనుగుణంగా డాన్సు చేయిస్తున్నారు. నవ వధువులా సిగ్గుతో ముఖం కిందకు వేసుకొనేటట్లు చేశారు. కొందరివి "మీరాండీయన్ నడక" నడవ పంటున్నారు. అంటే కాండల్స్ చేర వచ్చు జని శరీరం అంతా ఆటూ ఇటూ కదిలిస్తూ నడవాలి

కొన్ని కళాశాలల్లో క్రొత్త వారు గాలిలో టెన్నిస్ ఆడాల్సి వస్తున్నది. కళాశాల చుట్టూ పరుగెత్తుతున్నారు. అయితే బొజ్జలూ జరగడం లేదు. ముఖాలకు రంగు పూయడం లేదు.

జనరా విద్యార్థి హెచ్చా. ఢిల్లీ విశ్వవిద్యాలయ విమెన్స్ యూనియన్ రాగింగ్ నిరసిస్తూ వివిధ కళాశాలలకు ఊరేగింపులు జరపనున్నాయి. "రాగింగ్ అంటే ఏదో సరదా కోసం, తమాషా కోసం చేసే చిన్న అల్లరి. అంతేగాని వేధించడం, బాధించడం కాదు." అని వ్రాసివున్న అట్టలు ప్రదర్శించారు.

యూనివర్సిటీ స్పెషల్ బస్సులలో కూడా రాగింగ్ జరిగింది. క్రొత్త వారిని మోకాలు వైకిరి వున్నదిగ భావించి క్రొత్తవున్నారు. "గుర్రం ఎక్కి వచ్చినదని స్వారీ చేయి" అన్నారు. పాపం ఆ క్రొత్తవారు అలాగే చేశారు. ఒక క్రొత్తవాడికి "హోబిల్ సెయిటరు" (ఉపహాలోకం) ఉద్యోగం ఇచ్చారు మిగతా పాసింజర్లవద్ద "ఆర్డర్లు" తీసుకోక తప్పలేదు.

జైల్‌సింగ్‌కు శుభాకాంక్షలు

న్యూఢిల్లీ, జూలై 18:

వరుసగా కేంద్ర మంత్రులు, ఏం పి లు ముఖ్యమంత్రులు జైల్ సింగ్‌ను ఆయన గతానంతర కిలను కొని రాష్ట్రపతిగా ఎన్నికయినందుకు అభినందనలు తెలిపారు. వారిలో క్రీడాయువజన వ్యవహారాల మంత్రి వీరేంద్రపాటిల్, ఎస్.బి. చవాన్, శ్రీపదిరిపూడి పున్నారు.

బస్సుల నిండా స్కూలు పిల్లలువచ్చి శ్రీ జైల్‌సింగ్ ఆశీర్వాదాలు పొందారు.



ఇటీవల బెల్లంపల్లిలో "తెలుగు దేశం" పార్టీ అధ్యక్షుడు ఎన్. టి. రామారావు గారు ప్రసంగిస్తున్న దృశ్యం.

కేంద్రం 'తోలుబొమ్మలాట'పై ఎన్. టి. ఆర్. తీవ్ర విమర్శ

నెల్లూరు, జూలై 18: పార్టీకి, కన్నకబిడ్డలకు వర్షం ఆధ్యక్షుడికి, ముఖ్యంగా అన్యప్రాంతీయులకు రక్షణకల్పిస్తూ, దోపిడీ—నియంత్రత్వ విధానాలకు స్వస్తి పలికించడానికి "తెలుగు దేశం ఆవిర్భవించిందని పార్టీ అధ్యక్షుడు శ్రీ ఎన్. టి. రామారావు నిన్నటిరోజు కార్యకర్తల సభలో ఉద్ఘాటించారు.

ముంబాయి రాజకీయాలవల్ల దేశాభివృద్ధి కుంటుపడుతున్నదని, కేంద్రం ఈ లక్ష్యతను ఉపయోగించుకుంటూ, రాష్ట్రవాయకులను గుప్పెట్లో పెట్టుకొని తోలు బొమ్మల్లా ఆడిస్తుందని, ఈ నాయకులు జానిసలుగా వ్యవహరించి, రాష్ట్రాన్ని అవమానాలపాలు చేస్తున్నారని అయనఅన్నారు. సంపన్నవర్గాన్ని పోషించేదుర్నంధభూయిష్ట ప్రభుత్వాన్ని. కూకటివ్రేళ్లతో కూల్చివేయాలని ఆయన అన్నారు. విద్యానిధానం విరాళాలతో, పేరు పాలలతో అమ్మకం జరుగడం సిగ్గుచేటయిన విషయమని, 450 యకరాలు దిగ్గమింగి విద్యాలయాలను పేరుపాలతో లమ్మే మంత్రి రాజీనామా లివ్వాలని, తన్నై వచ్చిన ఆరోపణలకు సమాధానం యిచ్చి నత్యశీలత ప్రకటించుకోవాలని శ్రీ రామారావు డిమాండ్‌చేశారు. శ్రీహరికోట ప్రాజెక్టులోవున్న 450 మంది ఉద్యోగులలో కేవలం 80 మంది తెలుగు వారు ఉద్యోగులుగా వుండడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు.

సభకు మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ బెజవాడ పాపిరెడ్డి అధ్యక్షత వహించారు.

సర్పంచులు కాలేనివారు ఎం. ఎల్. ఏ. లు, మంత్రులు అయ్యారని, జాతీయ కాంగ్రెసుకు ఒక వ్యక్తి పేరుపెట్టుకోగా తెలుగు దేశానికి "తెలుగు దేశం అని పేరు పెట్టుకోవడం తప్పులేదని మాజీమంత్రి శ్రీ నాదెండ్ల భాస్కరరావు అన్నారు. జిల్లాలకు మామల పేర్లు, తండ్రుల పేర్లు పెట్టుకునేవారు మంత్రులుకావడం శోచనీయమని ఆయన విమర్శించారు.

సుమారు వేయిమంది కార్యకర్తలు జిల్లా నలుమూలల నుండి వచ్చారు. ఇందిరా కాంగ్రెసుతో నిన్నటివరకు వుండిన కార్యకర్తలే నేడు తెలుగుదేశంలో కనుపించారు. అధికంగా అనం వెంకటరెడ్డి వర్గీయులు, మాజీ మంత్రి శ్రీనివాసులు రెడ్డి వర్గీయులు కనిపించారు.

పార్టీ మార్పిడికి వ్యతిరేకం

పార్టీ మార్పే పక్షానికి తాము వ్యతిరేకమని, దానికి సంబంధించిన బిల్లు తాము అధికారంలోకి వస్తే రూపొందిస్తామని శ్రీ ఎన్. టి. ఆర్. నిన్నటిరోజు జరిగిన పత్రికా గోష్ఠిలో చెప్పారు. ఇందిరాకాంగ్రెసు అవినీతిమయమైందనీ, ఆ పార్టీతో కలిసే ప్రసక్తే లేదని ఆయన అన్నారు. వామపక్షాలపై వ్యాఖ్యానిస్తూ, తమ సహకారంకోరే వారి దృక్పథం అవగాహన చేసుకొనివారిలో కలుస్తామన్నారు.

దేవరకొండ పంచాయతీ అధికార్ల అశ్రద్ధకు పేదరాలు బలి?

రామన్నపేట, జూలై 18:

నల్లగొండజిల్లా దేవరకొండ గ్రామ పంచాయతీ అధికార్ల అశ్రద్ధవల్ల ఒక పేద విధవరాలు దీనావస్థలో జీవితాన్ని గడపవలసి వస్తోంది. ఈమె భర్త ఎస్. రామచంద్రయ్య దేవరకొండ పంచాయతీలో బిల్ కలెక్టరుగా పని చేస్తూ 71 అక్టోబర్ 7 వ తరీఖున చనిపోయాడు. ఆమె విధవపెన్షనుకోసం 1973 డిశంబర్ 31 వ తరీఖున పెట్టుకొని, పంచాయతీ కార్యాలయం చుట్టూ తిరుగుతూ, అధికారులను ఎన్నిసార్లో కలిసికొని తన దీనావస్థను చెప్పుకున్నా ఫలితం కనిపించలేదు. ఈ విధంగా ఆమె యీ తొమ్మిది సంవత్సరాలనుంచి తన గోడు ఏ నేనాధికారి తీర్చక. రామన్నపేటలో ఒక పూరి గుడిసెలో తలదాచుకుంది. ఆమెకు పనిచేసే ఓపికలేదు. తన కన్న కూతురు శ్రమతో. తన ఆరుగురు పిల్లలతో ఒకపూట తింటే ఉంటే, మరో పూట ఉపవాసాలతో దీనాతిదీనంగా కాలం గడుపుకోవాలి. రావలసిన పింఛను వస్తే ఏదో విధంగా కొంత ఉపయోగపడుతుందని ఆమె భావిస్తోంది. కాని అది వచ్చే దిక్కులేదు. నిద్రాహారాలు లేక దుఃఖంతో గడుపుతోంది. అధికారులు ఇప్పటికైనా కనికరిస్తారా అని ఆవేదన వ్యక్తం చేసింది ఆమె కథ చెపుతూ.

చైనా యుద్ధ క్రీడలు: చలన చిత్రం

హాంగ్‌కాంగ్, జూలై 18

చైనా సైనికశక్తిని ప్రదర్శిస్తున్న ఒక డాక్యుమెంటరీ చిత్రాన్ని తొలిసారిగా విదేశాలలో చైనా విడుదల చేసింది ఇది 90 ని. సేపు ప్రదర్శించబడుతుంది. "ఉత్తర చైనాలో యుద్ధక్రీడలు" అనే ఈ చిత్రానికి ఆంగ్లంలో సబ్ టైటిల్స్ ఇవ్వబడాయి. ఇక్కడి 10 థియేటర్లలో విడుదలయింది. ఈ చిత్రం ప్రింటును ఇతర దేశాలకు అమ్మబడినవి హాంగ్‌కాంగ్ పంపిణీదారులు తెలియజేశారు. ఇదివరలో ఇలాటి చిత్రాలను చైనాలో చైనీయులను మాత్రమే చూడనిస్తారు. విదేశీయులకు అనుమతి లభించేదిగాదు.

ఈ చిత్రం మూడు డాక్యుమెంటరీలను కలపగా తయారయింది

1962లో భారత్‌తోయుద్ధం 1979లో వియత్నాంతో సాగినయుద్ధం ఇందులో ప్రస్తావించబడ్డాయి. చారిత్రిక రాజకీయ పుటనల ప్రాధాన్యతనుపున్నది. ప్రతాపదాయక సైన్యం చెందిన స్టూడియోలో ఇది తయారయింది.

తుటిలో తప్పిన రైలు ప్రమాదం

కరీంనగర్, జూలై 18

హైదరాబాద్ నుండి కాజీపేట్ ఎక్స్‌ప్రెస్‌కు బుధవారం ఉదయం పెద్ద ప్రమాదం తప్పిపోయింది. జగిత్యాల-చెర్లగాట స్టేషనుమధ్య రైలుపట్టాలపై ఒకచోట 12 స్లీపర్లు దొంగిలించబడినట్టు సకాలంలో కనుగొనడంవల్ల ఈ ప్రమాదం తప్పిపోయింది.

కాజీపేట్ ఎక్స్‌ప్రెస్‌ను రెండు స్వర గంటలపాటు ఆపి మరమ్మతుచేసి యథాప్రకారం నడిపారు.

వెల్లూరులో జాతీయ జూనియర్ కబడ్డీ పోటీలు

కడప, జూలై 18:

ఆంధ్రప్రదేశ్ నెల్లూరులో 9వ జాతీయ జూనియర్ కబడ్డీ పోటీలు ఆగస్టు 14 నుండి నిర్వహించనున్నారు. నాలుగు రోజులపాటు జరిగే ఈ పోటీలలో 16 సంవత్సరాలలోపు బాలురు, బాలికలు పాల్గొనవచ్చు.

రాజస్థాన్ కబడ్డీ సంఘం కార్యదర్శి శ్రీ గిరీష్ భారవ ఈ విషయం తెలియజేస్తూ, రాజస్థాన్ జట్లలోని రెండు వర్గాలు పాల్గొంటాయని పేర్కొన్నారు. (హి.స)

గుంతకల్ రైల్వే పోలీసు జిల్లా

అనంతపురం, జూలై 18:

గుంతకల్లు రైల్వే పోలీసు జిల్లా ఏర్పాటు చేయబడిందని రైల్వే పోలీసు హుదాలో పెంచబడినట్లుగా శ్రీ కె. సదాశివరావు వార్త తీసుకున్నారని గుంతకల్లు రైల్వేపోలీసు ఇన్‌స్పెక్టరు ఒక ప్రకటనలో తెలియజేశారు.

విజయవాడ రైల్వేపోలీసు జిల్లాను విభజించడంవల్ల రాష్ట్రంలో యిప్పుడు సికింద్రాబాద్, విజయవాడ, గుంతకల్లు రైల్వేపోలీసు జిల్లాలు ఏర్పడ్డాయి.

గుంతకల్లు రైల్వేపోలీసు సూపరింటెండెంట్ అధికార పరిధిలోకి వచ్చే బిడ్రగుంటలో మరో డిప్యూటీ రైల్వే పోలీసు సూపరింటెండెంట్ హోదాను సృష్టించడం జరిగింది రేపే గుంతకల్లు కేంద్రంగా కొత్త రైల్వే పోలీసు సర్కిల్‌ను ఏర్పాటుచేయడం జరిగింది.